ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

మంగళవారం 23, జూన్ 2026 16 పేజీలు



# మంటకలిపిన మానవత్వం..!

## శవాలకూ దక్కని కనికరం..!

2లో

తాళం వేసింది గేటుకే కాదు... మనసుకూ..!

భద్రాచలం ప్రభాతవార్త : ఆ ఇంట విషాద ఛాయలు అలుముకున్నాయి. ఒకరు కాదు.. ఇద్దరు కాదు.. కంటి ముందే తిరిగిన ముగ్గురు ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. గుండె పగిలి ఏడుస్తున్న ఆ కుటుంబానికి కొండంత అండగా నిలవాల్సిన సమాజం.. మూఢనమ్మకాల ముసుగులో ముఖం చాటేసింది. కనీసం కడసారి చూపుకైనా ఆ కన్నబిడ్డల మృతదేహాలను ఇంట్లోకి రానివ్వకుండా గేటుకు తాళం వేసి రాక్షసానందాన్ని పొందింది. భద్రాచలం నడిబొడ్డున వెంకటేశ్వర కాలనీలో సోమవారం జరిగిన ఈ అమానవీయ ఘటన పౌరసమాజాన్ని నివ్వెరపోయేలా చేసింది.

విధి ఆడిన వింత నాటకం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పోలవరం జిల్లా ఎటపాక మండలం తోటపల్లికి చెందిన దూడల శ్రీనివాస్ విద్యుత్ శాఖలో లైన్ ఇన్స్పెక్టర్గా పనిచేస్తూ భద్రాచలం వెంకటేశ్వర కాలనీలో అద్దెకు ఉంటున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 28న ఆయన గుండెపోటుతో కన్నుమూశారు. ఆ పెద్ద దిక్కును కోల్పోయిన బాధ నుంచి ఆ కుటుంబం ఇంకా తేరుకోనేలేదు. నాలుగు నెలలు కూడా గడవక ముందే ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి వద్ద జరిగిన కారు ప్రమాదంలో శ్రీనివాస్ కుమారుడు సాయి ప్రకాష్ (25), కోడలు సంధ్య (22), పసివాడైన మనవడు మోక్షిత్ అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. ఒకే ఒక రోడ్డు ప్రమాదం ఆ వంశ దీపాన్ని పూర్తిగా ఆర్పేసింది.

చచ్చాక కూడా వదల్లేదా..?

మూఢత్వం... మానవత్వాన్ని చంపేసింది..!

కన్నీళ్లపై కఠినత్వం..!కడసారి చూపుకూ కరగని హృదయం..!

రోడ్డుపైనే శవాలు... చూస్తూ నిలిచిన సమాజం..!

ఇది ఇల్లు కాదు... కరుణకు సమాధి..!

కాసుల కోసం కడసారి గౌరవాన్నీ కాదన్నారా..?

మృతదేహాల ముందు మృతిచెందిన మనుష్యత్వం..!.

ఆవేదనకు అడ్డుగా మూఢనమ్మకం..!

చావును మించిన అవమానం..!

మనిషి బతికుండగానే కాదు... చనిపోయాకా పరాయేనా..?

ప్రజాసంఘాలు కన్నెర్ర మూఢత్వం ముందు ఓడిన మానవత్వం



జిల్లా మంత్రులు తన గోడు వినాలంటూ వేడుకలు

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త. అతను ఓ మాజీ సైనికుడు.. దేశ సరిహద్దులో రాత్రనకా, పగలనకా కాపలా కాస్తు శత్రు సైన్యం మనదేశంలోకి చొరబడకుండా అహర్నిశలు కష్టపడి దేశ రక్షణలో ముఖ్యపాత్ర పోషిం చాడు. దేశ సరిహద్దులో శత్రు సైన్యాన్ని ఎదుర్కొన్న అతడు ప్రస్తుత సమాజంలో మాత్రం తన సొంత స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న రియల్ కంత్రీలను మాత్రం ఎదుర్కోలేక తనకు జరిగిన అన్యాయాన్ని పలువురు అధికారులు, న్యాయస్థానాల చుట్టూ తిరుగుతున్న తనకు మాత్రం న్యాయం జరగక పోవడం చూస్తే ప్రస్తుత సమాజంలో ఎలాంటి పరిస్థితి దాపురించిందో అర్థం చేసుకోవచ్చు.

# ఖమ్మంలో.. " కేటుగాడు ".!

మాజీ సైనికుడు స్థలం కాజేసి అపార్ట్మెంట్ నిర్మాణం...

చెల్లని చెక్కులు ఇచ్చి భూమి రిజిస్ట్రేషన్ చేయించుకున్న వైనం...

ఇంటి నిర్మాణం పేరుతో కార్పొరేషన్ కార్యాలయంలో పర్మిషన్...

కమర్షియల్ అపార్ట్మెంట్ నిర్మాణం చేపట్టి ఫ్లాట్లను అమ్మేసుకున్న రియల్ కంత్రి

ఏళ్ల తరబడి కాళ్లు అరిగేలా అధికారులు చుట్టూ తిరిగినా దక్కని న్యాయం

తన స్థలం వద్దకే తనను రానివ్వడం లేదంటూ బోరున విలపిస్తున్న మాజీ సైనికుడు

2లో

ముఖ్యమంత్రి సభను విజయవంతం చేసేందుకు

# సమన్వయంతో పనిచేయాలి...

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు..

సీఎం రేవంత్ రెడ్డి పాల్గొనే సభ ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో పరిశీలన

చింతకాని మండలంలో సభా వేదిక, హెలిప్యాడ్, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లకు అనువైన స్థలాలను పరిశీలించిన డిప్యూటీ సీఎం

2లో



ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త: ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలంలో జూన్ 30న నిర్వహించనున్న సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హాజరుకానున్న నేపథ్యంలో సభ ఏర్పాట్లను సోమవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీసు కమిషనర్ సునీల్ దత్, వివిధ శాఖల అధికారులతో కలిసి సభా ప్రాంగణం, హెలిప్యాడ్, వాహన పార్కింగ్ ప్రాంతాలు, ప్రజల రాకపోకలకు అనువైన మార్గాలు, భద్రతా ఏర్పాట్లకు సంబంధించిన ప్రాంతాలను సందర్శించి సమగ్రంగా పరిశీలించారు. అనంతరం జగనాథపురం ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి దిశానిర్దేశం చేశారు.

# మంటకలిపిన మానవత్వం..!

శవాలకూ దక్కని కనికరం..!

తాళం వేసింది గేటుకే కాదు... మనసుకూ..!

చచ్చాక కూడా వదల్లేదా..?

మూఢత్వం... మానవత్వాన్ని చంపేసింది..!

కన్నీళ్లపై కఠినత్వం..!కడసారి చూపుకూ కరగని హృదయం..!

రోడ్డుపైనే శవాలు... చూస్తూ నిలిచిన సమాజం..!

ఇది ఇల్లు కాదు... కరుణకు సమాధి..!

కాసుల కోసం కడసారి గౌరవాన్నీ కాదన్నారా..?

మృతదేహాల ముందు మృతిచెందిన మనుష్యత్వం..!.

ఆవేదనకు అడ్డుగా మూఢనమ్మకం..!

చావును మించిన అవమానం..!

మనిషి బతికుండగానే కాదు... చనిపోయాకా పరాయేనా..?

ఈ తాళం... సమాజం ముఖాన వేసి అమానుష ఘటనపై కట్టలు తెంచిన ఆగ్రహం

ప్రజాసంఘాలు కన్నెర్ర మూఢత్వం ముందు ఓడిన మానవత్వం

**భద్రాచలం ప్రభాతవార్త :** ఆ ఇంట విషాద ఛాయలు అలుముకున్నాయి. ఒకరు కాదు.. ఇద్దరు కాదు.. కంటి ముందే తిరిగిన ముగ్గురు ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. గుండె పగిలి ఏడుస్తున్న ఆ కుటుంబానికి కొండంత అండగా నిలవాల్సిన సమాజం.. మూఢనమ్మకాల ముసుగులో ముఖం చాటేసింది. కనీసం కడసారి చూపుకైనా ఆ కన్నబిడ్డల మృతదేహాలను ఇంట్లోకి రానివ్వకుండా గేటుకు తాళం వేసి రాక్షసానందాన్ని పొందింది. భద్రాచలం నడిబొడ్డున వెంకటేశ్వర కాలనీలో సోమవారం జరిగిన ఈ అమానవీయ ఘటన పౌరసమాజాన్ని నివ్వెరపోయేలా చేసింది.విధి ఆడిన వింత నాటకం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పోలవరం జిల్లా ఎటపాక మండలం తోటపల్లికి చెందిన దూడల శ్రీనివాస్ విద్యుత్ శాఖలో లైన్ ఇన్స్పెక్టర్గా పనిచేస్తూ భద్రాచలం వెంకటేశ్వర కాలనీలో అద్దెకు ఉంటున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 28న ఆయన గుండెపోటుతో కన్నుమూశారు. ఆ పెద్ద దిక్కును కోల్పోయిన బాధ నుంచి ఆ కుటుంబం ఇంకా తేరుకోనేలేదు. నాలుగు నెలలు కూడా గడవక ముందే ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి వద్ద జరిగిన కారు ప్రమాదంలో శ్రీనివాస్ కుమారుడు సాయి ప్రకాష్ (25), కోడలు సంధ్య (22), పసివాడైన మనవడు మోక్షిత్ అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. ఒకే ఒక రోడ్డు ప్రమాదం ఆ వంశ దీపాన్ని పూర్తిగా ఆర్పేసింది.

### తాళం వేసిన కఠినత్వం..

పోస్టుమార్టం ముగిసిన తర్వాత ఆ ముగ్గురి మృతదేహాలను తాము



నివసిస్తున్న అద్దె ఇంటికి తీసుకువచ్చారు. కానీ అక్కడ వారికి ఎదురైన దృశ్యం ఆ కాలనీవాసుల గుండెలను పిండేసింది. వరుస మరణాలు జరిగాయని, ఇంట్లోకి శవాలను రానిస్తే అరిష్టమంటూ, భవిష్యత్తులో ఇల్లు అద్దెకు పోదనే కాసుల కక్కుర్తితో ఇంటి యజమాని గేటుకు తాళం వేశాడు. ప్రజా సంఘాలు, సామాజికవేత్త మాధవరెడ్డి, ఎంత బ్రతిమలాడినా, బంధువులు కన్నీరుమున్నీరైనా ఆ యజమాని మనసు కరగలేదు. మానవత్వాన్ని మరిచి మూఢనమ్మకాలకే పీట వేశాడు.

### పరాయి గడ్డపై.. కన్నీటి మధ్య అంత్యక్రియలు!

సొంత ఇల్లు అనుకుని నాలుగేళ్లుగా ఉంటున్న అద్దె ఇంట్లోకి శవాలను రానివ్వకపోవడంతో, ఆ నిస్సహాయ స్థితిలో కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. శవాల సాక్షి గా రోడ్డు పక్కన గంటల తరబడి రోదించిన బంధువులు, చివరకు చేసేదేమీ లేక భద్రాచలం నుండి మృతదేహాలను భద్రాచలం సమీపంలోని పురుషోత్తపట్నం గ్రామానికి తరలించారు. తీవ్ర కన్నీటి పర్యంతం మధ్య, ఊరకాని ఊరిలో ఆ ముగ్గురి మృతదేహాలకు అంతిమ సంస్కారాలు నిర్వహించాల్సి రావడం అక్కడికి చేరిన వారి గుండెలను పిండేసింది.

### పోలీసుల రంగప్రవేశం.. ఇంటి యజమానిపై కేసు నమోదు! .

ఈ అమానవీయ ఘటనపై స్థానిక పౌర సమాజం, యువత నుంచి తీవ్ర నిరసన వ్యక్తమైంది. సమాచారం అందుకున్న భద్రాచలం పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. మృతదేహాలకు కనీస గౌరవం ఇవ్వకుండా, పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబాన్ని వేధించినందుకు గానూ ఇంటి యజమానిపై పోలీసులు చట్టపరమైన కేసు (FIR) నమోదు చేశారు. మూఢనమ్మకాల పేరుతో ఇటువంటి చర్యలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, కఠినంగా శిక్షిస్తామని పోలీసులు హెచ్చరించారు.

### వార్త ప్రత్యేక విశ్లేషణ:

### ఆధ్యాత్మిక నగరంలో సంస్కార హీనం!

పవిత్ర గోదావరి తీరాన, రాముడు నడయాడిన భద్రాద్రి క్షేత్రంలో ఇలాంటి అనాగరిక, అమానవీయ ఘటన జరగడం పౌరసమాజాన్ని తలదిం చుకునేలా చేసింది. ఆధునిక యుగంలో చంద్రుడిపైకి రాకెట్లు పంపుతు న్నాం.. సాంకేతికతతో ప్రపంచాన్ని శాసిస్తున్నాం.. కానీ పక్కవాడి గుండె కోతను అర్థం చేసుకునే కనీస ఖిసంస్కారాన్నిఖి మాత్రం కోల్పోతున్నాం. చావు కంటే భయంకరమైనది మూఢనమ్మకం. ఇంట్లోకి శవాలను తెస్తే అరిష్టమనే అపోహ, ఒక నిండు ప్రాణాన్ని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబానికి అంతకంటే పెద్ద నరకాన్ని చూపించింది. చట్టాలు ఎన్ని వచ్చినా, చదువులు ఎంత పెరిగినా మనుషుల ఆలోచనల్లో మార్పు రానంతవరకు ఇలాంటి **సామాజిక వైకల్యాలు** సమాజాన్ని పీడిస్తూనే ఉంటాయి. ఇప్పటికైనా యంత్రాంగం స్పందించి, ఇలాంటి మూఢనమ్మ కాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# ముఖ్యమంత్రి సభను విజయవంతం చేసేందుకు సమన్వయంతో పనిచేయాలి...

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు..

సీఎం రేవంత్ రెడ్డి పాల్గొనే సభ ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో పరిశీలన

చింతకాని మండలంలో సభా వేదిక, హెలిప్యాడ్, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లకు అనువైన స్థలాలను పరిశీలించిన డిప్యూటీ సీఎం

**ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలంలో జూన్ 30న నిర్వహించనున్న సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హాజరుకానున్న నేపథ్యంలో సభ ఏర్పాట్లను సోమవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీసు కమిషనర్ సునీల్ దత్, వివిధ శాఖల అధికారులతో కలిసి సభా ప్రాంగణం, హెలిప్యాడ్, వాహన పార్కింగ్ ప్రాంతాలు, ప్రజల రాకపోకలకు అనువైన మార్గాలు, భద్రతా ఏర్పాట్లకు సంబంధించిన ప్రాంతాలను సందర్శించి సమగ్రంగా పరిశీలించారు. అనంతరం జగనాథపురం ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రైతులకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలను మరింత చేరువ చేసే లక్ష్యంతో నిర్వహిస్తున్న సభను విజయవంతం చేయడం ప్రతి శాఖ బాధ్యత అని అన్నారు. సభకు భారీ సంఖ్యలో రైతులు, ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున అన్ని ఏర్పాట్లను ముందస్తుగా ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సభా వేదిక నిర్మాణం, హెలిప్యాడ్ ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, ప్రజల కూర్చునే ఏర్పాట్లు, ప్రవేశ మరియు నిష్క్రమణ మార్గాలు, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ప్రోటోకాల్ ఏర్పాట్లు నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చర్యలు చేపట్టాలని అన్నారు. అలాగే సభకు హాజరయ్యే రైతులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీటి సౌకర్యం, నిరంతర విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, తాత్కాలిక మరుగుదొడ్లు, వైద్య శిబిరాలు, అంబులెన్స్ సేవలు, అగ్నిమాపక ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, భద్రతా బందోబస్తు వంటి అంశాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.పోలీసు శాఖతో సమన్వయం చేసుకొని సభా ప్రాంగణం వద్ద మరియు ప్రధాన రహదారులపై ట్రాఫిక్ నిర్వహణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని, ప్రజల రాకపోకలు సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భద్రతా పరంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమగ్ర బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ఎండి వరుణ్ రెడ్డి, రవాణా శాఖ కమిషనర్ డా. కె. ఇలంబర్తి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, సుడా చైర్మన్ పువ్వాల్ల దుర్గాప్రసాద్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ఖమ్మంలో.. " కేటుగాడు ".!

మాజీ సైనికుడు స్థలం కాజేసి అపార్ట్మెంట్ నిర్మాణం.

చెల్లని చెక్కులు ఇచ్చి భూమి రిజిస్ట్రేషన్ చేయించుకున్న వైనం.

ఇంటి నిర్మాణం పేరుతో కార్పొరేషన్ కార్యాలయంలో పర్మిషన్.

కమర్షియల్ అపార్ట్మెంట్ నిర్మాణం చేపట్టి ఫ్లాట్లను ఇతరులకు అమ్మేసుకున్న రియల్ కంత్రి.

ఏళ్ల తరబడి కాళ్లు అరిగేలా అధికారులు చుట్టూ తిరిగినా దక్కని న్యాయం.

తన స్థలం వద్దకే తనను రానివ్వడం లేదంటూ బోరున విలపిస్తున్న మాజీ సైనికుడు.

జిల్లా మంత్రులు తన గోడు వినాలంటూ వేడుకలు.

**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.** అతను ఓ మాజీ సైనికుడు.. దేశ సరిహద్దులో రాత్రనకా,పగలనకా కాపలా కాస్తు శత్రు సైన్యం మనదేశంలోకి చొరబడకుండా అహర్నిశలు కష్టపడి దేశ రక్షణలో ముఖ్యపాత్ర పోషించాడు. దేశ సరిహద్దులో శత్రు సైన్యాన్ని ఎదుర్కొన్న అతడు ప్రస్తుత సమాజంలో మాత్రం తన సొంత స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న రియల్ కంత్రీలను మాత్రం ఎదుర్కోలేక తనకు జరిగిన అన్యాయాన్ని పలువురు అధికారులు, న్యాయస్థానాల చుట్టూ తిరుగుతున్న తనకు మాత్రం న్యాయం జరగకపోవడం చూస్తే ప్రస్తుత సమాజంలో ఎలాంటి పరిస్థితి దాపురించిందో అర్థం చేసుకోవచ్చు. ఓ మాజీ సైనికుడు ఏళ్ల తరబడి న్యాయం కోసం తిరుగుతూనే ఉన్నా కనీసం ఒక్కరైనా అతని గోడు పట్టించుకున్న నాధుడే ఖమ్మంలో కరువయ్యారు. భారత ఆర్మీలో పనిచేసి గత కొంతకాలం క్రితం పదవీ విరమణ పొంది తన నివాసానికి చేరుకున్న మాజీ సైనికుడు తన స్థలాన్ని డెవలప్మెంట్ చేసేందుకు ఓ తప్పుడు వ్యక్తి మాయలో పడి అతను చెప్పింది అంతా నమ్మి పూర్తిగా మోసపోయి నడిరోడ్డుపై నిలబడ్డాడు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే.. ఖమ్మం నగరంలోని బుర్హాన్ పురం ప్రాంతానికి చెందిన పె గళ్లపల్లి సత్యనారాయణ ఇండియన్ ఆర్మీలో పనిచేసి పదవి విరమణ పొందారు. అనంతరం తన స్వస్థలానికి చేరుకున్న ఆయన కుటుంబ పరిస్థితులు తండ్రి అనారోగ్య రీత్యా హైదరాబాదులో ఉండవలసి వచ్చింది. అయితే తాను ఉంటున్న ఇల్లు పాతది కావడంతో ఆ స్థలం ఎవరికైనా డెవలప్మెంట్ ఇద్దామని తన స్నేహితులు, బంధువులతో చర్చించాడు. ఈ క్రమంలో బురాన్ పురం ప్రాంతంలోనే నివాసం ఉండే ఓ వ్యక్తి తాను బిల్డర్ నని, రియల్ స్టేట్ వ్యాపారం కూడా నిర్వహిస్తున్నామని నమ్మబలికాడు, ఈ క్రమంలో కొందరు పెద్ద మనుషులను తీసుకువచ్చి సదరు రియాల్టర్ 80 లక్షలకు ఒప్పందం కుదుర్చుకొని 18 నెలలలో నిర్మాణం పూర్తి అయ్యేవిధంగా, నిర్మించిన భవనంలో కింది భాగంలో ఒక ఫ్లోర్ లోని ప్లాట్లు ఇచ్చే విధంగా అంగీకరించి అందుకు తన పేరుతో రిజిస్ట్రేషన్ చేయాలని దానికి సంబంధించి చెక్కులు ఇచ్చినాడు. అతని మాటలు నమ్మిన మాజీ సైనిక ఉద్యోగి 2022లో సదరు రియాల్టర్ పేరుతో సేల్ డిడ్ చేసినాడు. అంతవరకు బాగానే ఉన్నా మాజీ సైనిక ఉద్యోగికి ఇవ్వవలసిన 80 లక్షలు కు ఇచ్చిన చెక్కులు బ్యాంకులో బౌన్స్ అయ్యాయి తదనంతరం తన చెక్కులు ఇస్తే నగదు ఇస్తానంటూ బౌన్స్ అయిన చెక్కులను తెలివిగా మాజీ సైనిక ఉద్యోగి నుంచి తీసుకున్నాడు సదరు వ్యక్తి. వెంటనే ఇంటి నిర్మాణం పేరుతో ఖమ్మం కార్పొరేషన్ లో అనుమతుల కు దరఖాస్తు చేసి తన పేరుతో పర్మిషన్ తెచ్చుకున్నాడు. అయితే ఇక్కడ కేవలం ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తు పెట్టి జి ప్లస్ ఫైవ్ భావన నిర్మాణం సాగించారు. తనకు ఎలాంటి డబ్బులు ఇవ్వకుండా చెక్కులు ఇచ్చి మోసం చేసి తిరిగి తన స్థలంలోకి వెళుతుంటే కొందరు రౌడీలను ఏర్పాటు చేసి తనను అడ్డుకోవడమే కాకుండా గతంలో పలుమార్లు తనపై దాడికి యత్నించి చంపుతామని బెదిరించారని మాజీ సైనిక ఉద్యోగి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై గతంలో జిల్లా పోలీస్ అధికారికి సబ్ డివిజనల్ అధికారికి సంబంధిత పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేసనా తనకు న్యాయం జరగలేదని తాను దేశం కోసం పోరాడి శత్రు సైనికులను గెలిచాను కానీ కొందరు మోసగాళ్ల చేతిలో బలైపోయానని వాపోతున్నాడు. అపార్ట్మెంట్ నిర్మాణం చేసిన సదరు వ్యక్తి అపార్ట్మెంట్లోని ప్లాట్లను ఇప్పటికే తన బంధువులు ఇతర వ్యక్తులకు రిజిస్ట్రేషన్లు సైతం చేసి నగదు తీసుకున్నట్లు తెలిసింది అసలు స్థలానికి చెందిన వ్యక్తికి ఎటువంటి నగదు చెల్లించకుండా తప్పుడు మార్గంలో రిజిస్ట్రేషన్ చేయించుకుని ఇబ్బందులకు గురి చేస్తున్న వ్యక్తులపై తన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

# భార్య చావుకు కారణమైన భర్తకు జైలు శిక్ష

**కొత్తగూడెం లీగల్, జూన్ 22 ప్రభాతవార్త:** తన భార్యను మానసికంగా, శారీరకంగా వేధించిన భర్తకు జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కర్నాటి కవిత సోమవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి… 2022 ఫిబ్రవరి 8న వజ్రా పాల్వంచ రూరల్ మండలం మంజరి కలపాడు నివాసి వజ్జ కృష్ణ తన కూతురు అయిన మిల్కాను లక్ష్మీదేవి పల్లె మండలం సూర్య తండా నివాసి అజ్మీర్ మోహన్ ఎనిమిది సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారని, ఇద్దరు కుమారులు ఉన్నారు. వివాహము అయినప్పటి నుండి తన అల్లుడు అజ్మీర మోహన్ తన కూతురుపై అనుమానముతో తిట్టడం కొట్టడం చేస్తుండేవాడని, చాలాసార్లు పంచాయతీ జరిగినప్పటికీ 2022 ఫిబ్రవరి 7న మధ్యాహ్నం తన కూతురు ప్రమాదకర పురుగుల మందు తాగినదని, తన అల్లుడు ఇంటి ప్రక్కన ఉన్న భూక్య శ్రీరామ్ మూర్తి తనకు ఫోన్ చేయగా, అజ్మీర మోహన్ హాస్పిటల్ కు తీసుకెళ్తుండగా ఇల్లందు క్రాస్ రోడ్డు వద్ద చనిపోగా తిరిగి తన అల్లుడు ఇంటికి తీసుకెళ్లాడని తన కుమార్తె మృతదేహాన్ని కొత్తగూడెం ప్రభుత్వాసుపత్రిలో చేర్పించామన్నారు. తన శారీరకంగా, మానసికంగా వేధించే తన కూతురు చావుకు కారణమైన అజ్మీర మోహన్ పై తగిన చర్య తీసుకోవాలని లక్ష్మీదేవి పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసారు. అప్పటి ఎస్ఐ హారిక కు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్నారు. తదనంతరం అప్పటి ఎస్సై జె. ప్రవీణ్ దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో పదిమంది సాక్షులను విచారించిన అనంతరం అజ్మీరా మోహన్ పై 498(ఎ)సెక్షన్ ప్రకారం మూడు సంవత్సరముల కారాగార శిక్ష, రు.10, 000/ జరిమానా విధిస్తూ, 306 ఐపిసి అతనిపై నేరం రుజువుకానందున కొట్టివేశారు. ప్రాసిక్యూషన్ తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కారం రాజారావు నిర్వహించారు. కోర్టు నోడల్ ఆఫీసర్ ఇన్స్పెక్టర్ డి.రాఘవయ్య కోర్టులైజర్ ఆఫీసర్ ఎం. శ్రీనివాస్ (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పిసి సిలువేరు అశోకు లు సహకరించారు.

# అధిక యూరియాతో..ఆర్థిక భారమే..!

**యూరియాను విచ్చలవిడిగా వాడుతున్న రైతులు.**

**పుడమి తల్లికి పెను భారంగా మారుతున్న వైనం.**

**కాంప్లెక్స్ ఎరువులు కన్నా తక్కువ ధరకే యూరియా.**

**యూరియా అధిక వినియోగంతో పంట నష్టపోతున్న రైతు**

**ఏన్కూరు, జూన్ 22, ప్రభాత వార్త :** కాంప్లెక్స్ ఎరువులు కన్నా తక్కువ ధరకే లభ్యమవుతున్న యూరియా పైరు పచ్చగా కన్నుల పండుగగా కనబడు తుండడంతో రైతులు అధిక మోతాదులో యూరియాను వాడుటకు మొగ్గుచూపుతున్నారు.వరి పంట దిగుబడిని పెంచుకోవడానికి..రైతులు అధికంగా ఎరువులను వినియోగిస్తుంటారు.అందులో యూరియాను అధికంగా వేసుకో వడం పారిపాటిగా మారింది.

**అధిక వినియోగంతో అనర్థమే..!**



మొక్కకు నత్రజని ఇచ్చే ఎరువు అయినప్పటికీ పరిమితికి మించి వేసుకోవడం వల్ల నేల..గాలి..కలుషితమవుతు న్నాయి.అంతేకాదు చీడపీడల తాకిడి అధికమవడం...వాటి నివారణకు అధిక వ్యయం అవుతుంది.ఫలితంగా రై తులు నష్టాలు పాలవుతున్నారు.అందుకే అధిక ఎరువుల వినియోగం తగ్గించి..అవసరం మేరకే రైతులు వేసుకో వాలి.ఏళ్ల తరబడి వరిని సాగు చేస్తున్నారు రైతులు.దిగుబడులు తగ్గుతున్న..ఎరువుల వాడకంలో మాత్రం మా ర్పు రావడం లేదు.అధిక దిగుబడుల కోసం అవసరమైన దానికన్నా రెండు నుండి రెండున్నర రెట్లు అధికంగా ఎ రు వులను రైతులు వేస్తున్నారు.తద్వారా అవసరం లేని పోషకాన్ని వేసి వృధా చేయడం వలన ఖర్చు పెరగడం..పో షకాల సమతుల్యత లోపించడం.. దిగుబడి తగ్గడమే కాకుండా నేల స్వభావం మారుతుంది.46 శాతం నత్రజని క లిగిన తెల్లని గుళికల రూపంలోని ఉన్న..ఈ ఎరువు వెద జల్లుటకు అనుకూలంగా ఉంటుంది.తేలికగా నీటిలో కరి గి మొక్కకు అందుబాటులో మారుతుంది.అధికంగా యూరియా వాడటం వల్ల మొక్క ఎదుగుదల బాగున్నప్పటికీ సరైన సమయంలో పూత రాకుండా..ఆలస్యమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.అంతేకాదు మొక్కల పెరు గుదల బాగా ఉండి చిక్కని ఆకుపచ్చ వర్ణంలో పంట మారడం వలన చీడపీడల బెడద కూడా ఎక్కువవుతుంది.మ రోవైపు పంట యొక్క గింజల నాణ్యత తగ్గి..త్ర గింజలు ఏర్పడే అవకాశం ఉంది.రైతులు సరైన అవగాహన లేక అ ధిక యూరియా వాడుతూ..ఆర్థిక భారాన్ని కూడా పెంచుకుంటున్నారు.

**రైతులకు క్లుప్తంగా వివరిస్తున్నాం...! మండల వ్యవసాయ శాఖ అధికారి నరసింహారావు.**

వరి పంటల సాగులో రైతులు యూరియా వాడకం తగ్గించాలి.యూరియాతో నష్టాలే అధికం.సేంద్రియ ఎరువులను వినియోగిస్తే మంచిది. భూములకు రక్షణతో పాటు ఆరోగ్యానికి హాని లేకుండా ఉంటుంది.ఈ క్రమంలో అవసరాల కు తగ్గట్లు..రైతులకు శిక్షణ ఇస్తూ..వివరిస్తున్నాం.

# వ్యభిచార గృహం వద్ద ఘర్షణ..

**కత్తులతో దాడి**

**ఇద్దరు గాయాలు....**

**సత్తుపల్లి జూన్ 22 ప్రభాతవార్త** సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామ సమీపంలో వ్యభిచారం నిర్వహిస్తున్నారన్న గృహం వద్ద ఆదివారం రాత్రి జరిగిన కత్తుల దాడిలో ఇద్దరికీ తీవ్ర గాయాలైన సంఘటన సత్తుపల్లి ప్రాంతంలో తీవ్ర సంచలనం కలిగించింది. గ్రామస్తులు,బంధువులుతెలిపిన వివరాలు ప్రకారం కిష్టారం గ్రామ సమీపంలో ఏపీలోని తిరువూరు మండలం పరిధిలోని ఓ గ్రామానికి చెందిన నాగమణి హనుమంతరావు లు వ్యభిచార గృహం నడుపుతున్నారని కిష్టారం ఎస్సీ కాలనీకి చెందిన మారోజు నాగేశ్వరరావు నక్క వెంకటేశ్వరావు వెళ్లి గ్రామ సమీపంలో వ్యభిచారం నడపడం పద్ధతి కాదని ఇక్కడి



నుంచి వెళ్లిపోండి అని హెచ్చరించగా ఇరువురి మధ్య మాటా మాటా పెరిగి ఘర్షణ వాతావరణం నెలకొంది. ఒక దశలో నాగమణి, హనుమంతరావు లు మారోజు నాగేశ్వరావు నక్క వెంకటేశ్వరావు లాపై కొబ్బరి బోండాలు నరికే కత్తితో దాడి చేయడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. 108 సిబ్బందికి సమాచారం ఇవ్వటంతో గాయపడిన మారోజు నాగేశ్వరావు, నక్క వెంకటేశ్వరావు లను సత్తుపల్లి ప్రభుత్వాసు



పత్రికి తరలించిచికిత్స చేయిస్తున్నారు. దాడికి పాల్పడిన నాగమణి హనుమంతరావు భార్య భర్తలు పరారీలో ఉండగా కొత్తగూడెం చెందిన సోనీ అని ఆమె పట్టుబడింది. ఈ సంఘటనపై సత్తుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సూరారంలో విద్యుదాఘాతంతో దుక్కిటెద్దు మృతి

**వరుస సంఘటనలతో రైతుల్లో ఆందోళన**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జూన్ 22:**



మండల పరిధిలోని సూరారం గ్రామానికి చెందిన సిద్ధిబోయిన చిన్న పుల్లారావుకు చెందిన దుక్కిటెద్దు విద్యుదాఘాతంతో సోమవారం మృతి చెందింది. పొలాల వైపు పశువులు మేతకు వెళ్ళగా వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద పడి ఉన్న విద్యుత్తు తీగలు తగలడంతో ఎద్దు అక్కడికక్కడే చనిపోయింది. మండలంలోని పలు గ్రామాల పరిధిలో కరెంటు ప్రమాదాల కారణంగా ఇటీవల వరుస సంఘటనలు జరగడం, మూగజీవాలు మృత్యువాత పడుతుండటం వలన రైతులు ఆందోళన చెందుతున్నారు. కొద్దిరోజుల క్రితం రాజారావుపేట ప్రాంతంలో చేలల్లో మేతకు వెళ్లిన రెండు ఆవులు ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలకు తగిలి అక్కడికక్కడే మృతి చెందాయి. రెండు రోజుల క్రితం గాంధీనగర్ గ్రామంలో కరెంటు తీగ తెగిపోవడంతో పాడి ఆవు మృతి చెందింది. వరుసగా జరుగుతున్న కరెంటు ప్రమాదాల కారణంగా పశువులు చనిపోవడం పట్ల పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఇసుక లారీల ట్రాఫిక్ జామ్ అంబులెన్సుకు దారిలేక యువకుడి మృతి

**మణుగూరు,ప్రభాత వార్త, జూన్ 22:**



ఇసుక లారీల భారీ ట్రాఫిక్ జామ్ కారణంగా ఓ నిండు ప్రాణం గాల్లో కలిసిపోయింది. సోమవారం మణుగూరు మండలంలోని రామానుజవరం సాంబాయిగూడెం గ్రామాల మధ్య ప్రధాన రహదారిపై ఇసుక ర్యాంపులకు వచ్చిన లారీలు సరైన పార్కింగ్ లేక రోడ్డుపైనే భారీగా నిలిచిపోయాయి. అదే సమయంలో పినపాక మండలం గడ్డిగూడెం గ్రామానికి చెందిన కొమరం వంశీ (33)అనే దినసరి కూలీ కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న వారు అతన్ని108 అంబులెన్సులో మణుగూరు ఆస్పత్రి కి తీసుకొని వస్తున్న క్రమంలో ఆ వాహనం ట్రాఫిక్లో చిక్కుకుపోయింది. దీంతో కుటుంబ సభ్యులు అపస్మారక స్థితిలో ఉన్న వంశీని లారీల మధ్య సుమారు 2 కిలోమీటర్లు చేతులపై మోసుకుంటూ మణుగూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అయితే, ఆస్పత్రికి చేరుకునే లోపే వంశీ మృతి చెందాడు. సమయానికి ఆస్పత్రికి తీసుకువచ్చి ఉంటే కాపాడేవాళ్లమని మణుగూరు ఏరియా ప్రభుత్వ ఆస్పత్రి డాక్టర్ గౌరీ ప్రసాద్ తెలిపారు. ఇసుక లారీల సమస్యపై అధికారులు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## పెద్ద కోరు కొండిలో ఇసుక టిప్పర్ పట్టివేత

**కల్లూరు, జూన్ 22, ప్రభాతవార్త**

కల్లూరు మండలం పెద్ద కోరుకొండిలో ఆదివారం అక్రమంగా అనుమతి లేకుండా ఆంధ్రా నుంచి తెలంగాణకు ఇసుకను తరలిస్తున్న టిప్పర్ ను స్వాధీన పరుచుకొని సీజ్ చేసినట్లు ఎస్ఐ హరిత తెలిపారు. సమాచారం మేరకు ఆంధ్రాలో ఉయ్యూరు ఇసుక లోడుతో వస్తున్న కల్లూరు మండలం పెద్ద కోరుకొండి వద్ద డ్రైవర్ గిరిరాజు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు .



# మృతదేహాలను చూసి విలపించిన కాలనీవాసులు

## - ఇంటి యజమాని మూఢ విశ్వాసంను ఖండించిన సీపీఎం నాయకులు



**భద్రాచలం,క్రైమ్ ప్రభాతవార్త:** భద్రాచలంకు చెందిన ఒకే కుటుంబంకు చెందిన భార్య, భర్త, కొడుకు ములకలపల్లి మండలం మాధారం వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో సోమవారం పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను పట్టణంలోని వెంకటేశ్వర కాలనీ వద్ద వారు అద్దెకుంటున్న నివాసం వద్దకు తీసుకొచ్చారు. ఈ సమయంలో అధిక సంఖ్యలో పట్టణ ప్రజలతో పాటు కాలనీవాసులు ముగ్గురు మృతదేహాలను చూసి విలపించడంతో పాటు మృతదేహాల వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళ్లర్పించారు. కాగా ఆదివారం నాడు ఇంటి యజమాని మృతదేహాలను ఇంటి వద్దకు తేవద్దంటూ ఇంటికి వేరే తాళాలు వేసినప్పటికీ సోమవారం సీపీఎం నాయకులు ఎంబి నర్సా రెడ్డి, బండారు శరత్‌బాబు, నకిరికంటి నాగరాజులతో పాటు కాలనీ పెద్ద గాదె మాధవరెడ్డి సమస్యను సర్దుబాటు చేసి మృతదేహాలను ఇంటి వద్ద ఉంచేందుకు అంగీకరించేలా ఇంటి యజమానిని ఒప్పించారు. దీంతో మృతదేహాలను మధ్యాహ్నం సమయంలో భద్రాచలం తీసుకురాగా చివరి చూపు చూసేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. మృతుడు సాయి తండ్రి విద్యుత్తు శాఖలో పని చేస్తూ రెండు నెలల క్రితమే మరణించడంతో మరికొన్ని రోజుల్లో ఆయన స్థానంలో సాయికి ఉద్యోగం రానున్న నేపథ్యంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. దీంతో విద్యుత్తు శాఖ ఉద్యోగులు, పట్టణ ప్రముఖులు సైతం మృతదేహాలను సందర్శించి నివాళ్లర్పించారు. అనంతరం మృతదేహాలను ఏపీలోని పురుషోత్తపట్నం గ్రామంలో ఉన్న మృతుడు సాయి అత్తమ్మవాళ్ల ఇంటికి తీసుకెళ్లి అంత్యక్రియల కార్యక్రమం పూర్తి చేశారు.




# ముత్తంగి అలంకారంలో దర్శనమిచ్చిన భద్రాద్రి రామయ్య

**భద్రాచలం,కల్చరల్ ప్రభాతవార్త:** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారు సోమవారం సందర్భంగా భక్తులకు ముత్తంగి అలంకారంలో దర్శనమిచ్చారు. ఈ సమయంలో అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అలాగే నిత్యకల్యాణ మండపంలో స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యాహవచనం, కంకణధారణ, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహించారు.

# ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలి

## - భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్‌శ్రేష్ఠ




**భద్రాచలం ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులు చేసుకున్న ప్రజలకు సంబంధిత అధికారులు వారి సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్‌శ్రేష్ఠ పేర్కొన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ అధికారుల సమక్షంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి సంబంధిత అధికారులకు పంపుతూ దరఖాస్తుదారులు కోరిన విధంగా అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే రెవెన్యూ కు సంబంధించిన సమస్యలు, భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు నిరుద్యోగులకు సంబంధించిన వినతి పత్రాలను వెంటనే పరిష్కరించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని, ఇందులో ముఖ్యంగా రెవిన్యూ సమస్యలు, పింఛన్లు, వివిధ సంక్షేమ పథకాలతో నిరుద్యోగులు వారికి సంబంధించిన సమస్యల గురించి పరిష్కరించాలని పలు రకాల సమస్యలపై ప్రజలు అర్జీలు పెట్టుకున్నారన్నారు. ప్రజావాణిలో స్వీకరించిన పలు దరఖాస్తులను పరిశీలించి ఆన్‌లైన్ చేసి సంబంధిత డివిజన్ అధికారులకు పంపుతూ, ప్రతి ఫిర్యాదుపై సంబంధిత శాఖాధిపతులు వ్యక్తిగత పర్యవేక్షణ చేసి, నిర్ణీత గడువులో పరిష్కారం జరిగేలా చర్యలు చేపట్టాలని, పెండింగ్ లేకుండా చూసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం తాసిల్దార్ తోట రవికుమార్, ఆర్ అండ్ బి డి ఈ సతీష్ మరియు భద్రాచలం డివిజన్ పరిధిలోని వివిధ శాఖల డివిజనల్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్యకు హుండీ లెక్కింపు

## - రూ.2.43 కోట్లు హుండీ ఆదాయం

## - 68 రోజుల అనంతరం హుండీల లెక్కింపు

**భద్రాచలం ప్రభాతవార్త:** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారికి



వేసవి సెలవుల్లో భక్తుల తాకిడి అధికంగా ఉండటంతో భారీగా హుండీ ఆదాయం సమకూరింది. సోమవారం నాడు రామాలయంలోని హుండీలను తెరిచి దేవస్థానం ఈవో కె.దామోదరరావు పర్యవేక్షణలో ఆలయ సిబ్బంది లెక్కింపు నిర్వహించారు. ఈ సమయంలో హుండీ ద్వారా రూ.2,43,64,452 ఆదాయం లభించింది. అలాగే 51 గ్రాముల బంగారం, ఒక కేజీ వెండి లభించింది. అదేవిధంగా 659 యుఎస్ డాలర్లు, 205 సౌదీ రియాన్స్, 160 యుఏఈ డాలర్లు, 120 స్వీడన్ కర్న్యూర్లు, 100 ఫిలిప్పైన్స్ పిస్కో, 100 ఒమన్ బైసాలు లభించాయి. లెక్కించిన నగదును దేవస్థానం ఖాతాలో జమ చేసేందుకు గాను బ్యాంకు అధికారులకు అందజేశారు. కాగా ఏప్రిల్ , మే నెలల్లో భక్తులు అధిక సంఖ్యలో రావడంతో హుండీ ఆదాయం రూ. రెండు కోట్లు దాటిందని దేవస్థానం అధికారులు పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో కె.దామోదరరావు, ఏఈవో భవానీరామకృష్ణ, ఆలయ పర్యవేక్షకులు లింగాల సాయిబాబా పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

## - నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటిం చాలి

## - రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడాలి

## - జిల్లా కలెక్టర్ అంకిత్

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**



విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్ర కారం నాణ్యమైన, పోషకాహారం అందించాల ని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదే శించారు.బూర్గంపహాడ్ మండలంలో జిల్లా కలె క్టర్ అంకిత్ సోమవారం ఆకస్మిక తనిఖీలు ని ర్వహించారు. మొదట తెలంగాణ అల్పసం ఖ్యాక గురుకుల పాఠశాలను సందర్శించిన కలెక్టర్ పాఠశాలలోని కిచెన్ షెడ్, స్టోర్ రూమ్, తరగతి గదులు, వసతి గృహాలను పరిశీలిం చారు. కిచెన్ షెడ్‌లో వంటల తయారీ విధానా న్ని పరిశీలించి వంటశాల, భోజనశాల పరిస రాల్లో పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించా లని సూచించారు. మెనూ చార్ట్‌ను పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారమే ఆహారం అందు తున్నదా లేదా అని ఆరా తీశారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మెనూ అమ లులో ఎలాంటి లోపాలు తలెత్తకుండా చూడా లని సూచించారు.అనంతరం స్టోర్ రూమ్‌ను పరిశీలించి నిల్వ ఉంచిన బియ్యం, పప్పులు, నిత్యావసర సరుకులు, కూరగాయల నాణ్య తను తనిఖీ చేశారు. ఎప్పటికప్పుడు తాజా కూరగాయలను మాత్రమే వంటకు వినియో గించాలని, ఆహార పదార్థాల నిల్వ, వినియో గంలో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పా టించాలని ఆదేశించారు. విద్యార్థులకు అం దించే ఆహారం నాణ్యత విషయంలో రాజీ ప డవద్దని సూచించారు.విద్యార్థులతో మాట్లా డిన కలెక్టర్ పాఠశాలలో అందుతున్న విద్య, వసతి, భోజనం, తాగునీరు, ఇతర మౌలిక స దుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు.నూ తన విద్యా సంవత్సరంలో విద్యార్థుల చేరిక లు, హాజరు శాతం, బోధనా కార్యక్రమాల ని ర్వహణ తదితర అంశాలపై ఉపాధ్యాయులు, పాఠశాల నిర్వాహకులను అడిగి తెలుసుకు న్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవస రమైన అన్ని చర్యలు చేపట్టాలని సూచిం చారు.

### - రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడాలి:

రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు నిరంతరం అందుబాటులో ఉండేలా జిల్లా క లెక్టర్ అంకిత్ అన్నారు.మోరంపల్లి బంజర గ్రా మంలోని శ్రీ లక్ష్మి గణపతి ఫెర్టిలైజర్ దుకాణా న్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులకు అవ సరమైన ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు తగినంతగా అందుబాటులో ఉన్నా యా లేదా అనే విషయాన్ని వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. దుకాణం లోని పత్తి విత్తనాల ప్యాకెట్లు, వివిధ రకాల ఎరువులు, పురుగుల మందుల నిల్వలను త నిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి ని ల్వలు, విక్రయాల వివరాలను అడిగి తెలుసు కున్నారు. గోదాములో నిల్వ ఉంచిన యూరి యా బస్తాలను పరిశీలించి నిల్వల పరిస్థితిని సమీక్షి ంచారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించాలని డీలర్లకు సూచించారు. రైతులకు నాణ్యమైన వ్యవసా య ఇన్‌పుట్లు అందించడంలో నిర్లక్ష్యం ఉండ రాదన్నారు. స్టాక్ రిజిస్టర్లను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ నిల్వలు, విక్రయాల వివరాలను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. వ్యవసాయ సీజన్‌లో రైతులకు అవసరమైన ఎరువుల సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా వ్యవసాయ శాఖ అధికారులు ని రంతరం పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశిం చారు. అక్రమ నిల్వలు, అధిక ధరలకు విక్ర యాలు, నిబంధనల ఉల్లంఘనలు జరిగితే సం బంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మ ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తహశీసిల్దార్ కె.ఆర్.కె.వి ప్రసాద్, ఎంపీడీవో జమలారెడ్డి,డిప్యూటీ తాసిల్దార్ సమ్మయ్య,ఎంపీవో రామకృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ నాగజ్యోతి, వ్యవసాయ శాఖ అధికారి ఏవో శంకర్, హౌసింగ్ ఏడి, ఏఈ ఉదయ్ కిరణ్,జి పి ఓ లు తదిత రులు పాల్గొన్నారు.



# నేటి నుండి రైతు వేదికలలో విత్తనమేళ

## - మండల వ్యవసాయ శాఖ అధికారి శంకర్



**బూర్గంపహాడ్,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ మండలంలోని అన్ని రైతువేదికలలో ఈనెల 23 నుండి 30 వరకు విత్తన మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ప్రభుత్వం ఎంపిక చేసిన అన్ని రకాల అధిక దిగుబడినిచ్చే వరి వంగడాలు. వివిధ రకాల కూరగాయ విత్తన రకాలు ప్రదర్శనలో ఉంటాయని అన్నారు. నానో యూరియా, డిఏపి తదితర ఎరువులు సబ్సిడీపై లభ్యం అవుతాయని పేర్కొన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, డ్రోన్ స్ప్రేయింగ్, సేంద్రీయ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, సూక్ష్మ పోషకాలు ప్రదర్శనతో పాటు సబ్సిడీ ధరలకు కొనుగోలు చేయొచ్చని అన్నారు. మండలంలోని రైతులందరూ ఈ విత్తన మేళాలో పాల్గొని, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన ఉపసర్పంచ్ రాణి

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 22:**

మణుగూరు మండలం రామానుజవరం గ్రామ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉపసర్పంచ్ కొదారి రాణి ఆధ్వర్యంలో సోమవారం గ్రామ ప్రజా ప్రతినిధులు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే, గ్రామంలో తాగునీరు, రహదారులు, డ్రైనేజీల వంటి మౌలిక సదుపాయాల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సుస్మిత, కాంగ్రెస్ పార్టీ నాయకులు



తమ్మిశెట్టి సాంబ, కట్ట నర్సింహా, సీతయ్య, ఆకుల నర్సింహారావు, దేగల కృష్ణారావు, పల్లపు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన

**కల్లూరు, జూన్ 22, ప్రభాతవార్త:**

కల్లూరు మండల పరిధిలోని ముగ్గు వెంకటాపురం గ్రామానికి చెందిన ప్రాథమిక పాఠశాల కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే రాగమయి ప్రత్యేక నిధులకు రూ. 10 లక్షలతో నిర్మించే ప్రహరీకి అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బేబీ స్వరాజ్య లక్ష్మి ,ప్రముఖులు పిట్టల విశ్వనాథం, చింతకాయల పుల్లారావు, నానాజీ ప్రధానోపాధ్యాయులు వీరభద్రం, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి ఎదురుచూస్తున్న పాఠశాల కు ప్రహరీ నిర్మిస్తున్నందుకు మంత్రి పొంగులేటి



శ్రీనివాస్ రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేసిన అదనపు కలెక్టర్

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూన్ 22 ప్రభాతవార్త:**

కొత్తగూడెం పట్టణంలోని హనుమాన్ బస్తీ ప్రాథమిక పాఠశాలలో సోమవారం అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తన కుటుంబ సభ్యులతో కలిసి విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించి వారి విద్యాభ్యాసం, పాఠశాల పరిస్థితుల గురించి తెలుసుకున్నారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ… విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్య జీవితంలో అత్యంత విలువైన సంపద అని, ప్రతి విద్యార్థి అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని ఆకాంక్షించారు. సమాజ



అభివృద్ధికి విద్య కీలకమని పేర్కొంటూ, విద్యార్థుల భవిష్యత్తు దోహదపడే కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఇతరులు పాల్గొన్నారు.

## చింతలతండాలో వైభవంగా నాభిశిల, ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జూన్ 22:**

మండల పరిధిలోని చింతలతండా గ్రామంలో నాభిశిల, ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమాలు సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. గత వారం రోజులుగా గ్రామంలో వేద పండితులతో ప్రత్యేక హోమ పూజలు నిర్వహించారు. నాభిశిల, ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహానికి పాలాభిషేకం, జలాధివాసము, నవనీతాధివాసం, ధాన్యాధివాసం నిర్వహించారు. గ్రామ కూడలిలో నాభిశిలను వేదమంత్రోచ్చారణలతో ప్రతిష్టించారు. అమ్మవారికి శంకు చక్రాలతో పాలాభిషేకం, ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టా ప్రదేశం వరకు ఊరేగింపు నిర్వహించారు. దేవతా ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా గ్రామస్తుల బంధువులు సైతం రెండు రోజుల ముందుగానే పూజా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చారు.



ప్రతిష్టా కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిని చాటుకున్నారు.

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

### - కాంగ్రెస్ జిల్లా నేత లేళ్ల వెంకటరెడ్డి

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జూన్ 22:**

కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అర్హులైన నిరుపేద కుటుంబాల వారు అందరికీ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని కరివారిగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు ఆంబోతు సైదమ్మ ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకోవడంతో ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లు లేని పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని అన్నారు. ఇందులో భాగంగానే మొదటి విడత ఒక్కో నియోజకవర్గానికి 3500 మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం మొదటి విడత ఇళ్ల నిర్మాణాలు దాదాపు పూర్తి దశకు చేరుకున్నాయని, నూరు శాతం నిర్మాణాలను పూర్తి చేయించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అంతేగాక ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండవ విడత కార్యక్రమాన్ని కూడా ప్రారంభించడం జరిగిందని, ఈ విడతలో ఒక్కో నియోజకవర్గానికి మరో 2500 ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు. దశలవారీగా పేదలందరికీ ఇళ్లు మంజూరు



చేసేందుకు వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ విశేష కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ బోడా దుర్గాభీమారావు, ఉప సర్పంచ్ నరసింహారావు, మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు, సాయిల కృష్ణయ్య, నర్సనేని పుల్లారావు, తోట శ్రీను, లక్ష్మీనారాయణ, అనిల్, రాంబాబు, మహేష్, నర్సింహారావు, నరేందర్, భాస్కర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ నీళ్ళు ఈ ప్రాంతానికి ఇచ్చిన తర్వాతే తరలించాలి

### - మంత్రుల పర్యటన కపటనాటకం,బూటకం
### - రైతుల ఆగ్రహాన్ని ముందే గ్రహించిన అమాత్యులు
### - అందుకే వారానికో పర్యటన మూణ్ణాళ్లకో ముచ్చట
### - మారెళ్ళ పాడు లిఫ్ట్ ఇరిగేషన్ బిఆర్ఎస్ పుణ్యమే
### - బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్

**అశ్వాపురం,ప్రభాతవార్త, జూన్ 22:**



సీతారామ ప్రాజెక్టు నీళ్లతో ముందుగా అశ్వాపురం మండలంలో రైతుల భూములు పారించిన తర్వాతే వేరే ప్రాంతానికి తరలించుకుపోవాలని, లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ఉద్దేశంతో గోదావరి నది కి అనుసంధానంగా నిర్మించిన బహుళార్ధ సాధక సీతారామ ప్రాజెక్టు అశ్వాపురం మండలంలోని కుమ్మరిగూడెం వద్ద నుండి మొదలయిందని,ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ఈ ప్రాంత రైతులు వేలాది ఎకరాల భూములను కోల్పోయారని,ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం ఉదార స్వభావం తో భూములిచ్చిన రైతుల మనోభావాలు దెబ్బతీస్తూ ఈ ప్రాంతానికి నీళ్లు ఇవ్వకుండా వేరే ప్రాంతానికి తరలించకపోవడం అన్యాయమని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ ధ్వజమెత్తారు. సోమవారం అశ్వాపురంలో పాత్రికేయులతో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో సాగునీటికి పెద్దపీట వేస్తూ రైతాంగానికి మేలు చేకూరే విధంగా వేల కోట్ల రూపాయలతో సీతారామ ప్రాజెక్టును నిర్మించారని,అదే సమయంలో అప్పటి పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు ముందుచూపుతో ఈ ప్రాంత రైతాంగానికి పినపాక నియోజకవర్గ రైతుల భూములకు సాగునీరు అందించే విధంగా మారేళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు అనుమతులు తీసుకొచ్చి శంకుస్థాపన చేసి పనులు కూడా మొదలుపెట్టారని వారు అన్నారు.కానీ తదుపరి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరముల పాటు తట్టెడు మట్టి తీయకుండా మారెళ్ళ పాడు రిజర్వాయర్ పనులను నిలిపివేశారని, అప్పటికే చేసిన పనులను కూడా ఆపివేశారని ఇదేనా రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని వారు విమర్శించారు.

### - మంత్రుల పర్యటన కపట నాటకం.బూటకం.

సీతారామ ప్రాజెక్టు పంప్ హౌస్ దగ్గరకు మారెళ్ళ పాడు ఇరిగేషన్ పనుల పరిశీలన పేరుతో వారానికో పర్యటన చేస్తూ మూన్నాళ్ళకో ముచ్చట చెబుతున్న మంత్రులు, ప్రజా ప్రతినిధుల పర్యటనలు కపట నాటకమని, వారికి రైతులపై ఉన్న ప్రేమ పచ్చి బూటకం అని వారన్నారు. గత సంవత్సరం కూడా బీజీ కొత్తూరు పంపు హౌస్ వద్ద స్విచ్చు ఆన్ చేసి గోదావరి నీళ్లను నెత్తిన చల్లుకొని ఇక్కడ నుండి మంత్రులు తమ ఇలాకా లకు తరలించుకుని వెళ్లారని, ఈ సందర్భంలో ఈ ప్రాంత రైతుల ఆగ్రహావేశాలను మంత్రులు ఎమ్మెల్యే చవిచూడక తప్పలేదని, అప్పటికప్పుడు యుద్ధ ప్రాతిపదికన రెండు సంవత్సరాలుగా పడావు పెట్టిన మారెళ్ళ పాడు రిజర్వాయర్ పనులను మొదలుపెట్టారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.మళ్లీ ఇప్పుడు ఈ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పూర్తి చేయకపోగా ఏదో చేస్తున్నాం అన్న రీతిలో పర్యటనలు చేసి మళ్లీ ఇక్కడి నుంచి గోదావరి నీళ్లను వారి ప్రాంతానికి తరలించే కుట్ర జరుగుతుందని,అశ్వాపురం మండలం లోని రైతుల భూములకు సాగునీరు ఇవ్వకుండా నీళ్లను తరలించుకు పోతే మళ్ళీ రైతుల ఆగ్రహావేశాలకు గురి కావాల్సి వస్తుందని ముందే గ్రహించి పర్యటనలు చేస్తున్నారని,ఈ పర్యటనల వెనుక దాగి ఉన్న కుట్ర కుతంత్రం ఇదే అన్నారు.

### - మారెళ్ళపాడు లిఫ్ట్ ఇరిగేషన్ బిఆర్ఎస్ పుణ్యమే

సీతారామ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా మారెళ్ళ పాడు లిఫ్ట్ ఇరిగేషన్ బిఆర్ఎస్ పుణ్యమేనని,ఈ ప్రాంత రైతుల ప్రయోజనాల కోసం ఈ లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేసింది బిఆర్ఎస్ పార్టీ అని, మంజూరు చేపించిన ప్రాజెక్టును మూడు సంవత్సరాలుగా పూర్తి చేయలేక ఈ ప్రభుత్వం ఆపసోపాలు పడుతుందని వారు ఎద్దేవా చేశారు.ఈ ప్రాంతంలోని చెరువులకు సాగు భూములకు నీళ్లు ఇవ్వకుండా కాలువల ద్వారా నీళ్లు వేరే ప్రాంతాలకు తరలించినట్లయితే సీతారామ పంపు హౌస్ ను ముట్టడించి తీవ్రమైన ఆందోళనలు నిర్వహిస్తామని, చుక్కనీరు కూడా ఇక్కడి నుంచి తరలిస్తే ఊరుకునేది లేదని ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం నిర్దేశిత సమయానికి మారెళ్ళ పాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రాంతానికి నీళ్లు ఇచ్చిన తర్వాతనే ఇక్కడ నుంచి నీళ్లు తరలించుకొని వెళ్లాలని, లేనిపక్షంలో వేలాది మంది రైతులతో తీవ్ర ఆందోళనలు నిర్వహించాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# నవభారత్ పాఠశాలలో వైభవంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**పాల్వంచ టౌన్, జూన్ 22 (ప్రభాతవార్త):**



నవభారత్ పాఠశాలలో సోమవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని ప్రాణాయామం, ధ్యానం, వివిధ యోగాసనాలను ప్రదర్శించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్.వి.కె.ప్రసాద్ మాట్లాడుతూ, యోగా శారీరక, మానసిక ఆరోగ్యాలను మెరుగుపరచడంలో కీలకమని, ప్రతి విద్యార్థి దీన్ని దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. యోగా వల్ల ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెంపొందుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం యోగా ప్రాముఖ్యతను విద్యార్థులకు చాటి చెప్పగా, అందరి సహకారంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై విత్తనాలు అందజేయాలి..

**- రైతుల సమస్యలపై వినతి కిసాన్ మోర్చా వినతి**

**కొత్తగూడెం టౌన్, జూన్ 22 ప్రభాతవార్త:**



బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆఫీసులో జాయింట్ కలెక్టర్ కు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుకూరి రమేష్ మాట్లాడుతూ... వానాకాలం (ఖరీఫ్) సీజన్ 2026 ప్రారంభమై రోజులు గడుస్తున్న ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి స్పష్టమైన ప్రణాళిక లేదు, విత్తనాలు విత్తె నాటినుండి మార్కెట్లో కొనుగోలు పూర్తయ్యే వరకు ప్రతి దశలో ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నది స్వస్థమైన వ్యవసాయ ప్రణాళిక రూపొందించాలి, ఏ ఏ జిల్లాలో ఎంత విస్తీర్ణం పంట వేయాలి, ఎరువులు లభ్యత ఎంత కొనుగోలు కేంద్రాలు ముందస్తు ఏర్పాట్లు ఏమిటి అంశాలపై రైతులకు ముందే స్పష్టత ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రైతులకు విత్తనాలు సీజన్ ప్రారంభమైంది కావున నకిలీ విత్తనాలు ప్రభుత్వం అరికట్టాలి, రైతులకు నాణ్యమైన దిగుడొచ్చే విత్తనాలు అందజేయాలి, ప్రైవేట్ డీలర్స్ విత్తనాలు కంపెనీలు పత్తి, మిర్చి, వరి విత్తనాలు నకిలీ విత్తనాలు రైతులకు మాయ మాటలు చెప్పి అమ్ముతున్నారు, రైతులు పెట్టుబడి అంతా పెట్టి దిగుబడి రాకపోవడంతో అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు, కావున ప్రభుత్వం నకిలీ విత్తనాలు అమ్మే వ్యాపారుల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలి, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీ మీద విత్తనాలు అందజేయాలి, రబీ సీజన్ లో పెండింగ్ లో ఉన్న రైతు భరోసా, ఇప్పుడు జూన్ ఖరీఫ్ రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాలో వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వేయాలి, రైతులందరికీ రెండు లక్షలు దాటిన బ్యాంకు రుణాలు రైతులందరికీ కూడా రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేయాలి, వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు ఇవ్వాలి, ఎరువులు యాప్ ద్వారా తీసుకోవడం రైతులకు కష్టం కావున రైతులకు డైరెక్టుగా ఎరువులు ఇవ్వాలి. యూరియా మరియు ఇతర ఎరువులు కొరత లేకుండా చూడాలి, పంటల బీమా పథకాన్ని అమలు చేయాలి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయకపోతే ప్రజలు తగిన బుద్ధి చెప్తారని కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుకూరి రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్, గొట్టిపూళ్ళ దుర్గా శ్రీనివాసు, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ పైడిపల్లి రవీందర్, సముద్రాల గాయత్రి, పాల్వంచ టౌన్ అధ్యక్షులు రాపాక రమేష్, బలగం శ్రీధర్, నవీన్, తెల్లం నరసింహారావు, నిమ్మటూరి రామారావు, బానోత్ కుమార్, గడ్డం అజయ్ కుమార్, భూక్య మోహన్, బిజెపి కిసాన్ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహణ

**కొత్తగూడెం, జూన్ 22 ప్రభాతవార్త:**



రాబోయే పల్స్ పోలియో కార్యక్రమం, స్టాప్ డయేరియా క్యాంపెయిన్, జాతీయ పురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమం అమలుపై సమీక్షి ంచేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్తో పాటు సంబంధిత శాఖల అధికారులు మరియు టాస్క్ ఫోర్స్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జూన్ 28న నిర్వహించనున్న పల్స్ పోలియో బూత్ డే కార్యక్రమం, అనంతరం జూన్ 29, 30 తేదీలలో ఇంటింటి సర్వే కార్యక్రమం, జూన్ 1 నుండి జూలై 31 వరకు నిర్వహిస్తున్న స్టాప్ డయేరియా క్యాంపెయిన్, అలాగే జూలై 13న నిర్వహించనున్న జాతీయ పురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమాలపై విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమాలను జిల్లాలో విజయవంతంగా అమలు చేయడానికి అవసరమైన కార్యాచరణ ప్రణాళిక, శాఖల మధ్య సమన్వయం, ప్రజల్లో అవగాహన కల్పించడం, లక్ష్యిత లబ్ధిదారులకు సేవలు అందించడం వంటి అంశాలపై చర్చించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పటిష్ట పర్యవేక్షణ చేపట్టి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# సన్న రకాల వరి సాగుకు ప్రోత్సాహం...

**- రైతులకు నాణ్యమైన విత్తనాల అందుబాటులో**

**- 43 రైతు వేదికల వద్ద విత్తన మేళాల నిర్వహణ**

**- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు**

**కొత్తగూడెం, జూన్ 22 ప్రభాతవార్త:**

ప్రస్తుత వానాకాలం సీజన్లో సన్న రకాల వరి సాగును ప్రోత్సహించడం ద్వారా రైతులు అధిక ఆదాయం పొందేందుకు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచేందుకు జిల్లాలోని 43 రైతు వేదికల వద్ద మంగళవారం నుండి ఈ నెల 29వ తేదీ వరకు విత్తన మేళా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిన సన్న రకాల వరి విత్తనాలు అయిన బీపీటీ5204, ఆర్ఎన్ఆర్15048, హెచ్ఎంటీ సోనా, జై శ్రీరామ్, కేఎన్ఎం7715, డబ్ల్యూజీఎల్44, కేఎన్ఎం1638 రకాల సాగు ద్వారా రైతులు ప్రభుత్వ ప్రోత్సాహకాలతో పాటు బహిరంగ మార్కెట్లో మెరుగైన ధరలు పొందే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో రైతులు సన్న రకాల వరి సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విత్తన మేళా కార్యక్రమంలో భాగంగా పప్పుధాన్యాలు, కూరగాయల పంటలకు సంబంధించిన మేలు రకం విత్తనాలు, నానో యూరియా, నానో డీఏపీ, యూరియా తదితర వ్యవసాయ ఉత్పాదకాలను కూడా రైతులకు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. రైతు వేదికల వద్ద సహకార సంఘాలు, తెలంగాణ సీడ్స్ సంస్థ, గుర్తింపు పొందిన విత్తన విక్రయ డీలర్లు ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేసి రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందజేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో బీపీటీ5204 విత్తనాలు 17,509 క్వింటాళ్లు, ఆర్ఎన్ఆర్15048 విత్తనాలు 3,118 క్వింటాళ్లు, హెచ్ఎంటీ సోనా 1,913 క్వింటాళ్లు, జై శ్రీరామ్ 2,599 క్వింటాళ్లు, కేఎన్ఎం7715 విత్తనాలు 327.5 క్వింటాళ్లు, డబ్ల్యూజీఎల్44 విత్తనాలు 4,052.3 క్వింటాళ్లు, కేఎన్ఎం1638 విత్తనాలు 3,200 క్వింటాళ్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అలాగే నానో యూరియా 2,165.5 లీటర్లు, నానో డీఏపీ 1,664 లీటర్లు, యూరియా 16,000 మెట్రిక్ టన్నులు జిల్లాలో సిద్ధంగా ఉంచినట్లు వెల్లడించారు. రైతు వేదికల ద్వారా యూరియా పంపిణీకి ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని రైతులందరూ తమ సమీప రైతు వేదికల్లో నిర్వహించే విత్తన మేళా కార్యక్రమాల్లో విరివిగా పాల్గొని నాణ్యమైన విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసి లబ్ధి పొందాలని కోరారు. మరిన్ని వివరాల కోసం వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు.




# పాల్వంచలో 2 టౌన్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలి

**పాల్వంచ టౌన్, జూన్ 22 ,ప్రభాతవార్త:**



పాల్వంచ పట్టణంలో రెండవ టౌన్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎస్.జె.కె.అహ్మద్ విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ను వారి కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్.జె.కె.అహ్మద్ మాట్లాడుతూ, పారిశ్రామిక ప్రాంతమైన పాల్వంచలో రోజురోజుకూ జనాభా విపరీతంగా పెరుగుతోందని, ప్రస్తుతం లక్షకు పైగా జనాభా ఉన్నట్లు తెలిపారు. జనాభా పెరుగుదలతో పాటు వివాదాలు, ఆకతాయిల గొడవలు, నేరాల సంఖ్య కూడా పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పట్టణంలోని బార్లు, మద్యం దుకాణాల వద్ద రాత్రి వేళల్లో ఘర్షణలు జరుగుతుండగా, యువత గంజాయి వంటి మాదకద్రవ్యాలకు బానిసవుతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. ప్రస్తుతం పాల్వంచ పట్టణంలో ఒకే ఒక్క పోలీస్ స్టేషన్ ఉండటంతో శాంతిభద్రతల పర్యవేక్షణ, కేసుల దర్యాప్తు, ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీస్ సిబ్బందిపై పరిపాలనా భారం అధికమవుతోందని వారు వివరించారు. పట్టణాన్ని టౌన్1, టౌన్2 పోలీస్ స్టేషన్ల పరిధులుగా విభజిస్తే జనాభా సమానంగా పంపిణీ కావడంతో పాటు నిఘా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని అభిప్రాయపడ్డారు. కొత్త పోలీస్ స్టేషన్ ఏర్పాటు వల్ల ప్రజలకు వేగవంతమైన పోలీస్ సేవలు అందుతాయని, తద్వారా నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఐటీడిఏ పిఓను కలిసిన సర్పంచ్ పూర్ణ...

**లక్ష్మీ ర్మదేవిపల్లి, జూన్ 22 ప్రభాతవార్త:**



రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని గిరిజన ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సౌకర్యాలు, అంతర్గత రహదారుల మరమ్మతులు, డ్రైనేజీ వ్యవస్థల మెరుగుదలతో పాటు వివిధ అభివృద్ధి పనులపై ఈరోజు భద్రాచలం ఐటిడిఏ పిఓ ని రేగళ్ల పెద్దతండా గ్రామ సర్పంచ్లావుడ్య పూర్ణ మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు వర్షాకాలంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, పారిశుద్ధ్య కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని, గ్రామ అభివృద్ధికి సంబంధించిన పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి అవసరమైన నిధులు, పరిపాలనా అనుమతులు మంజూరు చేయాలని సర్పంచ్ కోరారు. గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధి, ప్రజారోగ్య పరిరక్షణ మరియు మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు కృషి నిరంతరం కొనసాగుతుందని సర్పంచ్ లావుడ్య పూర్ణ తెలిపారు. గ్రామ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని ఆయన

# పాత పద్ధతిలో రైతులకు యూరియా అందజేయాలి

**- తహసీల్దార్ కార్యాలయం ముందు సిపిఐ ధర్నా**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జూన్ 22:** రైతులకు ఇబ్బందికరంగా ఉన్న నూతన యూరియా యాప్ ను తక్షణమే రద్దుచేసి, పాత పద్ధతిలో రైతులకు యూరియా అందచేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం, సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కార్యాలయ ప్రతినిధులకు అందజేశారు. అనంతరం రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి యాస రోశయ్య, సీపీఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రస్తుతం సాగు ప్రారంభమైన తరుణంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఉదాసీన వైఖరి వల్ల రైతంగం తీవ్ర సంక్షోభంలో కూరుకు పోయిందని ఆరోపించారు. పెట్టుబడులు విపరీతంగా పెరిగిపోయిన తరుణంలో పంటలకు సరైన గిట్టుబాటు ధరలు లేక రైతాంగం దిక్కుతోచలేని స్థితిలో కొట్టుమిట్టాడుతుందని అన్నారు.

## గురుకుల పాఠశాలను సందర్శించిన ఎంపిడీ

**ఎర్రుపాలెం, జూన్ 22: ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని గురుకుల బాలికల పాఠశాలను ఎంపీడీఓ టి కృష్ణ కృష్ణ సోమవారం సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. భోజనశాలను పరిశీలించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. పాఠశాలలోని వంటశాలను, పరిసరాలను అధ్యాపకులతో కలిసి పరిశీలించారు. పాఠశాలలోని రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పరమేశ్వరి, అధ్యాపకులు ఉపాధ్యాయులు, ఏలేశ్వరరావు, పాల్గొన్నారు.






## ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటా సంక్షోభమే

- కెసిఆర్ సంక్షేమ పథకాలే బిఆర్ఎస్‌కు అండ
- సర్ విషయంలో కార్యకర్తలు అప్రమత్తంగా వ్యవహరించాలి
- సభ్యత నమోదులో చురుకుగా పాల్గొనాలి
- నియోజకవర్గ సమావేశంలో తక్కెళ్ళపల్లి తాత

మధు, నామ, పువ్వాడ, వద్దిరాజు, లింగాల



**మధిర జూన్ 22 ప్రభాతవార్త:**

రాష్ట్రంలో అమలు కాని హామీలను ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఈ ఇందిరమ్మ రాజ్యంలో పాలకులు ఇంటింటా సంక్షోభాన్ని నింపుతున్నారని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తక్కెళ్లపల్లి రవీందర్ రావు విమర్శించారు. సోమవారం నియోజకవర్గ ఇన్చార్జ్ లింగాల కమల్ రాజు అధ్యక్షతన మండల పరిధిలోని దెందుకూరు ఎస్సార్ కన్వెన్షన్ హాల్లో జరిగిన మధిర నియోజకవర్గ స్థాయి బిఎల్ఎ ల, ముఖ్య నాయకుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరు కాగా, రాష్ట్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఎంపీ నామా నాగేశ్వరరావు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఎమ్మెల్సీ తాత మధు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు ఆకాంక్షించిన క్రమంలో పదేళ్ల కాలంలో రాష్ట్రంలో ప్రజా సంక్షేమం అభివృద్ధి పై దృష్టి సారించి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో పాలన నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలకు అమలు చేయ లేని హామీలను ఇచ్చి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. మూడేళ్ల కాలంలో రాష్ట్రంలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నదని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల అమలు ఆడపడుచులకు 2,500 రూపాయల చెల్లింపు వృద్ధాప్య వితంతు పెన్షన్ల పెంపు పై ప్రభుత్వం నిశ్శబ్దంగా ఉన్నదని అన్నారు. కళ్యాణ లక్ష్మికి తులం బంగారం జాడలేదని ఆడపిల్లలకు విద్యార్థినిలకు స్కూటీలు ఇస్తామన్న మాటే రేవంత్ రెడ్డి మర్చిపోయాడని విమర్శించారు. రాష్ట్రంలో రైతులకు రైతుబంధు రైతు బీమా కనుమరుగయ్యే పరిస్థితి నెలకొన్నదని రైతులు పండించిన పంటకు కొనుగోలు చేసే దిక్కే లేకుండా పోయిందని తక్కలపల్లి తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. రెండున్నర రెండున్నర ఏళ్లుగా రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిపోయిందని అన్నారు. బిజెపి కాంగ్రెస్ పార్టీలు బడేబాయి చోటే బాయ్ అన్న రీతిలో లోపాయి కారి అవగాహనలకు తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ కొత్తగా జరిగిన అభివృద్ధి ఏమీ లేదని ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులది తలోదారిగా మారిందని విమర్శ చేశారు. కోట్ల రూపాయలతో మధిర నియోజకవర్గం అభివృద్ధి చేస్తున్నానని ప్రకటిస్తున్న డిప్యూటీ సీఎం తాను చేస్తున్న అభివృద్ధి పనులు ఈ ప్రాంత ప్రజలకు ఏ మేరకు ఉపయోగపడతాయో అనేది ప్రశ్నగా మారిందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పాలన పై ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తం అవుతుందని కేసీఆర్ తిరిగి అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని నాయకులు పేర్కొన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు నమోదు ప్రక్రియ సర్ పై క్షేత్రస్థాయిలో బూతులు ఏజెంట్లు అప్రమత్తతో అవగాహన కలిగి ఓటర్ల నమోదు ప్రక్రియను బి ఎల్ వో లు నిర్వహించేలా పనిచేయాలని సూచించారు. అలాగే పార్టీ విధివిధానాలకు అనుగుణంగా సమన్వయంతో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సభ్యత్వ నమోదు ప్రక్రియను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. సుదీర్ఘకాలం తర్వాత మధిర నియోజకవర్గ కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు వేదికపైకి రావడంతో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సమావేశం నియోజకవర్గ పరిధిలో పార్టీ శ్రేణుల్లో ఒక కొత్త జోష్ ను నింపేందుకు దోహదపడిందని చెప్పవచ్చు.

## విత్తన మేళా - రైతులకు ఆహ్వానం

**ఎర్రుపాలెం, జూన్ 22, ప్రభాతవార్త:**



ప్రభుత్వ నిర్ణయం మేరకు మంగళవారం నుండి ఎర్రుపాలెం మండలంలోని అన్నీ రైతు వేదికలలో విత్తన మేళా నిర్వహించబడనుంది. ఈ మేళాలో ప్రభుత్వం సూచించిన 7 సన్న రకాల వరి విత్తనాలు మరియు అపరాలలో మన మండలంలో అందుబాటులో వున్న అన్నీ విత్తనాలను ప్రైవేట్ డీలర్స్ మరియు సహకార సంఘాలు అందుబాటులో ఉంచుతాయి. రైతులు తమకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను ఒకే చోట కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించబడింది. అదే విధంగా నానో యూరియా మరియు నానో దీతిశి కూడా అందుబాటులో ఉంటాయి. కావున రైతులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విత్తన మేళాలో పాల్గొని తమకు కావలసిన విత్తనాలను కొనుగోలు చేసుకోవలసిందిగా కోరడమైనది.

## అవినీతి వార్తలుపై స్పందించిన సర్పంచులు

- చర్చలకు సిద్ధమంటున్న సర్పంచులు
- కథనాలు ఖండిస్తూ అధికారులకు ఫిర్యాదు

**పినపాక, ప్రభాతవార్త, జూన్ 22:**

మండల పరిధిలోని పలు గ్రామపంచాయతీలలో గత కొద్దిరోజుల నుంచి అవినీతి జరిగిందంటూ వస్తున్న కథనాలకు పలువురు సర్పంచులు, ఉపసర్పంచులు స్పందించారు. ఈ సందర్భంగా సోమవారం ఏడుళ్ల బయ్యారం ఎక్స్ రోడ్ లో గల జివిఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో సర్పంచ్ లు మాట్లాడుతూ తమ గ్రామ పంచాయతీలలో అవినీతి జరిగిందంటూ పంచాయతీ సర్పంచులు, గుత్తేదారులతో, అధికారులతో, మాజీ ప్రజాప్రతినిధులతో పొత్తు పెట్టుకుని ప్రజాధనం దుర్వినియోగం చేశారని వస్తున్న కథనాలను తాము ఖండిస్తున్నట్లు తెలిపారు. ఎవరో చేసిన ఆరోపణలను నమ్మి తమపై నిరాధారణ వార్తలను ప్రచురించడం పాత్రికేయ మిత్రులకు తగదని అన్నారు. పంచాయతీలో జరుగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతి ఖర్చు జమలను స్థానిక పాలక మండల సమావేశంలో చర్చించి తీర్మానం తర్వాతనే ఖర్చు చేయడం జమ చేయడం జరిగిందని దానికి తగిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని ఎటువంటి అవినీతి ఆరోపణలు ఉన్న చర్చకు తాము సిద్ధమని వారు తెలిపారు. కొంతమంది వ్యక్తులు చేయని పనులకు సరైన నివేదికలు లేకుండా పంచాయతీలో బిల్లులు చెల్లించడానికి ఒత్తిడి చేయడం సబబు కాదని అన్నారు. నిజంగా పని చేసి ఉండి సరైన పత్రాలు ఇస్తే నిబంధనల మేరకు బిల్లులు చెల్లించడానికి తమకు ఎటువంటి అభ్యంతరం లేదని అన్నారు. లేనిపోని ఆధారాలతో తమను బదలాం చేసే ప్రయత్నం ఎవరు చేసిన వదిలిపెట్టబోమని హెచ్చరిస్తూ ఇట్టి విషయమై స్థానిక ఇ బయ్యారం పోలీస్ స్టేషన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పంచాయతీల అభివృద్ధికి పాలకమండలిలో ఉన్న తాము కృషి చేస్తామని, ఎటువంటి అవినీతికి తావు లేకుండా ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తున్నామని వారు అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లు పూనెం ఉమామహేశ్వరి, ఈసం భవతి, మద్దెల సమయ్య, తోలేం స్వప్న, మట్టా బాబురావు, పతినేని శివశంకర్, గోగ్గల సుహాసిని, సుతరి సింధుజా, వెంకటేష్, నాగకుమారి, ఉపసర్పంచ్ లు దాట్ల రాజేష్, అచ్చ నవీన్, రామ్మోహన్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుండి రైతు వేదికల్లో విత్తన మేళా

- రైతులు నాణ్యమైన విత్తనాలను కొనుగోలు

చేసుకునే అవకాశం

**మధిర జూన్ 22 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని అన్ని రైతు వేదికల్లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విత్తనమేలాను నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ శాఖ తెలిపింది. మంగళవారం నుండిమండలంలోని అన్నీ రైతు వేదికలలో నిర్వహించనున్న. ఈ మేళాలో ప్రభుత్వం సూచించిన 7 సన్న రకాల వరి విత్తనాలు, అపరాలలో మన మండలంలో అందుబాటులో వున్న అన్నీ విత్తనాలను ప్రైవేట్ డీలర్స్ సహకార సంఘాలు అందుబాటులో ఉంచనున్నాయి. రైతులు తమకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను ఒకే చోట కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించబడింది. ఇదే క్రమంలో నానో యూరియా నానో డి ఏ పి కూడా




రైతు వేదికల వద్ద అందుబాటులో ఉంచేలా ఏర్పాటు చేసినట్లు వ్యవసాయ శాఖ పేర్కొంది..మండల పరిధిలోని రైతులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విత్తన మేళాలో పాల్గొని తమకు కావలసిన విత్తనాలను కొనుగోలు చేసుకోవలసిందిగా వ్యవసాయ శాఖ కోరింది.

## పంటల బీమా పథకాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలి

- రెండు లక్షల రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేయాలి
- నకిలీ విత్తనాల విక్రయాలపై కఠినంగా వ్యవహరించాలి..
- ధర్నాలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవి బాబు డిమాండ్

**మధిర జూన్ 22 ప్రభాతవార్త:** ప్రకృతి వైపరీత్యాలతో రైతులకు పంట నష్టం జరిగి తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతున్నారు. రైతులను ఆదుకునేందుకు పంటల బీమా పథకాన్ని ఏర్పాటు చేసి తక్షణమే అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రైతు సంఘం నాయకులు బెజవాడ రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాడు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మధిర మండల సమితి ఆధ్వర్యంలో మధిర తాసిల్దార్ కార్యాలయం ముందు జరిగిన ధర్నాలో ఆయన పాల్గొని ప్రసంగించారు. అనంతరం నాయబ్ తాసిల్దార్ కి వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీజిల్, పెట్రోల్, ఎరువులు ధరలు పెంచి రైతులు ప్రజలపై తీవ్రమైన భారం మోపిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు రైతులు, ప్రజలు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. రెండు లక్షల పైనున్న పంట రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాఫీ మాట మర్చిపోయి ప్రచార పథకాలతో కాలం గడిపేస్తున్నారని వారు ఆరోపించారు. తక్షణమే రెండు లక్షల పైనున్న పంట రుణాలను మాఫీ చేసి రైతు భరోసా, పంట పెట్టుబడి సహాయం మొత్తం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నకిలీ విత్తనాల వ్యాపారస్తులను కఠినంగా శిక్షించి నాణ్యమైన విత్తనాలు ఎరువులు రైతులకు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం ఖమ్మం జిల్లా నాయకులు యం ఏ రహీం, రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు పంగా శేషగిరి, నాయకులు ఊట్ల కొండలరావు, పెరుమాళ్ళపల్లి ప్రకాశరావు, రామానుజం, శ్రీను, కృష్ణ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.






చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా అందరం కలిసికట్టుగా పోరాడాలి

## - "యాంటీ డ్రగ్ అవేర్నెస్" పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ



**కొత్తగూడెం క్రైమ్, జూన్ 22 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం నాడు "యాంటీ డ్రగ్ అవేర్నెస్" పోస్టర్లను జిల్లా ఎస్పి రోహిత్ రాజు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లకు పోస్టర్లు, బ్యానర్లు, యాంటీ డ్రగ్స్ సోల్జర్ సెల్ఫీ పాయింట్లు పంపిణీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. జూన్ 22 నుంచి 26 వరకు జిల్లాలోని పోలీస్ స్టేషన్ పరిధిలో గల పాఠశాలలు, కళాశాలలో, పట్టణాల్లో, గ్రామాలలో మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్పరిణామాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలను నిర్వహించి అవగాహన కల్పించాలని ఆదేశాలు జారీ చేశారు. సమాజంలో మార్పు వచ్చినప్పుడే డ్రగ్స్ లేని సమాజాన్ని నిర్మించగలమని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన కదలికలను గమనిస్తూ ఉండాలని సూచనలు చేశారు. గంజాయి అక్రమ రవాణా చేసిన వినియోగించిన అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్యులు, సిబ్బంది సమయపాలన ఖచ్చితంగా పాటించాలి...

## - వైద్యాధికారుల హాజరుపై కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్



**కొత్తగూడెం, జూన్ 22 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా వ్యాప్తంగా వైద్యాధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది విధి నిర్వహణ, ప్రధాన కార్యాలయ హాజరు, సేవల అందజేతపై జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... అన్ని వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది విధిగా ప్రధాన కార్యాలయంలో అందుబాటులో ఉండాలని, విధి సమయాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు ఎటువంటి అంతరాయం లేకుండా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇటీవల జరిగిన మాతృ మరణ ఘటనల నేపథ్యంలో ప్రతి వైద్యాధికారి మరింత బాధ్యతతో పనిచేయాలని, గర్భిణీల పర్యవేక్షణ, అత్యవసర వైద్య సేవలు, రెఫరల్ వ్యవస్థను బలోపేతం చేయాలని తెలిపారు. అనుమతి లేకుండా విధులకు గైర్హాజరయ్యే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓ కు ఆదేశించారు. సమయపాలన పాటించని వైద్యాధికారులపై కఠినమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది అందరు కలెక్టర్ ఆదేశాలను కచ్చితంగా పాటించాలని, జిల్లాలో అన్ని ఆరోగ్య సంస్థల్లో హాజరు, సేవల నాణ్యతను నిరంతరం పర్యవేక్షి స్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ తుకారాం రాథోడ్, జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి...

## - గ్రీవెన్స్‌లో విజ్ఞప్తులు స్వీయకరించిన కలెక్టర్ అంకిత్



**కొత్తగూడెం, జూన్ 22 ప్రభాతవార్త:** ప్రజల సమస్యల పరిష్కారంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ వినతులకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యచందన తో కలిసి వినతులు, ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజలు ఎదుర్కొంటున్న వ్యక్తిగత, సామూహిక సమస్యలను శ్రద్ధగా విని, ప్రతి వినతిపత్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజావాణిలో అందిన ప్రతి వినతిని బాధ్యతాయుతంగా పరిగణించి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. శాఖల మధ్య సమన్వయం ద్వారా సమస్యల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. వెంటనే పరిష్కరించగల అంశాలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని, మిగిలిన సమస్యలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం లేదా జాప్యం చోటుచేసుకోకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ప్రతి సమస్య వెనుక ఉన్న మూల కారణాలను గుర్తించి శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని, ప్రజా సేవలో పారదర్శకత, జవాబుదారీతనం అత్యంత అవసరమని కలెక్టర్ అన్నారు . ప్రజలు తమ వినతులతో పాటు అవసరమైన ఆధార పత్రాలను సమర్పిస్తే సమస్యల పరిష్కారం మరింత వేగవంతమవుతుందని తెలిపారు. ప్రజావాణిలో అందిన పలు వినతులను పరిశీలించిన కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు తగు చర్యల నిమిత్తం ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ ట్రేడ్ యూనియన్ శిక్షణ తరగతులు విజయవంతం





**రుద్రంపూర్, జూన్ 22 ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో గౌతంపూర్ కమ్యూనిటీ హాల్‌లో సోమవారం నిర్వహించిన ట్రేడ్ యూనియన్ శిక్షణ తరగతులు ఘనంగా జరిగాయి, కొత్తగూడెం ఏరియా పరిధిలోని కార్యవర్గ సభ్యులు, పిట్ కార్యదర్శులు, ఆఫీస్ బేరర్లు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్,సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. షబీర్ పాషా హాజరై కార్మిక ఉద్యమం ఎదుర్కొంటున్న సవాళ్లు,ట్రేడ్ యూనియన్ల బాధ్యతలు, కార్మిక హక్కుల పరిరక్షణ అంశాలపై ప్రసంగించారు. శిక్షణ తరగతుల్లో రాష్ట్ర ఏఐటీయూసీ నాయకులు సింగు నర్సింహారావు చారిత్రక భౌతికవాదం,అంశంపై సమగ్రంగా వివరించారు, అనంతరం వి.మల్లికార్జునరావు లేబర్ కోడ్స్ పై అవగాహన, కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ వల్ల కార్మికులపై పడే ప్రభావాన్ని వివరించారు, మధ్యాహ్నం జరిగిన సమావేశంలో సాంబశివరావు వర్తమాన పరిస్థితుల్లో కమ్యూనిస్టుల పాత్ర,అనే అంశంపై మాట్లాడారు. ప్రస్తుత రాజకీయ, సామాజిక, ఆర్థిక పరిస్థితుల్లో కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాల్సిన అవసరముందని ఆయన చెప్పారు, అనంతరం ఎస్.కె.షబీర్ పాషా కులం– వర్గం –వర్గపోరాటాలు – సామాజిక న్యాయం, అంశంపై ప్రసంగిస్తూ సామాజిక న్యాయం సాధనలో వామపక్ష ఉద్యమాల పాత్రను వివరించారు, కొరిమి రాజ్ కుమార్ ప్రసంగిస్తూ.. ప్రస్తుత పరిస్థితుల్లో కార్మిక వర్గం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని, ఉద్యోగ భద్రత, వేతనాలు, సంక్షేమ సౌకర్యాలు, కార్మిక చట్టాల అమలు వంటి అంశాలపై నిరంతర అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికుల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురావడం, అవసరమైతే పోరాటాలు నిర్వహించడం ట్రేడ్ యూనియన్ల ప్రధాన బాధ్యత అని వివరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రచార కార్యదర్శి వీరస్వామి,కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి, సత్తుపల్లి కార్యదర్శి సముద్రాల సుధాకర్, వైస్ ప్రెసిడెంట్ క్రిస్టోఫర్,సహాయ కార్యదర్శి గట్టయ్య,సూర్య ప్రకాష్, ఆఫీస్ బ్యారర్స్ నందబోయిన శ్రీనివాస్, ఎస్ నాగేశ్వరరావు, హుమాయూన్, హీరాలాల్,గుమ్మడి వీరయ్య,పిట్ కార్యదర్శులు భూక్యా రమేష్, ఏం ఆర్ కె ప్రసాద్,మధుకృష్ణ, కమల్, కిషోర్, చారి, భీమయ్య, అప్పారావు, బండారి మల్లయ్య ,మండల రాజేశ్వరరావు, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు రూ.1.50 కోట్ల వరకు ప్రమాద బీమా..

## - సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో సింగరేణి సంస్థ ఒప్పందం




**కొత్తగూడెం, జూన్ 22 ప్రభాతవార్త:** సింగరేణి సంస్థ కార్మిక సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ఇన్సూరెన్స్ పథకానికి సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో సోమవారం కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయంలో ఒక ఒప్పందం కుదుర్చుకుంది. దీని ప్రకారం సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో శాలరీ ఎకౌంటు కలిగి ఉన్న సింగరేణి ఉద్యోగులకు కోటి నుండి కోటి యాభై లక్షల వరకు ప్రమాద బీమా సొమ్మును చెల్లించడం జరుగుతుంది. సింగరేణి యజమాన్యం ప్రత్యేక చొరవతో సహజ మరణానికి కూడా 10 లక్షల నుండి 20 లక్షల వరకు భీమా సదుపాయం కల్పించారు. సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ ఎండి డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి ఆదేశాల మేరకు డైరెక్టర్ పర్సనల్, ఫైనాన్స్ గౌతమ్ పోట్రు ప్రత్యేక చొరవ ఫలితంగా సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారితో ఈ కొత్త ఒప్పందం జరిగినది. అంతేకాకుండా శాలరీ అకౌంట్ కలిగి ఉన్న ఉద్యోగులకు మరికొన్ని మంచి రాయితీలను ఈ ఒప్పందంలో పొందుపరిచారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్(పర్సనల్) మాట్లాడుతూ... సింగరేణి సంస్థలో పని చేసే ఉద్యోగులు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో ఖాతాలు కలిగిఉండి, తమ ఖాతాలను శాలరీ ఎకౌంటుగా మార్చుకున్న వారికి ప్రమాద బీమా పథకంతో పాటు మరికొన్ని మంచి రాయితీలు అమల్లోకి వస్తాయన్నారు. ఉద్యోగులందరూ చిరకాలం ఆయురారోగ్యాలతో తమ ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ సుఖసంతోషాలతో ఉండాలి అనేదే కంపెనీ ఉద్దేశమని అయితే అనుకోని ఘటనలు జరిగినప్పుడు వారి కుటుంబాలకు ఆర్థిక భరోసాగా నిలవడం కోసం ఇటువంటి బీమా పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం జనరల్ మేనేజర్ (పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ శ్రీ జి.వి.కిరణ్ కుమార్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ జోన్ డిప్యూటీ జోనల్ హెడ్ ఏ.వి.రమణ మూర్తి లు ఈ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ కార్యక్రమం లో జిఎం(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, జిఎం(పర్సనల్) ఐఆర్ పిఎం కవితా నాయుడు, జిఎం(పర్సనల్) ఈఈ ఆర్‌సి ఏజీఎం మురళీధర్ రావు, జిఎం(ఎఫ్ ఏ) ఎన్.చక్రవర్తి, డిజిఎం(పర్సనల్) లు కేసా నారాయణ రావు, ముకుంద సత్యనారాయణ, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వరంగల్ రీజియన్ హెడ్ శ్రీ ఐ.రాజ్ కుమార్, చీఫ్ మేనేజర్ లు అబ్దుల్ ఖాదర్ షేక్, బి.నరేందర్ రెడ్డి, కొత్తగూడెం బ్రాంచ్ హెడ్ జి.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మూడు రోజులపాటు నీటి సరఫరా నిలిపివేత నోటీసు...

**కొత్తగూడెం, జూన్ 22 ప్రభాతవార్త:** జిల్లాలోని కుమ్మరిగూడెం వద్ద గల ఇంటేక్ వెల్ వద్ద రా వాటర్ పంపింగ్ మెయిన్ లీకేజీ మరమ్మతు పనుల నిమిత్తం మూడు రోజులు నీటి సరఫరా నిలిపివేయబడుతుందని కొత్తగూడెం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 23 మంగళవారం నుంచి గురువారం వరకు పినపాక, అశ్వరావుపేట, ఇల్లందు, కొత్తగూడెం నియోజకవర్గాలతో పాటు కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్, ఇల్లందు, అశ్వరావుపేట మున్సిపాలిటీలలో నీటి సరఫరా ఉండదు. పనులు పూర్తయిన వెంటనే గురువారం నాటికి నీటి సరఫరా పునరుద్ధరించబడుతుందని చెప్పారు. నీటి సరఫరా నిలిపివేత సమయంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా సంబంధిత గ్రామ పంచాయతీలు, స్థానిక అధికారులు స్థానిక వనరుల ద్వారా నీటిని సరఫరా చేయుటకు (బోర్లు, చేతిపంపులు, ట్యాంకర్లు మొదలగునవి) తగిన ఏర్పాట్లు చేయవలసిందిగా కోరారు.

# డ్రగ్స్‌ను విద్యార్థులు రూపుమాపాలి

## - స్టెమ్‌స్పార్క్ అవగాహన కార్యక్రమంలో ఏసీపి

### రమణమూర్తి పిలుపు



**ఖమ్మం విద్యా విభాగం జూన్ 22, ప్రభాతవార్త:** డ్రగ్స్ ను విద్యార్థులు సమూలంగా రూపుమాపాలని, డ్రగ్స్ రహిత సమాజంగా నిర్మించాలని ఖమ్మం ఏసిపి.యస్వి రమణమూర్తి పిలుపునిచ్చారు. ఖమ్మం అర్బన్ సి.ఐ.ఆర్.భానుప్రకాష్ అధ్యక్షతన స్టెమ్‌స్పార్క్ డ్రగ్స్ రహిత కమిటి ఖమ్మం నగరంలోని శ్రీనగర్‌కాలనీలో గల స్టెమ్‌స్పార్క్ జూనియర్ కాలేజ్‌లో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం ను పురస్కరించుకుని డ్రగ్స్ వాడకం అక్రమ రవాణా వల్ల సమాజానికి కలిగే తీవ్ర నష్టాలపై విద్యార్థులలో అవగాహన కల్పించారు, డ్రగ్స్ రహిత ప్రపంచాన్ని నిర్మించడంలో భాగంగా "డ్రగ్స్ రహిత తెలంగాణ మన అందరి ధ్యేయం ఉండాలి అన్నారు. ఖమ్మం ఏసిపి.యస్వి రమణమూర్తి, ఖమ్మం అర్బన్ సి.ఐ.ఆర్.భాను ప్రకాష్ స్టెమ్‌స్పార్క్ జూనియర్ కాలేజ్ డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు పాల్గొని విద్యార్థులను చైతన్య పరిచారు. ఈ సందర్భంగా ఖమ్మం ఏసిపి.యస్వి రమణమూర్తి మాట్లాడుతూ.. డ్రగ్స్ మహమ్మారి ఈనాటి యువతను విద్యార్థులను పట్టిపీడిస్తుందని దేశ వ్యాప్తంగా లక్షల మంది తమ భవిష్యత్తును, ప్రాణాలను కోల్పోతున్నారు. యువత మానసిక ఒత్తిడితో తాత్కాలిక ఉపశమనం కోసం, స్నేహితుల ఒత్తిడి, కొత్తగా ఏదో ప్రయత్నించాలన్న తపనతో ఈ చెడు వ్యసనానికి బానిసలవుతున్నారని,దీని వల్ల ఆరోగ్య సమస్యలు, ఆలోచనా శక్తి తగ్గిపోవడం, నిరాశ కలిగి మత్తు కోసం డబ్బులు లేక దొంగతనాలు, దోపిడీలు, హత్యలు వంటి వాటికి పాల్పడి సమాజాన్ని చిన్నాభిన్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ నివారించడానికి ప్రభుత్వం ఈగల్ ఫోర్స్ తెలంగాణ వంటి ప్రతిష్టాత్మక కార్యక్రమాలతో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సహకారంతో పాఠశాల, కళాశాలల్లో డ్రగ్స్ రహిత సమాజం కోసం అవగాహన సదస్సులు, కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టెమ్‌స్పార్క్ జూనియర్ కాలేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు మేళా, ముఖ్యమంత్రి సభను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్
- సభ కోసం 25 ఎకరాల సమావేశ స్థలం, పార్కింగ్, స్టాల్స్ ఏర్పాట్లు
- జూన్ 28, 29 తేదీల్లో రైతు మేళా, జూన్ 30న ముఖ్యమంత్రి కార్యక్రమం
- వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతుల సమీకరణకు ప్రత్యేక కార్యాచరణ
- ప్రతి 250 మందికి ఒక బాధ్యుడితో త్రాగునీటి పంపిణీ ప్రణాళిక అమలు చేయాలి
- అన్ని ఖర్చులు నిబంధనల ప్రకారమే నిర్వహించాలి
- ప్రతి వ్యయం ఆడిట్‌కు లోబడి ఉంటుంది
- డ్యూటీ పాసులు, వాహన పాసుల తుది జాబితాను 48 గంటల ముందే పోలీసులకు అందించాలి




**ఖమ్మం, జూన్ 22, ప్రభాతవార్త :** జూన్ 28, 29 తేదీలలో నిర్వహించే రైతు మేళా, జూన్ 30న మధిర నియోజకవర్గం చింతకాని మండలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పాల్గొనే సభను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.పోలీస్ కమీషనర్ సునీల్ దత్‌తో కలిసి కలెక్టర్, చింతకాని మండలంలోని సభా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఐడీఓసీ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కార్యక్రమం కోసం భారీ స్థాయిలో సిబ్బందిని వినియోగించాల్సి ఉంటుందని తెలిపారు. అదనపు కలెక్టర్, చింతకాని తహసీల్దార్‌లు సభా స్థలాన్ని పూర్తిస్థాయిలో క్లియర్ చేసి సిద్ధం చేయాలని ఆదేశించారు. సభ నిర్వహణ కోసం మొత్తం 25 ఎకరాల స్థలాన్ని సిద్ధం చేయాలని, అందులో 20 ఎకరాలను బహిరంగ సభకు, 5 ఎకరాలను ప్రదర్శన స్టాల్స్ కోసం కేటాయించాలని సూచించారు. అదనంగా వాహనాల పార్కింగ్ కోసం స్థలాన్ని గుర్తించి ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు.జూన్ 28, 29 తేదీలలో రైతు మేళా, జూన్ 30న ముఖ్యమంత్రి కార్యక్రమం నిర్వహించనున్నందున అందుకు అనుగుణంగా సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. సుమారు 150 స్టాల్స్ ఏర్పాటు చేయాలని, రైతులతో చర్చించి వాటి స్థలాన్ని ఖరారు చేయాలని తెలిపారు. వేదికను ఏర్పాటు చేసి సమావేశ లేఅవుట్ రూపొందించాలని ఆదేశించారు.సభా ప్రాంగణం, పార్కింగ్ ప్రాంతాలకు సంబంధించి ప్రత్యేక రూట్ మ్యాప్‌లు సిద్ధం చేయాలని, రెండు ప్రాంతాలకు వేర్వేరుగా ట్రాఫిక్ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ముఖ్యమంత్రి కార్యక్రమం రోజు సరైన పార్కింగ్, కార్యక్రమ అనంతరం సక్రమంగా తిరిగి పంపించడం వరకు లైజన్ అధికారులు బాధ్యత వహించాలని తెలిపారు. మూడు రోజుల కార్యక్రమాలకు ఆహారం, త్రాగునీటి ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని ఆదేశించారు. స్టాల్ సిబ్బంది, శిక్షణ సిబ్బంది, విధుల్లో ఉండే ఉద్యోగులకు ప్రత్యేక ఆహార కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి కార్యక్రమం రోజున బస్సుల సమయాలను దృష్టిలో ఉంచుకుని కార్యక్రమం ప్రారంభం, ముగింపు సమయంలో నాణ్యమైన ప్యాకెట్ భోజనం అందించాలని తెలిపారు.ఆర్ అండ్ బి శాఖ భూమి లెవెలింగ్, అవసరమైన బ్యారికేడింగ్ పనులు చేపట్టాలని సూచించారు. ముఖ్యమంత్రి కార్యాలయంతో సమన్వయం చేసుకొని ఈవెంట్ మేనేజ్‌మెంట్ బృందాన్ని ఖరారు చేయాలని, ఎల్ఈడీ స్క్రీన్లు, సౌండ్ సిస్టమ్‌లు ఎలాంటి లోపాలు లేకుండా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. త్రాగునీరు అందుబాటులో ఉంచాలని, సభా ప్రాంగణంలో ప్రతి 250 మందికి ఒక బాధ్యుడిని నియమించి నీటి పంపిణీ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. స్టాల్స్, ప్రదర్శన ప్రాంతాల వద్ద కూడా త్రాగునీటి సదుపాయాలు కల్పించాలని తెలిపారు.ప్రతి వ్యయాన్ని నిబంధనల ప్రకారం నిర్వహించాలని, అన్ని ఖర్చులు ఆడిట్‌కు లోబడి ఉంటాయని పేర్కొన్నారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, కార్యక్రమం ముగిసిన అనంతరం ప్రైవేట్ స్థలాలను పూర్తిగా శుభ్రపరిచి యథాతథ స్థితిలో తిరిగి అప్పగించాలని ఆదేశించారు. వేదిక నిర్వహణకు ఆర్డీవోను ఇన్‌చార్జిగా నియమించి పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. వ్యవసాయ శాఖ ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వాన పత్రాలు పంపించాలని, డీఆర్ఓ జిల్లా స్థాయి ప్రోటోకాల్ ఏర్పాట్లు పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు.అగ్నిమాపక శాఖ అన్ని భద్రతా అంశాలను పరిశీలించాలని, సమాచార పౌర సంబంధాల శాఖ ఆడియో, వీడియో ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని సూచించారు. వేదికపై అతిథులకు అల్పాహారం, భోజన ఏర్పాట్ల కోసం ప్రత్యేక ప్రోటోకాల్ బృందాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు.అవసరమైన డ్యూటీ పాసులు, వాహన పాసులు సిద్ధం చేసి, ఏ పాస్‌కు ఎక్కడి వరకు ప్రవేశం ఉంటుందో స్పష్టంగా పేర్కొనాలని ఆదేశించారు. అవసరానికి 10 శాతం అదనపు పాసులు ముద్రించి సిద్ధంగా ఉంచాలని, కార్యక్రమానికి 48 గంటల ముందు తుది జాబితాను ఖరారు చేసి పోలీసు శాఖకు అందించాలని సూచించారు.విద్యుత్ శాఖ ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని, అవసరమైన బ్యాకప్ ఏర్పాట్లు కల్పించాలని ఆదేశించారు. జిల్లా స్థాయి అన్ని శాఖల అధికారులు తమ సిబ్బందిని పూర్తి స్థాయిలో ఈ కార్యక్రమానికి వినియోగించాలని కలెక్టర్ ఆదేశించారు.నగర పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ.. గుర్తించిన స్థలాన్ని పూర్తి స్థాయిలో లెవెలింగ్ చేయాలని, పార్కింగ్ ప్రాంతాలకు ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను పకడ్బందీగా రూపొందించాలని సూచించారు.ముఖ్యమంత్రి హెలికాప్టర్‌తో పాటు మంత్రులు కూడా హెలికాప్టర్ల ద్వారా వచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని రెండు వేర్వేరు హెలిప్యాడ్ ప్రదేశాలను గుర్తించాలని, నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా హెలిప్యాడ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. సభా ప్రాంగణానికి వెళ్లే అన్ని రహదారులను పరిశీలించి అవసరమైన మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. అవసరమైన చోట్ల విద్యుత్ స్తంభాల తొలగింపు, చెట్ల తొలగింపు పనులు వెంటనే చేపట్టాలని ఆదేశించారు. వేదిక సిబ్బంది, బ్యాక్ స్టేజ్ సిబ్బంది విధుల జాబితాలను ప్రత్యేకంగా సిద్ధం చేసి ముందుగానే పోలీసు శాఖకు అందించాలని కమీషనర్ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్‌లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, డిఎఫ్ఓ అనూజ్ అగర్వాల్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# సీఎం చింతకాని సభ చారిత్రాత్మకంగా చేయాలి

- సీఎం సభను విజయవంతం చేసేందుకు సమన్వయంతో పనిచేయాలి...
- సీఎం రేవంత్ రెడ్డి పాల్గొనే సభ ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో పరిశీలన...
- సభా వేదిక, హెలిప్యాడ్, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లకు అనువైన స్థలాలను పరిశీలించిన భట్టి....



**చింతకాని ప్రభాతవార్త జూన్ 22:** మండలంలో జూన్ 30న నిర్వహించనున్న సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్న నేపథ్యంలో సభ ఏర్పాట్లను సోమవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీసు కమిషనర్ సునీల్ దత్, వివిధ శాఖల అధికారులతో కలిసి సభా ప్రాంగణం, హెలిప్యాడ్, వాహన పార్కింగ్ ప్రాంతాలు, ప్రజల రాకపోకలకు అనువైన మార్గాలు, భద్రతా ఏర్పాట్లకు సంబంధించిన ప్రాంతాలను సందర్శించి సమగ్రంగా పరిశీలించారు. అనంతరం జగన్నాథపురం ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రైతులకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలను మరింత చేరువ చేసే లక్ష్యంతో నిర్వహిస్తున్న సభను విజయవంతం చేయడం ప్రతి శాఖ బాధ్యత అన్నారు. సభకు భారీ సంఖ్యలో రైతులు, ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున అన్ని ఏర్పాట్లను ముందస్తుగా ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.సభా వేదిక నిర్మాణం, హెలిప్యాడ్ ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, ప్రజల కూర్చునే ఏర్పాట్లు, ప్రవేశ నిష్క్రమణ మార్గాలు, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ప్రోటోకాల్ ఏర్పాట్లు నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే సభకు హాజరయ్యే రైతులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీటి సౌకర్యం, నిరంతర విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, తాత్కాలిక మరుగుదొడ్లు, వైద్య శిబిరాలు, అంబులెన్స్ సేవలు, అగ్నిమాపక ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, భద్రతా బందోబస్తు వంటి అంశాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు పోలీసు శాఖతో సమన్వయం చేసుకొని సభా ప్రాంగణం వద్ద ప్రధాన రహదారులపై ట్రాఫిక్ నిర్వహణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని, ప్రజల రాకపోకలు సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు భద్రతా పరంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమగ్ర బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ఎండి వరుణ్ రెడ్డి, రవాణా శాఖ కమిషనర్ డా. కె. ఇలంబర్తి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, సుడా చైర్మన్ పువ్వాల్ల దుర్గాప్రసాద్, తాసిల్దార్ బాబ్జి ప్రసాద్ ఎంపీడీవో చుంచు శ్రీనివాసరావు మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరావు, అపార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు, ఖమ్మం ఏఎంసి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్ , మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి, జగన్నాథపురం సర్పంచ్ తాలూరి స్వప్న నాయకులు కూరపాటి కిషోర్, కొప్పుల గోవిందరావు,నాగార్జున హరీశ్ ఆయా గ్రామాల నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి గనుల వేలం కేంద్ర ప్రభుత్వ కుట్ర

- మణుగూరు ఏరియా పీకేఓసీ-2 డిప్ సైడ్ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలి
- రాజకీయ జోక్యంతోనే 140 ఏళ్ల చరిత్ర గల సంస్థకు ఇబ్బందులు
- "సేవ్ మణుగూరు " రెండు రోజుల నిరాహార దీక్షలను ప్రారంభించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 22:





కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎంఎండీఆర్ చట్టం ద్వారా దేశంలోని బొగ్గు గనులన్నింటినీ వేలం వేసి కార్పొరేట్, ప్రైవేట్ శక్తులకు కట్టబెట్టే పెద్ద కుట్ర జరుగుతోందని కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు అన్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో సోమవారం "సేవ్ మణుగూర్ు పోరాటంలో భాగంగా.. పీకే ఓసి2 డిప్ సైడ్ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలని, మణుగూరు ఓసిపి మూసివేయక ముందే ఎక్స్టెన్షన్ అనుమతులు తేవాలని డిమాండ్ చేస్తూ స్థానిక అంబేద్కర్ సెంటర్ లో చేపట్టిన రెండు రోజుల నిరాహార దీక్షల నిరసన కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు దీక్షా శిబిరాన్ని ఆయన ఏఐటియుసి జనరల్ సెక్రటరీ కె. రాజ్ కుమార్, అడిషనల్ జనరల్ సెక్రటరీ మిర్యాల రంగయ్యలతో కలిసి ప్రారంభించారు. అనంతరం కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ గతంలో రాష్ట్రంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంఎండీఆర్ చట్టానికి మద్దతు తెలపడం వల్లే నేడు తెలంగాణలోని బొగ్గు బ్లాకులు వేలానికి వచ్చాయని గుర్తు చేశారు. రాష్ట్రంలోని బొగ్గు బ్లాకులన్నింటినీ సింగరేణికే అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. మణుగూరు భవిష్యత్తు, ఈ ప్రాంత కార్మికుల మనుగడ పీకే ఓసి2 డిప్ సైడ్ బ్లాక్ కేటాయింపు, మణుగూరు ఓసీ ఎక్స్టెన్షన్ అనుమతుల పైనే ఆధారపడి ఉన్నాయన్నారు. లేనిపక్షంలో వేలాది మంది సింగరేణి, కాంట్రాక్ట్ కార్మికులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. మణుగూరు చుట్టుపక్కల ఉన్న బీటీపీఎస్, హెవీ వాటర్ ప్లాంట్, భద్రాచలం పేపర్‌బోర్డ్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలన్నీ సింగరేణి బొగ్గు ఆధారంగానే ఏర్పడ్డాయని, గనుల కేటాయింపు జరగకపోతే ఈ ప్రాంత వఅభివృద్ధి ప్రశ్నార్థకమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. 140 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర గల సింగరేణి సంస్థ రాజకీయ జోక్యం వల్ల, రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సి న రూ. 56,000 కోట్ల బకాయిలు చెల్లించకపోవడం వల్లే నేడు ఇబ్బందులు ఎదుర్కొంటోందని విమర్శించారు. సింగరేణిని రాజకీయాల కోసం వాడుకోవడం తగదని గత బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్, బీజేపీలపై మండిపడ్డారు. సింగరేణి రక్షణకు, మణుగూరు ఉనికి కాపాడటానికి సిపిఐ, ఏఐటియుసి కట్టుబడి ఉన్నాయని, అన్ని పార్టీలు, యూనియన్లను కలుపుకొని పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ దీక్షా శిబిరానికి మణుగూరు మెడికల్ షాప్ అసోసియేషన్, తెలుగుదేశం పార్టీ, టీయూసీఐ నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పినపాక నియోజకవర్గ ఇంచార్జ్ సరెడ్డి పుల్లారెడ్డి, మణుగూరు ఏరియా బ్రాంచ్ సెక్రటరీ వై. రాంగోపాల్, మహిళా రాష్ట్ర నాయకురాలు మున్నా లక్షీ  ్మకుమారి, సిపిఐ టౌన్ సెక్రటరీ దుగ్యాల సుధాకర్, మండల కార్యదర్శి జక్కుల రాజబాబు, ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి పెద్ద వెంకటేశ్వర్లు, ఎడారి రమేష్, కొత్తపల్లి సీతారాములు, మాజీ సర్పంచ్ బి.సతీష్, బి.సంపత్, తోట రమేష్, ఎస్వీ నాయుడు, వైస్ ప్రెసిడెంట్ మల్లెల రామనరసయ్య, అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి మేకల ఈశ్వరరావు, జాయింట్ సెక్రటరీ జి. పుల్లారావు, ఆఫీస్ బేరర్లు ఆవుల నాగరాజు, బి. సురేందర్ రావు, ఆధర్ల సురేందర్, పిట్ సెక్రటరీలు ఎస్. కుమార్ స్వామి, జి. శ్రీనివాసరావు, ఈసం శ్రీనివాస్, రత్నం శివ, బి. రవికుమార్, ఆంతోటి రవికుమార్, సాయి ప్రకాష్ చారి, సతీష్, మైన్స్ కమిటీ సభ్యులు, కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




## సింగరేణిలో బొగ్గు చోరీ అవాస్తవం

- అత్యంత సాంకేతిక పరిజ్ఞానంతో పకడ్బందీగా రవాణా
- పీకేఓసి2 డిప్ సైడ్ ప్రాజెక్ట్ వేలంలో సింగరేణికి వస్తుందనే ఆశాభావం
- వర్షాకాలంలో బొగ్గు ఉత్పత్తికి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలి
- మణుగూరు ఏరియాలో పర్యటించిన సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 22:




ఇటీవల కొన్ని మీడియా సంస్థల్లో సింగరేణి బొగ్గు చోరీకి గురైందంటూ వస్తున్న కథనాల్లో ఎలాంటి వాస్తవం లేదని, మణుగూరు ఏరియాతో పాటు సంస్థ మొత్తంలో బొగ్గు రవాణా వ్యవస్థ అత్యంత పకడ్బందీగా, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పనిచేస్తోందని సింగరేణి సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ అన్నారు. ఆయన సోమవారం ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి మణుగూరు ఏరియాలోని కేసిహెచ్ పీ, పికేఓసి2 గనులను సందర్శించి క్షేత్రస్థాయిలో బొగ్గు ఉత్పత్తి, రవాణా ప్రక్రియను పరిశీలించారు. అనంతరం జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గనుల్లో బొగ్గు ఉత్పత్తి అయిన క్షణం నుండి వినియోగదారుడి వద్దకు చేరే వరకు ప్రతి దశ డిజిటల్గా నమోదవుతుందని అన్నారు. మొత్తం రవాణాలో 85 శాతం రైల్వే మార్గం ద్వారా, 15 శాతం రోడ్డు మార్గం ద్వారా జరుగుతోందని, కేటాయింపులన్నీ ఎస్ఏపీ ఆధారిత సమగ్ర వ్యవస్థ ద్వారా ముందే రికార్డవుతాయన్నారు. ఖికోల్ నెట్ఖి శాప్ ఆన్లైన్ సాఫ్ట్వేర్ల ద్వారా ప్రతి టన్ను బొగ్గు కదలికలను నిరంతరం పర్యవేక్షి స్తున్నామని తెలిపారు. రోడ్డు మార్గంలో వెళ్లే ప్రతి లారీని ఎలక్ట్రానిక్ వెయిబ్రిడ్జీల వద్ద తూకం వేయడంతో పాటు, ఆర్ ఎఫ్ఐడీ బూమ్ బ్యారియర్లు, జీపీఎస్ వాహన ట్రాకింగ్, జియోఫెన్సి ంగ్ సాంకేతికత ద్వారా రియల్ టైమ్ లో ట్రాక్ చేస్తున్నామన్నారు. హోలోగ్రామ్ చలానాలు, ప్రత్యేక టాస్క్ ఫోర్స్ పర్యవేక్షణ కూడా ఉందన్నారు. రైల్వే వ్యాగన్ లోడింగ్, డిస్పాచ్ వివరాలు కూడా డిజిటల్ రికార్డ్ అవుతాయన్నారు. గనులు, సిహెచ్ పీ , రైల్వే సైడింగ్లు, వెయిబ్రిడ్జ్, స్టాక్ యార్డులు, ఎంట్రీఎగ్జిట్ పాయింట్ల వద్ద అధునాతన సీసీ కెమెరాల నిఘా ఉంటుందని, చెక్ పోస్టులు, సింగరేణి సెక్యూరిటీ, స్పెషల్ ఫ్లయింగ్ స్క్వాడ్లు 24 గంటలూ క్షేత్రస్థాయిలో గస్తీ తిరుగుతూ ఆకస్మిక తనిఖీలు చేస్తున్నాయని, ఇంత పకడ్బందీ వ్యవస్థలో చోరీకి ఆస్కారమే లేదన్నారు. మణుగూరు ఏరియా పీకేఓసి2 డిప్ సైడ్ ప్రాజెక్ట్ వేలంలో సింగరేణికి వస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. దీని ద్వారా మరో 1520 ఏళ్ల పాటు ఉత్పత్తికి వీలుంటుందని, మణుగూరు ఓసీ ఎక్స్టెన్షన్ భూసేకరణ జరుగుతోందని తెలిపారు. తొ లుత గనుల పరిశీలనలో డైరెక్టర్ మాట్లాడుతూ మణుగూరు ఏరియా 202627 ఆర్థిక సంవత్సర వార్షిక లక్ష ్యమైన 96.26 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించడానికి అధికారులు, కార్మికులు సమిష్టిగా కృషి చేయాలన్నారు. యంత్రాల పనిగంటలను పూర్తి స్థాయిలోవినియోగించుకోవాలని, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించి నాణ్యమైన బొగ్గు సరఫరా చేయాలని సూచించారు. వర్షాకాలంలో ఉత్పత్తికి ఆటంకం కలగకుండా గనుల్లో చేరే నీటిని బయటకు పంపడానికి అవసరమైన పంపులు, మోటార్లను సిద్ధం చేసుకోవాలని ముందస్తు రక్షణ చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఏరియా అధికారులు ఎస్వో టూ జీ ఎం డి. వెంకటమారావు ఏజీఎంలు ఎస్ రమేష్, సీహెచ్ సీతా రాంబాబు, ఏరియా ఇంజనీర్ శ్రీనివాస్ రావు, డీ జీ ఎం (సివిల్ )శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అశ్వాపురం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సిఐకి ఘనసన్మానం

అశ్వాపురం,ప్రభాతవార్త, జూన్ 22:



అశ్వాపురం పోలీస్ స్టేషన్ నందు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ ఎల్లయ్యను అశ్వాపురం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ప్రెస్ క్లబ్ సభ్యులు శాలువాతో సత్కరించి,పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అశ్వాపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వెలమ రాజేందర్ మాట్లాడుతూ,అశ్వాపురం మండలానికి నూతనంగా విచ్చేసిన సీఐ ఎల్లయ్యకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ,ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసు అధికారిగా మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.ఇప్పటివరకు అశ్వాపురం మండలంలో విధులు నిర్వహించిన పలువురు సీఐలు ప్రజల మన్ననలు పొందినట్లే,సీఐ ఎల్లయ్య కూడా తన సేవల ద్వారా ప్రత్యేక గుర్తింపు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.సీఐ ఎల్లయ్య మాట్లాడుతూ,అశ్వాపురం ప్రెస్ క్లబ్ సభ్యులు అందించిన ఆత్మీయ స్వాగతానికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల సహకారంతో మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని,చట్ట విరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు ములకలపల్లి గోపీనాథ్,పర్సబోయిన రాధ కృష్ణ,పాల లెనిన్ కుమార్, మేడవరపు సుధీర్,సింగం శ్రీధర్,కోటి,నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి కోసం ఎమ్మెల్యేకు వినతిపత్రం

ఆశ్వాపురం,ప్రభాతవార్త, జూన్ 22:



అశ్వాపురం మండలం మల్లెల మడుగు గ్రామపంచాయతీ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై గ్రామ సర్పంచ్ మచ్చా నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు.గ్రామంలో చేపట్టాల్సి న అభివృద్ధి పనులు,మౌలిక సదుపాయాల కల్పన, ప్రజలకు అవసరమైన సౌకర్యాల విస్తరణతో పాటు పెండింగ్‌లో ఉన్న పలు సమస్యలను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాభివృద్ధికి అవసరమైన నిధులను మంజూరు చేసి పనులను త్వరితగతిన చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల రవి, తూము రాఘవులు,బచ్చు వెంకటరమణ,బేతం రామకృష్ణ,బొరాజు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## డిడిఆర్ఎఫ్ శిక్షణను పర్యవేక్షించిన డిఎస్పి రవీందర్ రెడ్డి

అశ్వాపురం,ప్రభాతవార్త, జూన్ 22:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు అశ్వాపురం మండలం తుమ్మల చెరువు వద్ద జరుగుతున్న డిస్ట్రిక్ట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డిడిఆర్ఎఫ్) శిక్షణ కార్యక్రమాన్ని మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి సోమవారం నాడు సందర్శించారు.శిక్షణా శిబిరాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి సిబ్బందికి అందుతున్న శిక్షణ తీరును పర్యవేక్షి ంచారు.విపత్తుల సమయంలో ప్రజలను రక్షి ంచడంలో,అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడంలో డిడిఆర్ఎఫ్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. శిక్షణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు,సిబ్బంది నైపుణ్యాలను మెరుగుపరుచుకునేందుకు అధికారులకు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో అశ్వాపురం సిఐ ఎల్లయ్య,మరియ పోలీస్ అధికారులు,డిడిఆర్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ఎమ్మెల్సీలపై విమర్శలు మానాలి

**- ఎమ్మెల్యేకు హరిప్రియ హెచ్చరిక**

**- అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా.. అంటూ సవాల్**

**ఇల్లందు, జూన్ 22, ప్రభాతవార్త:**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధుసూదన్, తక్కెళ్లపల్లి రవీందర్‌లపై విమర్శలు చేయడం ఎమ్మెల్యే కోరం కనకయ్యకు తగదని మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ మండిపడ్డారు. సోమవారం స్థానిక బీఆర్ఎస్ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ఇల్లందుకు నిధులు రాలేదని చెబుతున్న ఎమ్మెల్యే, అప్పట్లో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నియోజకవర్గ అభివృద్ధి జరగలేదని అంగీకరిస్తున్నట్లేనని వ్యాఖ్యానించారు. ఇల్లందు నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీలో ఏ రోజైనా ఎమ్మెల్యే మాట్లాడిన దాఖలాలు ఉన్నాయా అని ఆమె ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా ఓడిపోయిన తర్వాత కూడా కోరం కనకయ్యను జడ్పీ చైర్మన్ పదవిని ఇచ్చి కేసీఆర్ గౌరవించారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున జడ్పీ చైర్మన్ పదవిలో కొనసాగిన ఆయన, కాంగ్రెస్ పార్టీలో చేరి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఆ పదవికి రాజీనామా చేశారని పేర్కొన్నారు. తాతా మధుసూదన్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వయంగా ఓటు వేసిన ఎమ్మెల్యే, ఇప్పుడు ఎమ్మెల్సీ పదవిని నామినేటెడ్ పోస్టుగా పేర్కొనడం అవగాహనలేమికి నిదర్శనమని విమర్శించారు. సీతారామ ప్రాజెక్టుకు మాజీ సీఎం కేసీఆర్ రూపకల్పన చేసి డీపీఆర్ సిద్ధం చేసినప్పుడు ఎమ్మెల్యేగా మీరు స్పందించారా అని ప్రశ్నించారు. నియోజకవర్గాన్ని ఎడారిగా మార్చే విధంగా ప్రాజెక్టు మార్పులు జరుగుతున్నా అసెంబ్లీలో ఒక్క మాట కూడా మాట్లాడలేదని ఆరోపించారు. ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వం ఎంత కొనుగోలు చేయమని చెబితే అంతే కొనుగోలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం



ప్రకటించిన విషయాన్ని ఎమ్మెల్యే మరిచిపోయారా అని ప్రశ్నించారు. ఇల్లందు బస్సు డిపో, 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని తీసుకువచ్చిన ఘనత తనదేనని ఆమె పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా 33 నెలల కాలంలో కోరం కనకయ్య తీసుకువచ్చిన అభివృద్ధి పనులు ఏమిటో, తమ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ఏమిటో ప్రజల ముందే బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఐటీఐ కళాశాల మంజూరు చేయించామని, కానీ దాని అభివృద్ధిపై ఇప్పటి వరకు ఎమ్మెల్యే స్పందించలేదని విమర్శించారు. గార్ల మండలం రాంపురం బ్రిడ్జి ప్రభావిత ప్రాంతాల అభివృద్ధికి రూ.15 కోట్ల నిధులు తీసుకువచ్చినా పనులు ముందుకు సాగడం లేదన్నారు. తమ హయాంలో మంజూరైన బంజారా భవన్, కొమరం భీమ్ భవన్, మల్టీ యుటిలిటీ సెంటర్ నిర్మాణాలు ఎందుకు మధ్యలోనే నిలిచిపోయాయో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ పార్టీ, ఆ పార్టీ నాయకులపై అనవసర విమర్శలు చేయకుండా ఉండాలని ఎమ్మెల్యేకు సూచించారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు సిలువేరు సత్యనారాయణ, లకావత్ దేవీలాల్ నాయక్, మాజీ కౌన్సిలర్లు జేకే శ్రీను, తోట లలిత శారద, నాయకులు నారాయణమ్మ, పాబోలు మణికిరణ్, గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ, కాసాని హరిప్రసాద్ యాదవ్, మీర్జా బేగ్, చాంద్ పాషా, రవికాంత్, బిపిన్ నాయక్, పూదారి లక్ష్మీ మనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు రక్షణకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం

**- సింగరేణి డైరెక్టర్ తిరుమల రావు**

**ఇల్లందు అర్బన్, జూన్ 22, ప్రభాతవార్త:**



ఇల్లందులో సింగరేణి బొగ్గు రవాణా భద్రతా వ్యవస్థలపై వివరసింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ డైరెక్టర్ (ఈ అండ్ ఎం) ఎం. తిరుమల రావు సోమవారం ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి ఏరియా జనరల్ మేనేజర్ వి. కృష్ణయ్య అధ్యక్షత వహించగా, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఇటీవల బొగ్గు మాయం, బొగ్గు చోరీలకు సంబంధించిన ఆరోపణల నేపథ్యంలో సింగరేణిలో అమలవుతున్న బహుళస్థాయి పర్యవేక్షణ, భద్రతా వ్యవస్థలపై డైరెక్టర్ వివరాలు వెల్లడించారు. సింగరేణిలో ఉత్పత్తి అయ్యే బొగ్గులో సుమారు 85 శాతం రైల్వే మార్గం ద్వారా, మిగిలిన 15 శాతం రహదారి మార్గం ద్వారా వినియోగదారులకు చేరుతుందని తెలిపారు. బొగ్గు ఉత్పత్తి అయిన క్షణం నుంచి వినియోగదారుని వద్దకు చేరే వరకు ప్రతి దశ డిజిటల్ పర్యవేక్షణలో ఉంటుందని చెప్పారు. రహదారి మార్గంలో రవాణా అయ్యే ప్రతి వాహనం ఉపగ్రహ స్థాన నిర్ధారణ వ్యవస్థ, రేడియో ఫ్రీక్వెన్సీ గుర్తింపు వ్యవస్థ, భౌగోళిక పరిమితి పర్యవేక్షణ, ఎలక్ట్రానిక్ తూనిక యంత్రాలు, నియంత్రణ అవరోధాలు, నిఘా కెమెరాల ఆధ్వర్యంలోనే ప్రయాణిస్తుందని పేర్కొన్నారు. వాహనం నిర్దేశిత మార్గం నుంచి తప్పినా లేదా అనుమానాస్పదంగా నిలిచినా వెంటనే అధికారులకు హెచ్చరికలు అందుతాయని తెలిపారు. అన్ని తూనిక కేంద్రాలు బొగ్గు సమాచార డిజిటల్ వ్యవస్థతో అనుసంధానమై ఉండటంతో ప్రతి లారీ, ప్రతి రైల్వే వ్యాగన్ బరువు ఆన్‌లైన్‌లో నమోదు అవుతుందని చెప్పారు. లోడింగ్ సమయంలో నమోదైన బరువును అన్‌లోడింగ్ సమయంలో నమోదైన బరువుతో సరిపోల్చి వ్యత్యాసాలు ఉంటే కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. చెక్‌పోస్టులు, భద్రతా సిబ్బంది, ప్రత్యేక తనిఖీ బృందాలు, ఆకస్మిక తనిఖీలు, హోలోగ్రామ్ చలానాల ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని తెలిపారు. సింగరేణిలో ప్రతి టన్ను బొగ్గు సాంకేతిక, భద్రతా వ్యవస్థల పర్యవేక్షణలోనే నిర్వహించబడుతోందని, భారీ స్థాయిలో బొగ్గు చోరీలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వాస్తవాలకు దూరమని ఎం. తిరుమల రావు స్పష్టం చేశారు. సమావేశంలో వి. కృష్ణయ్య, జాకీర్ హుస్సేన్, డి. ప్రభాకర్‌రావు, జి. సుధాకర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## భగవద్గీతతో బాలలలో సంస్కార వికాసం

**- 40 మంది విద్యార్థులకు ప్రశంసాపత్రాల అందజేత**

**- ప్రతి వార్డులో గీతా శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలి**

**ఇల్లందు, జూన్ 22, ప్రభాతవార్త:**







ఎండాకాలపు సెలవులను సద్వినియోగం చేసుకుంటూ బాలబాలికలకు భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మిక విలువలను పరిచయం చేయడంలో గీతా పరివార్ నిర్వహించిన శిక్షణా కార్యక్రమం ఆదర్శప్రాయమని వార్డు కౌన్సిలర్ పాబోలు స్వాతి, మామిడి జయప్రకాష్, గురుకృప బాలకృష్ణ, గాయత్రి పరివార్‌కు చెందిన డాక్టర్ సతీష్ ఖండేల్వాల్‌లు పేర్కొన్నారు. గీతా పరివార్ తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భగవద్గీత శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న 40 మంది బాలబాలికలకు సోమవారం స్థానిక రాందేవ్ బాబా మందిరంలో ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక సభ నిర్వహించారు. గీతా పరివార్ ఇల్లందు శాఖ నిర్వాహకురాలు పుల్లూరు ఉమాదేవి గుప్తా ఆధ్వర్యంలో వేసవి సెలవుల సందర్భంగా బాలబాలికలకు భగవద్గీతలోని రెండు అధ్యాయాలను కంఠస్థం చేయించి, వాటి ఆధ్యాత్మిక సందేశాన్ని వివరించారు. అనంతరం తల్లిదండ్రుల సమక్షంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగవద్గీత కేవలం ఒక ఆధ్యాత్మిక గ్రంథం మాత్రమే కాదని, జీవితాన్ని సన్మార్గంలో నడిపించే మార్గదర్శకమని పేర్కొన్నారు. నేటి తరానికి భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ధర్మబోధలను చేరవేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి విద్యార్థి భగవద్గీతలోని విలువలను ఆచరణలో పెట్టాలని సూచించారు. పట్టణంలోని ప్రతి వార్డులోని దేవాలయాలను కేంద్రాలుగా చేసుకుని గీతా శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఇందుకు వ్యాపారవేత్తలు, సామాజికవేత్తలు, తల్లిదండ్రులు సహకరించాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, దేశభక్తి పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాబోలు కిరణ్, పుల్లూరు రజినీకాంత్, కటకం అలేఖ్య, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగాన్ని ఆదుకోవాలి..

**- సమస్యలను వెంటనే పరిష్కరించాలి: సిపిఐ**

ఇల్లందు అర్బన్, జూన్ 22, ప్రభాతవార్త:ఇల్లందులో సిపిఐ పార్టీ, అఖిల భారత కిసాన్ సంఘం ఆధ్వర్యంలో రైతుల సమస్యల పరిష్కారం కోసం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. పెరిగిన ఎరువుల ధరలను నియంత్రించడం, రైతు భరోసా నిధులను జూన్ 30లోపు రైతుల ఖాతాల్లో జమ చేయడం, రైతు రుణమాఫీ అమలు చేయడం, నకిలీ విత్తనాలు-పురుగుమందుల విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవడం, ధాన్యం పూర్తిస్థాయిలో కొనుగోలు చేయడం వంటి డిమాండ్లతో తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. రైతాంగాన్ని సంక్షోభం నుంచి గట్టెక్కించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు చేపట్టాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు.



## కేఓసిలో పర్యటించిన డైరెక్టర్ తిరుమలరావు

**టేకులపల్లి, ప్రభాతవార్త:** కోయగూడెం ఓసి లో పర్యటించిన డైరెక్టర్ జనరల్ మేనేజర్ వి కృష్ణయ్య తో కలిసి కే ఓ సి వ్యూ పాయింట్ నుండి గనిలో జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి ఓబి తొలగింపు బ్లాస్టింగ్ లోడింగ్ రవాణా పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు వివరణ అడిగి తెలుసుకున్నట్లు వారు తెలిపారు వర్షాకాలం పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఉత్పత్తి రవాణాపాలను ఆటంకం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో కె ఓ సి మేనేజర్ శ్రీనివాస్ రావు చిన్నయ్య చైతన్య రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## మూడు రోజులపాటు నీటి సరఫరా నిలిపివేత

**ఇల్లందు, జూన్ 22, ప్రభాతవార్త:**

కుమ్మరిగూడెం వద్ద గల మిషన్ భగీరథ ఇంటెక్ వెల్ వద్ద రా వాటర్ పంపింగ్ మెయిన్ లీకేజ్ మరమ్మత్తుల పనుల నిమిత్తం నేటి నుండి 25వ తేదీ వరకు నీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుందని సోమవారం ఒక ప్రకటనలో సంబంధిత అధికారులు తెలిపారు. ఇల్లందు, కొత్తగూడెం, పినపాక, అశ్వారావుపేట నియోజకవర్గాలలోని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్, ఇల్లందు, అశ్వారావుపేట మున్సిపాలిటీలకు మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. పనులు పూర్తయిన వెంటనే ఈనెల 25 నుంచి నీటి సరఫరా పునరుద్ధరించడం జరుగుతుందని పేర్కొన్నారు. నీటి సరఫరా నిలిపివేయడం వల్ల ప్రజలకు ఇబ్బంది కలగకుండా సంబంధిత గ్రామపంచాయతీలు, స్థానిక అధికారులు తగినన్ని నీటిని సరఫరా చేయాలని కోరారు.

## వీధి కుక్కల కాటుపై అవగాహన



**అశ్వారావుపేట అర్బన్, జూన్ 22 ప్రభాతవార్త:**

అశ్వారావుపేటలోని వ్యవసాయ కళాశాల ఎనఎస్ విభాగం, స్థానిక వైద్యురాలు డాక్టర్ అష్రియాను ఆహ్వానించి వీధి కుక్కల కాటుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో వీధి కుక్కలు లేదా దూకుడుగా ప్రవర్తించే కుక్కలు ఎదురైనప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కుక్క కాటుకు గురైనప్పుడు చేపట్టాల్సిన వైద్యపరమైన చర్యలు, ఎవరిని సంప్రదించాలి, గమనించాల్సిన అంశాల గురించి అవగాహన కల్పించారు. అలాగే ఎనఎసఎస్ వాలంటీర్లు ఆన్‌లైన్ వేదిక ద్వారా నషా ముక్త్ భారత్ అభియాన్ (వ్యసన రహిత భారతదేశం) ప్రతిజ్ఞ చేశారు. అసోసియేట్ డీన్ డాక్టర్ జె హేమంత కుమార్ పర్యవేక్షణలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ శ్రీజన్, డి శ్రవంతిల ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో అధ్యాపకులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ ధర్నా



**అశ్వారావుపేట రూరల్, జూన్ 22 ప్రభాతవార్త:**

రైతాంగ సమస్యల పరిష్కారంలో భాగంగా సిపిఐ మండల సమితి, రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా లో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సలీమ మాట్లాడుతూ పెంచిన ఎరువుల ధరలతో రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, ధరలను వెంటనే నియంత్రించాలని, రైతు బంధును ఒకే దఫాగా జూన్ 30 తారీకు కల్లారైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. యూరియా యాప్ రద్దు చేయాలని, నకిలీ విత్తనాలు, పురుగుల మందులు అమ్మే దళారీలపై పి.డి యాక్ట్ నమోదు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేసే బాధ్యత కేంద్ర ప్రభుత్వం తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సర్వే నెంబర్ 1228లో ప్రభుత్వ భూమిలో గత 6,7 సంవత్సరాలుగా గుడిసెలు నిర్మించుకొని జీవనం కొనసాగిస్తున్న పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలకు ఇళ్ల పట్టాలు, ఇందిరమ్మ ఇళ్లు, మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు గన్నిన రామకృష్ణ, రైతు సంఘం నాయకులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, సిపిఐ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గంజాయి, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి



**అశ్వారావుపేట రూరల్, జూన్ 22 ప్రభాతవార్త:**

యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసే గంజాయి, డ్రగ్స్ వంటి వ్యసనాలకు బానిసలు కాకూడదని అశ్వారావుపేట ఎసఐ యయాతి రాజు సూచించారు. సోమవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో యువతకు మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సమాజానికి పట్టిన మహమ్మారి డ్రగ్స్ అని, వీటి బారిన పడి ఎంతోమంది యువకులు తమ జీవితాలను, కుటుంబాలను రోడ్డున పడేసుకుంటున్నారని అన్నారు. ఎవరైనా డ్రగ్స్ విక్రయించినా, లేదా వాటిని వినియోగిస్తూ పట్టుబడినా వారిపై కఠినమైన కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. విద్యార్థులు, యువత కేవలం చదువు, తమ కెరీర్‌పైనే శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు ట్రంప్ పేరు పెట్టాలనే నిర్ణయం మార్చుకోవాలి

**అశ్వారావుపేట అర్బన్, జూన్ 22 ప్రభాతవార్త:**



హైదరాబాదులోని అమెరికన్ కౌన్సిలేట్ ప్రాంతంలో ఉన్న రోడ్డుకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పేరు పెట్టాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించడం తగదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో నల్లజెండాలతో స్థానిక హమాలి అడ్డ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ అమెరికా నేడు ప్రపంచ దేశాల సంపదను కొల్లగొట్టడానికి ప్రజలు కార్మికుల మీద యుద్ధాలు తీసుకువచ్చి యుద్ధ బారాలను మోపుతుందని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌రోడ్డుకు ట్రంప్ పేరు పెట్టి తన గురుభక్తిని చాటుకుంటుందని విమర్శించారు. బిజెపి బాటలోనే ఈ నిర్ణయం ఉండటం అత్యంత ఆక్షేపినియం అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రమేష్, నాగేంద్ర, లక్ష్మీనారాయణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే లక్ష్యం : ఎమ్మెల్యే జారే





**అశ్వారావుపేట రూరల్, జూన్ 22 ప్రభాతవార్త:**

ప్రజా సమస్యల పరిష్కారం, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా శాసనసభ్యులు జారే ఆదినారాయణ ముందుకు సాగుతూ ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందుతున్నారు. గ్రామ గ్రామాన పర్యటిస్తూ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి అధికారులతో సమన్వయం చేస్తూ ప్రత్యేక చొరవ చూపుతున్నారు. రాష్ట్ర రాజకీయాల్లో జారే ఆదినారాయణకి ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చిన అంశం ఆయన పాట. సాధారణంగా శాసనసభలో సభ్యులు ప్రసంగాల ద్వారా తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తారు. అయితే జారే మాత్రం ప్రజల సమస్యలను పాట రూపంలో వినిపిస్తూ ప్రభుత్వ దృష్టిని ఆకర్షించడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయన పాటల ద్వారా ప్రజా సమస్యలు శాసనసభలో మారుమోగడం మాత్రమే కాకుండా రాష్ట్ర ప్రజల దృష్టిని కూడా ఆకర్షించాయి. గ్రామీణ ప్రజల భావాలో, వారి బాధలను ప్రతిబింబించే విధంగా ఆయన చేసే ప్రదర్శనలు ప్రజలకు మరింత చేరువయ్యాయి. నియోజకవర్గంలోని పేదలకు గృహ వసతి కల్పించడాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకున్న జారే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. గిరిజన ప్రాంతాల్లో విద్యా, వైద్య సదుపాయాల విస్తరణకు కృషి చేస్తూ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా చర్యలు చేపడుతున్నారు. పోడు భూముల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వంతో నిరంతరం చర్చలు జరుపుతూ రైతుల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తున్నారు. మహిళా సంక్షేమం, మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రతి మహిళకు అందేలా ఎమ్మెల్యే ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యార్థులకు మెరుగైన సదుపాయాల కల్పన, పాఠశాల భవనాల అభివృద్ధి, హాస్టళ్లలో నాణ్యమైన ఆహారం, మౌలిక వసతుల కల్పన వంటి అంశాలపై ఎమ్మెల్యే జారే ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధుల కోసం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి, మంత్రులు, ఉన్నతాధికారులను తరచూ కలిసివినతిపత్రాలు అందజేస్తున్నారు. రానున్న రెండున్నర సంవత్సరాల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసి ప్రజల జీవన ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని జారే సంకల్పించారు.

## బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా

**దమ్మపేట రూరల్ జూన్ 22 ప్రభాతవార్త**



:మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, మాజీ మండల అధ్యక్షుడు దొడ్డకుల రాజేశ్వరరావు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. వీరిద్దరూ బిఆర్ఎస్ పార్టీలో బలమైన నాయకులుగా పనిచేశారు. గత కొంతకాలంగా బిఆర్ఎస్ పార్టీకి దూరంగా ఉన్నారు. సోమవారం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి రాజీనామా పత్రాన్ని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ రమేష్ కు రాజీనామా పత్రాన్ని పంపించడం జరిగిందని మీడియాకు తెలిపారు. ప్రస్తుతం తాము తుమ్మల అభిమానులుగా ఆయన వెంట నడుస్తున్నామని మాజీ జడ్పిటిసి వెంకటేశ్వరరావు, దొడ్డకుల రాజేశ్వర రావు స్పష్టం చేశారు.




## పనులు చేయిస్తున్న పాలకవర్గం

**దమ్మపేట, జూన్ 22 ప్రభాతవార్త:**



వర్షాకాలంలో మురుగు కాలువల వలన ప్రజలు ఇబ్బందులు పడకుండా సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, 12వ వార్డు సభ్యురాలు దాసరోజు సరిత రామారావు సోమవారం జేసిబి సహాయంతో 12వ వార్డు పరిధిలోని వీధుల్లో చెత్త, పూడిక తీయించి మురుగునీరు సక్రమంగా ప్రవహించే విధంగా డ్రైయిన్లు తీయించారు. వర్షాకాల వ్యాధులు మలేరియా, డెంగ్యూ ,టైఫాయిడ్, వైరల్ జ్వరాలు, కలరా, శ్వాసకోశ అంటువ్యాధులు ఫ్లూ వంటివి కేసులు పంచాయతీ పరిధిలో నమోదు కాకుండా ముందస్తు జాగ్రత్తలు చేపడుతున్నాం అని సర్పంచ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బండి అనంత్ కుమార్, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, రూపా రాంబాబు, బత్తుల సాయి, పసుమర్తి కుసుమాంబ, పూనెం పోలమ్మ, చిన్నశెట్టి ముక్కేశ్వరరావు, ఉయ్యాల లక్ష్మీనారాయణ, చిన్నశెట్టి గోపి, పగడాల గోపి తదితరులు పాల్గొన్నారు.

## విబి రాంజీ పథకంతో ఉపాధికూలీలకు నష్టం



**దమ్మపేట, జూన్ 22 ప్రభాతవార్త:**

ఉపాధి హామీ కూలీల కొరకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన విబి రాంజీ పథకం ఉపాధి కూలీలకు నష్టం చేసేదిగా ఉందని, ఈ పథకంలో కొత్త రూల్స్ ఉపాధిని హరించేదిగా ఉందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ అన్నారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో పిట్టల అర్జున్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులలో రెండు పూటలా ఫోటో విధానం తీసుకురావడం దారుణమని, కేంద్రం నుండి రావాల్సిన ఉపాధి బకాయిలు సక్రమంగా ఇవ్వకుండా కొర్రీలు పెడుతూ కూలీలను పనికి దూరమయ్యేలా మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని అన్నారు. ఈ రూల్స్ చూస్తే ఉపాధి హామీ పని ఉండదని రాష్ట్రాలు సైతం ఉత్సవ విగ్రహాలుగా మిగులుతాయని అన్నారు. రేవంత్ సర్కార్ అధికారంలోకి వచ్చే ముందు ఎన్నికల హామీ మేరకు 150 రోజుల పని కల్పిస్తామని, రూ.400 రూపాయల వేతనం ఇస్తామని పట్టణ ప్రాంతాలకు విస్తరిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాటిని పూర్తిగా మర్చిపోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, వెంకటేశ్వరరావు, చెన్నమ్మ, లక్ష్మి, లలిత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు డివైడర్‌పై మొక్కలు నాటే కార్యక్రమం

**దమ్మపేట, జూన్ 22 ప్రభాతవార్త:**

దమ్మపేట పట్టణ సుందరీకరణలో భాగంగా రోడ్డు ప్రమాదాలను నివారించడానికి, కాలుష్యాన్ని తగ్గించడానికి సుమారు రెండు కిలోమీటర్ల పొడవు ఉన్న ప్రధాన రహదారి డివైడర్ పై మొక్కలు నాటే కార్యక్రమం నేడు అనగా మంగళవారం జరగనుంది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఎం.పి.డి.ఒ రవీందర్ రెడ్డి పాల్గొననున్నారని సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, కార్యదర్శి బండి అనంత్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా సోమవారం శ్రీ గాయత్రీ ఆశ్రమం వ్యవస్థాపకులు ప్రేమ్ సుస్థిర గురు జీ ఆహ్వానం మేరకు ఆశ్రమంను సందర్శించిన పాలక వర్గ సభ్యులు తదనంతరం ఆశ్రమం వద్ద ప్రధాన రహదారి డివైడర్ పై మొక్కలు వేయడానికి గోతులను తీయించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన వన మహోత్సవంలో దమ్మపేట ప్రధాన రహదారి డివైడర్ పై మొక్కలు వేసే కార్యక్రమంకి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో రైతాంగం అరిగోస

**రైతుబంధును 'ఓట్ల పండగ'గా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**ఎన్నికల హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

వైరా టౌన్ జూన్ 22 (ప్రభాతవార్త)

వైరా నియోజకవర్గం లో సమావేశం కమ్మ కల్యాణ మండపం నందు సోమవారం జరిగింది. ఈ సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీలు తాత మధుసూదన్, తక్కెళ్లపల్లి రవీందర్ రావు పాల్గొన్నారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ... తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని, సామాన్య ప్రజలను నట్టేట ముంచిందని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేసీఆర్ హయాంలో 'నాట్లకి నాట్లకి' అండగా నిలిచిన రైతుబంధును కాంగ్రెస్ ప్రభుత్వం 'ఓట్ల పండగ'గా మార్చిందని మండిపడ్డారు. వానాకాలం, యాసంగి వస్తున్నా రైతులకు పెట్టుబడి సాయం అందక అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు బీమా, రైతు బంధు అటకెక్కాయి. బీఆర్ఎస్ పాలనలో రైతు చనిపోతే



దశదినఖర్మ లోపే రూ. 5 లక్షల బీమా సొమ్ము అకౌంట్లలో పడేదని, కానీ నేడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ప్రీమియం కూడా కట్టకపోవడంతో రూ. 1400 కోట్ల ప్రీమియం బాకీ పడిందని విమర్శించారు. రుణమాఫీని కూడా అరకొరగా చేసి రైతులను వంచించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియా కోసం యాప్‌ల తిప్పలు. నాడు కేసీఆర్ హయాంలో యూరియా బస్తాలు నేరుగా రైతులకు అందుబాటులో ఉంటే, నేడు షాపుల్లో దొరకాల్సిన యూరియాను యాప్‌లలో పెట్టారని, తీరా చూస్తే ఆ యాప్ అస్సలు పనిచేయడం లేదని ఎద్దేవా చేశారు. కల్లాల్లోనే ధాన్యం తడిసిపోయిందని పోయిన యాసంగిలో పండించిన పంటను కొనే నాథుడు లేక, కనీసం గోనె సంచులు కూడా సరఫరా చేయలేక ప్రభుత్వం చేతులెత్తేసిందని, నెలన్నర రోజులుగా రైతులు కల్లాల్లోనే ఉంటూ వర్షానికి ధాన్యం తడిసిపోతుంటే గడగడ వణికిపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆడబిడ్డలకు ఇస్తామన్న రూ. 2500 మహాలక్ష్మి పథకం, వృద్ధులకు ఇస్తామన్న రూ. 4000 పెన్షన్, మరియు నిరుద్యోగ భృతి వంటి ఆరు గ్యారెంటీల హామీలన్నీ అటకెక్కాయని నాయకులు దుయ్యబట్టారు. 30 నెలలు గడుస్తున్నా ఏ ఒక్క హామీని సక్రమంగా నెరవేర్చలేదని, పైగా హైదరాబాద్‌లో భూములను అమ్ముకుంటూ కాలక్షేపం చేస్తున్నారని ఆరోపించారు. మొన్న జరిగిన వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజా తీర్పును అపహాస్యం చేస్తూ, కౌన్సిల్ సమావేశంలో ఒక మహిళా కౌన్సిలర్ అడిగిన ప్రజా సమస్యల ప్రశ్నలకు సమాధానం చెప్పలేక, మున్సిపల్ చైర్మన్ ఆమెను దుర్భాషలాడటం కాంగ్రెస్ అహంకారానికి పరాకాష్ట అని దుయ్యాపట్టారు. కార్యకర్తలందరు కలిసి మెలిసి పనిచేసి బీఆర్ఎస్ జెండాను ఎగరవేయాలని కేసీఆర్ ని ముఖ్యమంత్రిని చేసి ఈ ప్రజా వ్యతిరేక ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జున రావు, వనమా విశ్వేశ్వరరావు, బాణాల వెంకటేశ్వర్లు, బాణోత్ మనిషా లక్ష్మి, బాదావత్ బాలాజీ, కౌన్సిలర్లు చిలక కోటయ్య, దొంతేబోయిన వెంకటేశ్వర్లు, కట్టా స్వరూప రాణి, సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు, నాయకులు మాదినేని దుర్గాప్రసాద్ మద్దేల రవి, పొట్ల శ్రీనివాసరావు, ఎల్లుండి సత్యనారాయణ, మిట్టపల్లి కిరణ్, ఏదునూరి శ్రీనివాసరావు, నూకల వాసు, చక్రవర్తి,, కనకరత్నం, దేవరాజు, బొస్ తదితరులు పాల్గొన్నారు.




## మేస్త్రి చిత్తులూరి వీరయ్య కు నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు

కారేపల్లి జూన్ 22 ప్రభాతవార్త



సింగరేణి మండలానికి చెందిన సుతారి మేస్త్రి చిత్తలూరి వీరయ్య సంస్మరణ కార్యక్రమం సోమవారం విశ్వనాథపల్లిలో నిర్వహించగా ఆయన చిత్రపటానికి మండల కాంగ్రెస్ నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ. సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూరి రాంబాబు గుడిపూడి తిరుమలరావు నాయకులుమాట్లాడుతూ, చిత్తులూరి వీరయ్య గారు నైపుణ్యమైన సుతారి మేస్త్రిగా, అందరితో స్నేహపూర్వకంగా మెలుగుతూ ఎన్నో భవనాలు నిర్మించిన వ్యక్తి అని కొనియాడారు. అనేక గ్రామాల్లో గుర్తింపు పొందారని, ఆయన సేవలు వ్యక్తిత్వం చిరకాలం గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. , రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు మంజుల జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ దేవస్థానం చైర్మన్ శఅడ్డగోడ ఐలయ్య సీపీఎం మండల కార్యదర్శి నరేంద్రకాంగ్రెస్ నాయకులు జక్కుల కుమార్ సామినేని తిరుపతిరావు తన్నీరు రవి , వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కొణిజర్ల పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన పోలీస్ కమిషనర్

కొణిజర్ల జూన్ 22ప్రభాత వార్త :




మండల కేంద్రంలో ఉన్న పోలీస్ స్టేషన్ ను ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ కు వచ్చిన బాధిత ఫిర్యాదుదారులతో మాట్లాడారు. అనంతరం స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, విచారణ నివేదికలు, జనరల్ డైరీ రికార్డులను, సీజ్ చేసిన వాహనాలు, పరిసరాలను పరిశీలించారు. సెక్టర్ పోలీస్ ఆఫీసర్లతో మాట్లాడారు. నిఘా వ్యవస్థను బలోపేతం చేసేందుకు సీసీటీవీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలలో అవగాహన పెంపొందించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, డయల్ 100 కాల్స్ ప్రతిస్పందన సమయం, పెండింగ్ కేసులు పరిశీలించారు. విధిగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు కల్వరి గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

కామేపల్లి, జూన్ 22 ప్రభాతవార్త:



పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించి ఆదర్శంగా నిలిచిన విద్యార్థులను కామేపల్లి కల్వరి గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాస్టర్ ఎన్న మాల శ్యాంసుందర్ ప్రనూష సారథ్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. గిఫ్ట్ బ్యాగు, షీల్డ్ లను అందజేశారు. ఈ సందర్భంగా పాస్టర్ శ్యాంసుందర్ మాట్లా డుతూ విద్యతోనే విద్యార్థుల అభివృద్ధి సాధ్యమని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి మంచి అలవాట్లను అలవర్చుకొని విద్యారంగంలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. కృషి, పట్టుదల ఉంటే సాధించలేనిది ఈ సమాజంలో లేదన్నారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను కూడా అభినందించారు. తొలుత ఫాదర్స్ డే సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఫాదర్ డే విశిష్టతను వివరించి మంచి సందేశాన్ని చాటిచెప్పారు. ఈ కార్యక్రమం లో సంఘస్తులు రామళ్ల రామ మూర్తి, సాతునూరి దావీదు, పేతురు, మోషే, స్టీఫెన్, సాంబయ్య, డానియేలు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన బి పద్మ

కారేపల్లి జూన్ 22 ప్రభాతవార్త



సింగరేణి మండల పరిషత్ అభివృద్ధిఅధికారి)గా బి. పద్మ సోమవారం బాధ్యతలు చేపట్టారు మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలో ఎంపీఓగా విధులు నిర్వహిస్తున్న ఆమె పదోన్నతి పై సింగరేణి మండలానికి బదిలీపై వచ్చారు. ఇప్పటివరకు ఇన్చార్జి ఎంపీడీవోగా విధులు నిర్వహించిన రవీంద్రప్రసాద్ నుంచి ఆమె బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూక్య రంజిత్ కుమార్ సర్పంచులు ఎంపీడీవో కు అభినందనలు తెలియజేశారు.

## కారేపల్లి లో చోరీ ఐదు తులాల బంగారం మాయం

కారేపల్లి, జూన్ 22 ప్రభాతవార్త :

మండల కేంద్రమైన కారేపల్లి లో ఆదివారం అర్ధరాత్రి జరిగిన దొంగతనంలో మండలానికి చెందిన కేతిమాల సారయ్య ఇంట్లో దొంగతనం జరగక సుమారు ఏడు లక్షల విలువైన బంగారం నగలు మాయమయ్యాయి. ఇంటి ముందు నిద్రిస్తున్న సమయంలో దుండగులు ఇంటి వెనకాల నుంచి ప్రవేశించి బీరువాలో ఉన్న సుమారు 5 తులాల బంగారాన్ని అపహరించిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. బాధితుల వివరాల ప్రకారం ఇంటి ముందు కుటుంబ సభ్యులు నిద్రిస్తుండగా గుర్తుతెలియని దొంగలు ఇంటి వెనకాల నుంచి లోపలికి చొరబడ్డారు. అనంతరం ఇంట్లో ఉన్న బీరువాను తెరిచి అందులో సుమారు 5 తులాల బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లారు. ఉదయం కుటుంబ సభ్యులు బీరువా తెరిచి ఉండటాన్ని గమనించి పరిశీలించగా బంగారం కనిపించకపోవడంతో దొంగతనం జరిగిన విషయం వెలుగులోకి వచ్చింది. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు కారేపల్లి ఎస్సై బైరు గోపి ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సర్పంచ్ చొరవతో నీటి సమస్య పరిష్కారం

**పంచాయతీ అభివృద్ధి లక్ష్యంగ్రామ సర్పంచ్ కిరణ్**

కారేపల్లి జూన్ 22 ప్రభాతవార్త

ఎన్నో సంవత్సరాలుగా మిషన్ భగీరథ నీటి సరఫరా లేకపోవడంతో పలు కుటుంబాలు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించే క్రమంలో ఇటీవల ఎన్నికల్లో నూతన సర్పంచిగా బాధ్యతలు చేపట్టిన నునావత్ కిరణ్ చొరవతో పైపు లైన్ ఏర్పాటు చేసి ఏర్పాటు చేసి నీటి సమస్యను పరిష్కరించారు. వివరాల్లోకెళ్తేసింగరేణి మండలం గంగారం తండా గ్రామం లో విచిత్ర పరిస్థితి నెలకొంది. ఈ గ్రామంలో రెండు మండలాలకు చెందిన ప్రజలు నివసిస్తున్నారు. గ్రామం ఒకటైన సింగరేణి మండలంలో కొన్ని కుటుంబాలను నివసిస్తుంటే గార్ల మండలానికి సంబంధించి మరికొన్ని కుటుంబాలు. ఉన్నాయి. అయితే గతంలో రహదారికి ఒకవైపున సింగరేణి మండలానికి సంబంధించి మిషన్ భగీరథ నీరు సరఫరా జరిగేది. అయితే గార్ల మండలానికి సంబంధించిన రహదారి మార్గం ద్వారా సుమారు పది కుటుంబాలకు నీటి సరఫరా జరిగేది. సర్పంచిగా ఎన్నికైన కిరణ్ రహదారి




మార్గం ద్వారా అండర్ లైన్ సుమారు 50 వేల రూపాయల వ్యయంతో పైపులైను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సోమవారం సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నట్టు తెలిపారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గత కొన్ని సంవత్సరాలుగా శుభ్రం చేయని మంచినీటి ట్యాంకు పరిశుభ్రం చేసినట్లు పరిశుభ్రం చేసినట్లు తెలిపారు.




## మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన సర్పంచ్..

**- మెనూ ప్రకారం పిల్లలకి భోజనాన్ని అందించాలి..**

**సత్తుపల్లి జూన్ 22 ప్రభాతవార్త:**

సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలోని దాసరి వీరారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్నిగంగారం గ్రామ అభివృద్ధి ప్రదాత దాసరి మధుమోహన్ రెడ్డి సూచనల మేరకు గ్రామ సర్పంచ్ కాకర్ల రేవతి సోమవారం పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థుల కోసం పెద్ద ఎత్తున నిధులు కేటాయించారని ఆమె కోరారు. ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రులు విద్యార్థులను చేర్పించాలని ఆమె కోరారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెనూ ప్రకారం విద్యార్థిని విద్యార్థులకు పెట్టాలని హెడ్మాస్టర్ జయరాజుకు సర్పంచ్ రేవతి సూచించారు. పాఠశాలకు వచ్చిన విద్యార్థిని విద్యార్థుల అందరిని మధ్యాహ్న భోజనం గురించి ఏ విధంగా పెడుతున్నారు ఎట్లా ఉంది అని అడిగి



తెలుసుకున్నారు. పిల్లలతో కలిసి సర్పంచ్ కాకర్ల రేవతి గ్రామ పెద్దలు భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. గవర్నమెంట్ స్కూల్లో పిల్లలు చదివితే చిన్నతనం ఏమీ కాదుగవర్నమెంట్ స్కూల్లో చదివిన పిల్లలు ఐఏఎస్ ,ఐపీఎస్ ,డాక్టర్లు ,లాయర్లు , ఇంజనీర్లు , పెద్ద పెద్ద జాబులతోపాటురాష్ట్రాన్ని పరిపాలించే నాయకులు , దేశాన్ని పరిపాలించే నాయకులు అయ్యారని ఈ సందర్భంగా సర్పంచ్ రేవతి సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కావేటి అప్పారావు, బండారు మారేశ్వర రావు, కోలగట్ల చెన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సమస్యలను పట్టించుకోని గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు....

**- టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి...**

**సత్తుపల్లి జూన్ 22 ప్రభాతవార్త :**

సత్తుపల్లి సింగరేణి ఏరియా పరిధిలోనిసత్తుపల్లి జె.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) గ్రేట్ మీటింగ్ సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీబీజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి పాల్గొని సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి కార్మికులను మభ్యపెట్టి గెలిచిన గుర్తింపు సంఘం ప్రాథమిక సంఘం నాయకులు ఇప్పటివరకు కార్మికులకు ఏ ఒక్క హక్కును కూడా సాధించలేదని కేవలం కార్మికులను మభ్యా ఎడుతున్నారని రాజిరెడ్డి అన్నారు. గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ , ఐఎన్టియుసి ప్రధానంగా నెలకు మూడు మెడికల్ బోర్డులు పెట్టిస్తామని ఉద్యోగులకు 250 గజాల ఇంటి స్థలం , 30 లక్షల వడ్డీ లేని రుణాన్ని , అలవెన్సలపై ఇన్కమ్ టాక్స్ రద్దు చేస్తామని ఇలా అనేక హామీలను ఇవ్వడమే కాకుండా సింగరేణి 25 వేల కోట్ల బకాయిలను ఒకే దఫా వచ్చే విధంగా ప్రయత్నం చేస్తామని చెప్పి ఇప్పటివరకు 57 వేల కోట్ల బకాయిల రాష్ట్ర ప్రభుత్వం పేరుకుపోయే విధంగా ప్రవర్తించిన పట్టించుకోని గుర్తింపు సంఘం, ప్రాథమిక సంఘం అని రాజిరెడ్డి ఆరోపించారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో సింగరేణి సంస్థ పరిరక్షణకై గోదావరిఖనిలో సభ నిర్వహించిన అనంతరం 335 డిపెండెంట్ ఉద్యోగులకు నియామక పత్రాలు యాజమాన్యం ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. సింగరేణి సంస్థ ఉత్పత్తి చేయని బొగ్గును ఉత్పత్తి చేశామని తప్పుడు లెక్కలు చూపించి ఉద్యోగులకు , సంస్థకు నష్టం జరిగే పనులు



చేశారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు రావాల్సిన బకాయిలను చెల్లించడం లేదని దీనివలన సంస్థలో స్పేర్ పార్ట్స్ కొనలేని పరిస్థితి వనిముట్లు కొనలేని పరిస్థితుల్లో యాజమాన్యం ఇబ్బందులుఎదుర్కొంటుందని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోతే పెద్ద ఎత్తున తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తామని కార్మిక వర్గం సమన్వయం కావాలని పిలుపునిచ్చారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికల కాలపరిమితి పూర్తయిందని వెంటనే గుర్తింపు సంఘం ఎన్నికలు జరపరావాలని యాజమాన్యాన్ని రాజు రెడ్డి డిమాండ్ చేశారు. టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో రేపు జరిగే సింగరేణి పరిరక్షణ సదస్సుకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రివర్యులు , బి.ఆర్.ఎస్ పార్టీ శాసనసభ పక్ష ఉప నేత హరీష్ రావు హాజరవుతున్నారని సింగరేణి కార్మిక వర్గం అందరూ అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని రాజిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యూనియన్ విధానాలకు ఆకర్షితులై చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ , ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య ఆధ్వర్యంలో కార్మికులు టీబీజీకేఎస్ యూనియన్ లో చేరారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులుచంద్రశేఖర్ , రఘువీర్ , పిపి రాజు , అన్వేష్ రెడ్డి , పిచ్చయ్య , వెంకటేశ్వర్లు , దయాకర్ , విజయ్ కుమార్ , నెమళ్ళ శ్రీనివాస్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ 12 సంవత్సరాల పాలనపై పుస్తకాలు విడుదల...

**- ఫుడ్ పార్క్ భూములపై శ్వేత పత్రం విడుదల చేయాలి...**

**- బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి నంబూరు...**

**సత్తుపల్లి జూన్ 22 ప్రభాతవార్త:**



భారతదేశ ప్రధానిగా దేశంలో 12 సంవత్సరాలు పాటు దిగ్విజయంగా ప్రజలకు సుపరిపాలన అందించిన ప్రపంచంలోనే గొప్ప ప్రధాని మోడీగా పేరుతెచ్చుకున్నారని ఆయన దేశంలో ప్రజలకు చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ముద్రించిన పుస్తకాలను బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి నంబూరు రామలింగేశ్వర రావు సోమవారం విడుదల చేశారు. అనంతరం బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నంబూరు మాట్లాడుతూ భారతదేశ ప్రధానిగా నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా పారదర్శక పాలన, అవినీతి రహిత అభివృద్ధి, గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారులు, పారిశ్రామిక కారిడార్లు ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల విస్తరణకు పెద్దపీట వేశారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఫుడ్ పార్క్ భూములపై శ్వేతపత్రం విడుదల చేయాలి...సత్తుపల్లి మండలం బుగ్గపాడు గ్రామంలో ఏర్పాటు చేస్తున్న మెగా ఫుడ్ పార్క్ భూ వ్యవహారంపై ప్రజల్లో వ్యక్తం అవుతున్న అనుమానాలు గురించి ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేసి నివృత్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బిజెపి జాతీయ నాయకులు తమిళనాడు కర్ణాటక సహ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ పొంగిలేటి సుధాకర్ రెడ్డి ఇటీవల బొగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ ప్రాంతాన్ని సందర్శించి స్థానిక రైతులు, భూ యజమానులు, ప్రజల అభిప్రాయాలను, తెలుసుకున్నారని ఆయన అన్నారు. ప్రజలు వ్యక్తం చేసిన అనుమానాలు అభ్యంతరాలను ప్రధాని మోడీ, కేంద్ర హోం శాఖమంత్రి అమిత్ షాదృష్టికి పొంగులేటి సుధాకర్రెడ్డితీసుకెళ్తున్నారని నంబూరు అన్నారు. దీపక్ నెక్స్ట్ జెన్ ఆక్వా ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ కోసం ఎన్ని ఎకరాలు కేటాయించారు, స్థానిక యువతకు ఎన్ని ఉద్యోగాలు కల్పిస్తారు, ప్రభుత్వ సబ్సిడీలు, ప్రోత్సాహాలు ఇతర రాయితీలు వివరాలు, మెగా ఫుడ్ పార్క్ కోసం కేటాయించిన భూములు భవిష్యత్తులో పూర్తిగా పారిశ్రామిక, ఫుడ్ ప్రాసెసింగ్ కార్యక్రమాలకు వినియోగిస్తారా సందేహాలను కూడా తెలియజేయాలని ఈ సందర్భంగా నంబూరి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బానోతు విజయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు, పట్టణ మండలాధ్యక్షులు, సాలి శివకృష్ణ, గొర్ల ప్రభాకర్ రెడ్డి, చల్ల నాగులు, సుబ్బారావు, బాలకృష్ణారెడ్డి, కృష్ణయ్య, వెంకటరెడ్డి, శివ ,తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాల ద్వారానే హక్కుల సాధన...

**- ఏఐటియుసి శిక్షణ తరగతుల్లో బ్రాంచ్ సెక్రటరీ సుధాకర్...**

**సత్తుపల్లి జూన్ 22 ప్రభాతవార్త:**

పోరాటాల ద్వారానే కార్మికుల హక్కుల సాధించుకోవచ్చని సింగరేణి ఏరియా సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్ అన్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో సోమవారం గౌతంపూర్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన ట్రేడ్యూనియన్ శిక్షణ తరగతులు ఉత్సాహభరితంగా, ఆలోచనాత్మక చర్చల మధ్య విజయవంతంగా జరిగాయి. సత్తుపల్లి ఏరియా పరిధిలోని కార్యవర్గ సభ్యులు, పిట్ కార్యదర్శులు, ఆఫీస్ బేరర్లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సదస్సులో సుధాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలు కార్మికులు, రైతులు, సాధారణ ప్రజలపై తీవ్రప్రభావంచూపుతున్నాయని విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలను సంఘటితం చేసి, వారి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలను నిర్మించడం కమ్యూనిస్టుల ప్రధాన బాధ్యత అని అన్నారు. దేశంలో పెరుగుతున్న ఆర్థిక అసమానతలు, ప్రజా రంగ సంస్థల ప్రైవేటీకరణ, కార్మిక హక్కులపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో వామపక్ష



ఉద్యమాల పాత్ర మరింత కీలకంగా మారిందని పేర్కొన్నారు. కార్మిక వర్గం సాధించిన ప్రతి హక్కు వెనుక సుదీర్ఘ పోరాటాల చరిత్ర ఉందని, ఆ చరిత్రను నేటి తరానికి చేరవేయడం ట్రేడ్ యూనియన్ల బాధ్యత అని అన్నారు. ఈ శిక్షణ తరగతులకు ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజకుమార్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె షాబీర్ పాషా లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శులు మల్లికార్జున్ రావు, రమణమూర్తి, కేంద్ర ప్రచార కార్యదర్శివీరస్వామి, సూర్యప్రకాష్, భీమయ్య, కిషోర్, టీ. ఉపేంద్రచారి, డి. ప్రసాద్, బి. సుధాకర్, జి.బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.

## సంద్ర పరామర్శలు

**పెనుబల్లి, జూన్ 22, ప్రభాతవార్త:** పెనుబల్లి మండలం కారాలపాడు



గ్రామంలో సోమవారం నిర్వహించిన ఆళ్ల రంగా నివాసంలో జరిగిన దేవుని కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు. తర్వాత బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ఆళ్ల కిరణ్ ఇంటి వద్ద ఆళ్ళ ముత్తయ్య ఆరోగ్య పరిస్థితిలు అడిగి తెలుసుకున్నారు. అలాగే వలదాసి రవి, ములుగుమాటి వెంకయ్య లను పరామర్శించారు. సండ్ర తో పాటు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకట్రావు, ఆళ్ల కిరణ్, ఆళ్ల రాంబాబు, తేళ్లూరి నాగేశ్వరరావు, తావు నాయక్, ఎస్కె గౌస్, గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం కల్పించేందుకే ప్రజావాణి: ఉప కలెక్టర్

**కల్లూరు, జూన్ 22, ప్రభాతవార్త:** ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం కల్పించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని ఉప కలెక్టర్ తెలిపారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటికి సత్వర పరిష్కారం కల్పించాలనే ఉద్దేశంతో సబ్ కలెక్టర్, కల్లూరు సోమవారం ఉదయం సబ్కలెక్టర్ కార్యాలయం, కల్లూరులో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన సంబంధిత అధికారులతో కలిసి ప్రజల నుండి అందిన వినతులు,




ఫిర్యాదులు మరియు సమస్యలను స్వీకరించి, వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు. అర్జీదారులు వివరించిన సమస్యలను ఓర్పుతో ఆలకించిన ఉప కలెక్టర్, ప్రతి అర్జీని సంబంధిత శాఖ అధికారులకు పంపిస్తూ, నిబంధనలకు అనుగుణంగా త్వరితగతిన పరిశీలించి పరిష్కరించేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పరిపాలన అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం కల్పించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని ఉప కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో యువతదే కీలక పాత్ర

**నేలకొండపల్లి, జూన్ 22 ప్రభాతవార్త:**

మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆలేటి పరంజ్యోతి పిలుపు నిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా "నషా ముక్త్ భారత్ అభియాన్" వారోత్సవ కార్యక్రమాలలో భాగంగా సోమవారం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ ఎస్.డి.సమ్రీన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆలేటి పరజ్యోతి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక,



సామాజిక, ఆర్థిక దుష్పరిణామాల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ ఎస్.డి.సమ్రీన్ మాట్లాడుతూ బేటీ బచావో, బేటీ పడావో కార్యక్రమం లక్ష్యాలు, బాలికల విద్య, భద్రత సాధికారత అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో మాదకద్రవ్యాల నిర్మూలన పై చైతన్యం పెంపొందించేందుకు "నషా ముక్త్ భారత్ అభియాన్" అంశంపై వ్యాసరచన, పోస్టర్ మేకింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సమావేశంలో జెండర్ స్పెషలిస్ట్ పి.ప్రమీల, ఎన్.ఎం.బి.ఏ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ మానస పలు అంశాలను విద్యార్థులకు వివరించారు. ఈ సమావేశంలో మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం, అవగాహనా కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి.వెంకటేశ్వర రెడ్డి, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.రమేష్ ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో మూగజీవాలు బలి

## విద్యుత్ షాక్ తో గేదె మృతి

**నేలకొండపల్లి, జూన్ 22 ప్రభాతవార్త:**

విద్యుత్ అధికారులు, సిబ్బంది వ్యవహరిస్తున్న నిర్లక్ష్య ధోరణుల వలన విద్యుత్ షాక్ కు గురై మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయి. ఇటీవల కాలంలో నేలకొండపల్లి మండల వ్యాప్తంగా అనేక మూగజీవాలు విద్యుత్ షాక్ తో మృతి చెందాయి. సోమవారం అప్పలనరసింహాపురం గ్రామంలో ఈదురు గాలులు, చిరు జల్లులకు విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. పశువుల మేతకు వెళ్లిన గేదెలు, గొర్రెలు, మేకలకు, పెంపకందారులకు పెను ప్రమాదం తప్పింది. వాటిలో గ్రామానికి చెందిన ఎనికె.నరసింహారావు అనే రైతుకు చెందిన గేదెకు పూర్తిగా విద్యుత్ తీగలు చుట్టుకోవటంతో విద్యుత్ షాక్ కు గురై అక్కడిక్కడే మృతి చెందింది. రెప్పపాటులో పెంపకందారులు, రైతులు పెను ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. మృతి చెందిన గేదె రూ.1.50 లక్షల విలువ ఉంటుందని రైతు వాపోయాడు. బాధిత రైతు కు ప్రభుత్వం నష్ట పరిహారంను అందించాలని డిమాండ్ చేశారు. బాధిత రైతు పోలీస్ స్టేషన్, విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. మండలం లో ఇటీవల విద్యుత్ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని విద్యుత్ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యమే ప్రధాన కారణమని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ ఘటన పై విచారణ చేసి బాధ్యులైన అధికారులు, సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## విత్తనమేళా కార్యక్రమానికి వాణికి ఆహ్వానం

**కూసుమంచి, జూన్ 22 (ప్రభాతవార్త) :**

రాష్ట్రప్రభుత్వం ఆధ్వర్యంలో జూన్ 23నుంచి 30వరకు మండలంలో నిర్వహించనున్న విత్తనమేళా కార్యక్రమం అన్ని రైతువేదికలలో నిర్వహించనున్నట్లు మండల ఏవో రామడుగు వాణి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేళాలో ప్రభుత్వం సూచించిన సన్న రకాల వరి విత్తనాలు, వివిధ పంటలకు సంబంధించిన విత్తనాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. రైతులు తమకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను ఒకే చోట కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. విత్తనాలతో పాటు, నానో ఎరువులు కూడా రైతు వేదికలలో అందుబాటులో ఉంటాయని ఆమె ప్రకటనలో తెలిపారు. కావున రైతులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విత్తన మేళాలో పాల్గొని తమకు కావలసిన విత్తనాలను కొనుగోలు చేసుకోవలసిందిగా కోరారు.

## ..ప్రజా ప్రతినిధుల పాత్ర కీలకం

**తల్లాడ జూన్ 22 :ప్రభాతవార్త**




కేంద్ర ఎన్నికల కమిషన్ చేపట్టిన ఎన్నికల ఓటర్ల ప్రక్రియ లో బిఎల్వోలతోపాటు సర్పంచులు మాజీ ప్రజా ప్రతినిధులు పాత్ర ఎంతో కీలకమని తాసిల్దార్ టీ కరుణాకర్ రెడ్డి వెల్లడించారు సోమవారం రైతు వేదికలో సర్పంచులు బిఎల్వోలు ఉప సర్పంచ్ లకు నిర్వహించిన అవగాహన సదస్సులు ఆయన మాట్లాడుతూ ఈ ప్రక్రియను ఎలక్షన్ కమిషన్ ప్రతిష్టాత్మకంగా తీసుకుందని సంబంధిత బిఎల్వోలు దీనిపై అవగాహన పెంపొందించుకోవాలని ప్రణాళికబద్ధంగా విధులు నిర్వహిస్తే సమస్యలు ఉత్పన్నం కావని స్పష్టం చేశారు ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని ఎన్నికల సిబ్బందికి ఈ కార్యక్రమానికి సంబంధించి పూర్తి సహకారం అందించాలని కోరారు కార్యక్రమంలో ఏ ఎస్ ఓ మధు సర్పంచులు పెరిక నాగేశ్వరరావు కటి కిరణ్ కుమార్ సీనియర్ అసిస్టెంట్ స్టాలిన్ తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు కల్వరి గ్రేస్ ఫౌండేషన్ ఘన సన్మానం

**కామేపల్లి, జూన్ 22 ప్రభాతవార్త:**



పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించి ఆదర్శంగా నిలిచిన విద్యార్థులను కామేపల్లి కల్వరి గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాస్టర్ ఎన్న మాల శ్యాంసుందర్ ప్రనూష సారథ్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు .గిఫ్ట్ బ్యాగు, షీల్డ్ లను అందజేశారు.ఈ సందర్భంగా పాస్టర్ శ్యాంసుందర్ మాట్లా డుతూ విద్యతోనే విద్యార్థుల అభివృద్ధి సాధ్యమని అన్నారు.విద్యార్థులు క్రమశిక్ష ణతో మెలిగి మంచి అలవాట్లను అలవర్చుకొని విద్యారంగంలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. కృషి,పట్టుదల ఉంటే సాధించలేనిది ఈ సమాజంలో లేదన్నారు.ప్రతిభ కనపరిచిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను కూడా అభినందించారు.తొలుత ఫాదర్స్ డే సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఫాదర్ డే విశిష్టతను వివరించి మంచి సందేశాన్ని చాటిచెప్పారు.ఈ కార్యక్రమం లో సంఘస్తులు రామళ్ల రామ



మూర్తి, సాతునూరి దావీదు, పేతురు, మోషే, స్టీఫెన్, సాంబయ్య, డానియేలు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.




## రైతులు నాణ్యమైన విత్తనాలు పొందండి

**నేలకొండపల్లి, జూన్ 22 ప్రభాతవార్త:**



రైతులు నాణ్యమైన విత్తనాలను పొందాలని నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం.రాధ వెల్లడించారు. సోమవారం నేలకొండపల్లి లోని రైతు వేదిక నందు స్థానిక విలేకరులతో మండల ఏవో యం.రాధ మాట్లాడుతూ మండలం లోని రైతులకు అందుబాటులో విత్తనాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటన్నట్లు తెలిపారు. రైతు ముంగిట్లో నాణ్యమైన విత్తనాలు సరఫరాకు రైతు వేదికలలో సిద్ధంగా ఉంచినట్లు చెప్పారు. మండలం వ్యాప్తంగా నేలకొండపల్లి, ముజ్జుగూడెం, రాజేశ్వరపురం, చెరువుమాధారం, నాచేపల్లి, కొంగర, మంద్రాజుపల్లి రైతు వేదికలలో వరి విత్తనాలు ఉంచినట్లు తెలిపారు. 23 నుంచి 30 వరకు సన్న రకం వడ్లు అందుబాటులో ఉండనున్నట్లు ఆమె చెప్పారు. బీపీటీ 5204, ఆర్ఎన్ఆర్ 15048, హెచ్చ్యేంటీ సోనా, జై శ్రీరామ్, కేఎన్యీం 1638, ఖిఖివరంగల్44, కేఎన్యం 7715 రకాలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం 5640 క్వింటాల వరి విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. రైతులు వీటి తో పాటు ఆరు తడి పంటలకు సంబంధించిన విత్తనాలను కూడ రైతు వేదికలలో కొనుగోలు చేసుకోవాలని ఆమె సూచించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో తగ్గట్టుగా సాగు కు సన్నద్ధం కావాలని ఆమె తెలిపారు. ఈ అవకాశంను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

## విద్యార్థుల ఎన్రోల్మెంట్ టార్గెట్ చేరుకోవాలి

**నేలకొండపల్లి, జూన్ 22 ప్రభాతవార్త:**



ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు సంఖ్య లక్ష్యం చేరుకోవాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు వెల్లడించారు. సోమవారం నేలకొండపల్లి లోని మండల పరిషత్ కార్యాలయం నందు ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశంను నిర్వహించారు. పాఠశాలల వారీగా సమీక్ష చేపట్టారు. 15 కంటే తక్కువగా ఉన్న పాఠశాలలో విద్యార్థుల నమోదు కోసం తీసుకుంటున్న చర్యలు గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఎంఈఓ బి.చలపతిరావు మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలల వారీగా ఇచ్చిన టార్గెట్ ను పూర్తి చేయాల్సిందేనన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంధ సంస్థ, యువతను సమన్వయం చేసుకుని విస్తృతంగా ప్రచారం చేయాలని చెప్పారు. విద్యార్థుల నమోదు సంఖ్య ను ఎట్టి పరిస్థితులలో పెంచాల్సిందేనన్నారు. మధ్యాహ్నం భోజనం నిర్వహాణ పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన చెప్పారు. అనంతరం, పాఠశాలల వారీగా నోట్ పుస్తకాలను అందించారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి యంపీడీవో యం.యర్రయ్య, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## శతాధిక వృద్ధురాలు మృతి

**నేలకొండపల్లి, జూన్ 22 ప్రభాతవార్త:**



చెరువుమాదారం గ్రామానికి చెందిన పేరుబోయిన కౌసల్య (105) అనే శతాధిక వృద్ధురాలు సోమవారం మృతి చెందింది.మృతురాలికి 8 మంది కుమారులు, కుమార్తె ఉన్నారు. మృతురాలు కౌసల్య మృతదేహంను సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్యతో పాటు స్థానిక మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్న బ్రహ్మయ్య, తిరుమలాపురం గ్రామ సర్పంచ్ కమదన ప్రవీణ్, బి.ఆర్.ఎస్ మండల నాయకులు షేక్. హుస్సేన్, తెల్లగొర్ల లింగస్వామి తదితరులు మృతురాలు కౌసల్య మృతదేహంను సందర్శించి నివాళులు అర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు.

# గప్ చిప్... అనుమతులు శూన్యం..?

- ప్రైవేటు యాజమాన్యానికి కొమ్ము కాస్తున్న అధికారులు...?
- యధేచ్ఛగా పాఠశాల నిర్వహిస్తున్న పరిస్థితి...
- విద్యాధికారులు మోనం వెనక ఆంతర్యం ఏమిటి...
- పిల్లల జీవితాలతో చెలగాటమాడుతున్న దుస్థితి
- లిజ్ డాక్యుమెంట్లు లేవ్వనేది బహిరంగ నిజమే...
- నిబంధనలను ఉల్లంఘించిన చర్యలు లేవా....
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన షైన్ స్కూల్ అక్రమ వ్యవహారం..
- చోద్యం చూస్తున్న జిల్లా ఉన్నత అధికారులు..



**చింతకాని ప్రభాతవార్త జూన్ 22:**
కళ్ళుండి కళ్ళు లేని కబోదిల విద్య ధికారులు వ్యవహరిస్తూ ...ప్రవేట్ స్కూల్ యాజమాన్యాలకు కొమ్ముకాస్తూ .. కాసులకు కక్కుర్తి పడుతున్నారేమో తెలియదు గాని ఏటువంటి అనుమతులు లేకుండా ఏకంగా మండల కేంద్రంలో షైన్ హైస్కూల్ నిర్వహిస్తున్న గాని చర్యలు తీసుకోకపోగా వారే మధ్యవర్తిత్వం వ్యవహరిస్తున్న తీరు పై పలు విమర్శలు వెలువెత్తుతున్నాయి...విద్యార్థులకు విద్య బుద్ధులు నేర్పి ఉన్నత శిఖరాలను చేర్చే విద్య వ్యవస్థను కొందరు ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యం విద్య హక్కు చట్టము నిబంధనలను తుంగలో తొక్కి ఎటువంటి అనుమతులు లేకుండానే యమదర్జాగా స్కూల్ అడ్మిషన్లు తీసుకుంటూ స్కూల్ నడిపిస్తున్న పరిస్థితి బోనకల్ మండల కేంద్రంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది ...వివరాల మేరకు బోనకల్లు మండల కేంద్రంలో షైన్ హైస్కూల్ ఉంది... ఈ స్కూలుకు విద్యాశాఖ నుంచి ఏటువంటి అనుమతులు లేవని విద్య అధికారులు ఒకపక్క చెబుతున్నప్పటికీ...అలా అనుమతులు లేనప్పటికీ పాఠశాలలో 2026 27 అకాడమీకి సంబంధించిన అడ్మిషన్లు తీసుకొని యదేచ్ఛగా అదురు బెదురు లేకుండా మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరు అనే తరహాలో స్కూల్ ను నడిపిస్తున్నారు ఈ షైన్ హైస్కూల్ చుట్టూ గతంలో అనేక వివాదాలు నెలకొన్న సందర్భాలు కూడా లేకపోలేదు పాఠశాల నిర్వహణకు సంబంధించిన కీలకమైన అంశాలు తెరపైకి రావడంతో పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు ..ఈ హైస్కూల్ కి సంబంధించిన భూ యజమాని తాను పాఠశాలకు లీజు ఇవ్వలేదని ఆ స్కూలు 2025 26 విద్యా సంవత్సరమునకు స్కూల్ నిర్వహణకు సంబంధించిన ఏ ఒక్క సభ్యునికి సొసైటీ తీర్మానం చేయబడలేదని ,అదేవిధంగా స్కూల్ బిల్డింగు లీజ్ అగ్రిమెంటు రెన్యువల్ చేయలేదని ...స్కూల్ పర్మిషన్ గడువు కూడా ముగిసినందున 2026 27 విద్యా సంవత్సరం సంబంధించి రెన్యువల్ కొరకు ఎటువంటి తీర్మానం ఆమోదించలేదని గతంలో తేజ ఎడ్యుకేషనల్ సొసైటీలో షైన్ హైస్కూల్ సభ్యులు విద్యాధికారులకు పలు దఫాలుగా ఫిర్యాదు చేయడం కూడా జరిగింది ...అంతేకాకుండా ఈ స్కూల్ మూడంతస్తుల బిల్డింగ్ హాస్టల్ నిర్వహణ జరుగుతున్న కాని కనీసం ఫైర్ సేఫ్టీ లేకుండా ఉందని ఏదైనా జరగరాని విపత్తు జరిగితే మాకు ఎటువంటి బాధ్యత లేదని కూడా స్పష్టంగా సొసైటీ సభ్యులు అప్పట్లోనే బహిరంగ ప్రకటన చేశారు వాస్తవానికి విద్య హక్కు చట్టము సెక్షన్( 21 )ప్రకారం లీజు గడువు ముగిసిపోవడం వల్ల భవనం లేదా స్థలంపై చట్టపరమైన హక్కు కోల్పోయినట్లేనని అది నిబంధనల ఉల్లంఘన కిందకు వస్తుందని అటువంటప్పుడు సంబంధిత విద్యఅధికారి షోకాజ్ నోటీసు ఇచ్చి పాఠశాల గుర్తింపును రద్దు చేసే అవకాశం ఉంది ..అదే విధంగా సెక్షన్( 30 )(31) ప్రకారం ప్రైవేట్ సంస్థల నిర్వహణ నియంత్రణ చట్టంలో భాగంగా పాఠశాల యాజమాన్య సొసైటీ బాధ్యతలను తెలియజేస్తాయి గడువు ముగిసిన రిజిస్ట్రేషన్ లేనియెడల యాజమాన్యం నిరక్ష ్యంగా తప్పుగా పరిగణిస్తారు దీని పూర్తి బాధ్యత సొసైటీలో తీసుకోవాలీ సెక్షన్ (18) 3 ప్రకారం పాఠశాల మోనిక వసతులు, లీజ్ పత్రాలుగుర్తింపు నిబంధనలు ఉల్లంఘిస్తే లిఖితపూర్వక ఉత్తర్వులు ద్వారా గుర్తింపు రద్దు చేయబడుతుంది ...సెక్షన్ 18(5) ప్రకారం గుర్తింపు లేకుండా స్కూల్ నడిపిన లేదా గుర్తింపు రద్దు అయిన తర్వాత కూడా కొనసాగించిన లక్ష వరకు జరిమానా విధించి ప్రతి రోజుకు పదివేల అదనపు జరిమాన చొప్పున విధించడం జరుగుతుంది... ఒకవేళ ల్యాండ్ లార్డ్( యజమాని) లీజు ముగిసిందని లేదా ఖాళీ చేయించాలని విద్యాశాఖ ఫిర్యాదు చేస్తే సరైన లీజు పత్రాలు సమర్పించే వరకు జిల్లా విద్యాశాఖ అధికారి ఆ స్కూలు గుర్తింపు పక్కనే నిలిపివేయొచ్చని చట్టాలు స్పష్టంగా చెబుతున్నాయి... ఇట్టి విద్య చట్టాలకు విరుద్ధంగా స్కూలు నిర్వహణ జరుగుతున్న గాని కనీసం పట్టించుకోలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇలా చట్టాలు ఉన్నప్పటికిని నిబంధనలకు విరుద్ధంగా మండల కేంద్రంలో విద్యాశాఖ కార్యాలయానికి కుతవేట దూరంలో హైస్కూలు నడుస్తున్న గాని కనీసం విద్యాధికారులు చీమకుట్టినంత కూడా లేకపోవడం చుట్టూ పరిమిత కావడం విశేషం పాఠశాలలో అడ్మిషన్లు మొదలై స్కూల్ నడుస్తున్న గాని కనీసం నిబంధనలు విరుద్ధంగా నడుస్తుంటే చర్యలు తీసుకోకపోవటం విద్యాధికారులు మోనము వెనక దాగి ఉన్న ఆంతర్యం ఏమిటనీ పలువురు గుసగుసలాడుతున్నారు ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ముక్తకంఠంతో కోరుతున్నారు.

- షైన్ స్కూలుకు ఎటువంటి అనుమతులు ఇవ్వలేదు...
- దామల పుల్లయ్య విద్యాశాఖ అధికారి..

బోనకల్ మండల కేంద్రం లో షైన్ హైస్కూల్ కు సంబంధించి గప్ చిప్ అనుమతులు శూన్యం ... భూ యజమాని లీజ్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు రద్దు అనే వార్త పై మండల విద్యాశాఖ అధికారి దామల పుల్లయ్యను వార్త వివరణ కోరగా షైన్ హై స్కూలుకు నర్సరీ నుంచి 5వ తరగతి వరకు విద్యాశాఖ నుంచి అధికారికంగా ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని... ఈ విషయం ఇప్పుడే నా దృష్టికి వచ్చిందని దీనిపై పూర్తిస్థాయిలో విచారించి తగు చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు.

## ప్రభుత్వ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే ఆదినారాయణ

**అన్నపురెడ్డిపల్లి, జూన్ 22,ప్రభాతవార్త:**
అన్నపురెడ్డిపల్లి మండలంలో పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శంకుస్థాపనలు చేశారు. మండలంలోని అన్నపురెడ్డిపల్లి తోట్టిపంపు వెంకటాపురం పెంట్లం భాస్కరపురం నామవరం నరసాపురం(రామాపురం)గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో సోమవారం పర్యటించారు. పద్నాలుగు సిమెంట్ రోడ్లు. ఐదు పాఠశాలల్లో ప్రహరీగోడలు.గిరిజన సంక్షేమ కళశాల్లో భోజనశాల(ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్లో డైనింగ్ హాల్)నిర్మాణాలకు చేసిన భూమి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. విద్యారంగం అభివృద్ధికి ఎల్లప్పుడు తన సహకారం ఉంటుందని.ఎమ్మెల్యే అన్నారు.మండలంలోని కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖల అధ్యక్షులు. బూత్ లెవల్ ఏజెంట్లు. నాయకులుతో నరసాపురం గ్రామంలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో భాగంగా భీమునిగూడెం గ్రామపంచాయతీలో 29 లక్షలు, గుంపెన గ్రామపంచాయతీలో 35 లక్షలు, మర్రిగూడెం గ్రామపంచాయతీలో 57 లక్షలు, నరసాపురం గ్రామపంచాయతీలో ఒకకోటి 22 లక్షలు, ఊటుపల్లిలో 07 లక్షలు, పెద్దిరెడ్డిగూడెం పంచాయతీలో 10 లక్షలు, తొట్టిపంపు గ్రామంలో 16 లక్షలు, అన్నపురెడ్డిపల్లి గ్రామపంచాయతీలో 10 లక్షలు వ్యయాలతో అభివృద్ధి నిర్మాణాలకు శ్రీకారం చుట్టామని.



అనారోగ్యభారినపడిన నిరుపేదలకు హాస్పిటల్లో చికిత్సల నిమిత్తం ఇప్పటివరకు 4 కొట్లు 50 లక్షలు రూపాయలు హామీ పత్రాలను(ఎల్ఓసి) అందిచ్చామని స్పష్టం చేశారు.మండల అభివృద్ధి దిశగా కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఓటు ప్రక్షాళన కార్యక్రమాల్లో కార్యకర్తలు నాయకులు చురుకుగా పాల్గొనాలన్నారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించి.కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టనిర్మాణంకు నాయకులు కార్యకర్తలు పాటుపడాలని పిలుపునిచ్చారు.శంకుస్థాపనలు కార్యక్రమాల్లో మండల అధ్యక్షుడు పర్స వెంకట్, అశ్వరావుపేట నియోజకవర్గ బూత్ లెవెల్ ఇంచార్జ్ రాంబాబు, వేముల రమణ, బూత్ లెవెల్ మండల ఇంచార్జ్ లక్ష్మారెడ్డి, బాణావత్ బీముడు,దుబ్బాకుల రాము, వేముల నరేష్, వెంకటరామిరెడ్డి, గణపతి రెడ్డి, యాదాల వెంకన్న, గఫారు, బాజీ, పుచ్చకాయల వెంకటరెడ్డి, అధికారులు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత విద్యనభ్యసించి వర్గీకరణ ఫలాలను పొందాలి

- గో టు విలేజ్ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ నాయకులు

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** వర్గీకరణ ఫలాలను పొందాలంటే యువత



విద్యలో రాణించాలని ఉన్నత విద్యను అభ్యసించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు దుమ్ముగూడెం మండలం నరసాపురం గ్రామంలో గోటు విలేజ్ కార్యక్రమాన్ని ఎం ఆర్ పి ఎస్ నాయకులు సోమవారం నిర్వహించారు ఈ సందర్భంగా భద్రాచలం ఇన్చార్జి ఇసంపల్లి కృష్ణ మండల ఇన్చార్జ్ కొప్పుల తిరుపతి మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రవి సూచనలతో గోటు విలేజ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని వర్గీకరణ ఫలాలు పొందాలంటే నేటి మాదిగ యువత విద్యలో రాణించాలని ఉన్నతమైన విద్యను అభ్యసించి వర్గీకరణ ఫలాలను అనుభవించాలని వారు సూచించారు ఎమ్మార్పీఎస్ 32 వ ఆవిర్భావ దినోత్సవాన్ని జూలై 7వ తేదీన ప్రతి పల్లెలో వాడవాడలా ఘనంగా నిర్వహించుకోవాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కనుక వెంకట రామయ్య కనుక ముత్తయ్య సావిత్రి పుల్లమ్మ భూమమ్మ పలువురు ఎంఆర్పిఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాత్కాలిక లెక్చరర్ కు దరఖాస్తు ఆహ్వానం

**బూర్గంపహాడ్ ,ప్రభాతవార్త:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో లెక్చరర్ పోస్ట్ ఖాళీగా ఉన్నదని అర్హత ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రత్యేక అధికారి సుశీల సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. పిజిసిఆర్టి సివిక్స్ 1 పోస్ట్ ఖాళీగా ఉన్నందున ఎంఎ పొలిటికల్ సైన్స్ లో అర్హత కల అభ్యర్థ లు జిల్లా వారై ఉండాలని ఈనెల 24వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం కు స్వయంగా వచ్చి సంబంధిత ఒరిజినల్ పత్రాలతో హాజరై దరఖాస్తు చేసుకోవాలని కోరారు. సర్టిఫికెట్ల మెరిట్ ప్రకారం అభ్యర్థుల ఎంపిక ఉంటుందని తెలిపారు.

## విత్తన మేళను సద్వినియోగం చేసుకోవాలి

- వ్యవసాయ అధికారి లావణ్య

**చర్ల, జూన్ 22, (ప్రబాతవార్త):** మండలంలోని రైతులు స్థానిక రైతు వేదికల్లో నేడు జరగబోయే విత్తన మేళను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి లావణ్య తెలిపారు.వ్యవసాయ సీజన్ ప్రారంభమైన దృష్ట్యా ప్రభుత్వం రైతులకు నాన్యమైన విత్తనాలు అందించేందుకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సన్నరకం విత్తనాలు బిపిటి 5204,ఆర్ ఎన్ ఆర్ 15048 జూబిలి44 హెచ్ ఎంటి జై శ్రీరామ్ కెఎంఎం 7715 విత్తనాలు అందుబాటులో ఉంటాయని అదనంగా నానో యూరియా మరియు నానో డిఏపి అందుబాటులో ఉంటయని కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సూచించారు.

## రైతులకు విత్తన మేళాపై అవగాహన

- ఏఓ రాజ్ కుమార్

**ఆళ్లపల్లి జూన్ 22 ప్రభాతవార్త:**
మండల కేంద్రంలో రైతులకు రానున్న వానాకాలం సాగును దృష్టిలో పెట్టుకొని రైతులకు నాణ్యమైన వరి మరియు ఇతర విత్తనాలను గురించి రైతులకు విత్తన మేళా పై 23 న మంగళవారం ఆళ్లపల్లి రైతు వేదికలోఅవగాహన నిర్వహించబడుతుందని వ్యవసాయ శాఖ అధికారి ఏవో రాజ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్న వరి వంగడాలు బిపిటి5204 జై శ్రీరామ్, హెచ్ఎమ్ టి డబ్ల్యూ జి ఏ ఎల్44 ఆర్ ఎన్ ఆర్ 15048 సోనా, కె ఎన్ ఎమ్7715 తదితర నాణ్యమైన విత్తనాల గురించి రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. విత్తనాలు ప్రదర్శన మరియు విక్రయం నిర్వహించబడుతుందని అదనంగా నానో యూరియా మరియు నానో డీఏపీ ఎరువుల వినియోగ ప్రయోజనాల గురించి సమతుల్య ఎరువుల వాడకలపై రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని కావు సర్పంచులు వార్డ్ సభ్యులు ప్రజా ప్రతినిధులు పిఏసిఎస్ మరియు డిసిఎంఎస్, సి ఈఓ లు, విత్తన డీలర్లు రైతులందరూ తప్పనిసరిగా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు అన్నారు.

## బానోత్ బికులాల్‌కు ఘన సన్మానం

**పాల్వంచ టౌన్ ,జూన్ 22 ,ప్రభాతవార్త :**

పాల్వంచ మండలం పాండురంగాపురం రామోజీ తండాకు చెందిన బానోత్ బికులాల్ డిప్యూటీ తాసిల్దార్గా ప్రమోషన్ పొంది వరంగల్ జిల్లాకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆయనను స్థానిక ఉమ్మడి నాయకులు ఘనంగా సన్మానించారు.గ్రామస్థులు, ప్రముఖులు,వివిధ సంఘాల నాయకులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో బికులాల్ గారి కెరీర్ ప్రయాణాన్ని కొనియాడారు.1977లో వీఆర్వోగా ఉద్యోగంలో చేరి అంచెలంచెలుగా ఎదిగి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్గా పనిచేసి,ప్రస్తుతం డిప్యూటీ తాసిల్దార్గా ప్రమోషన్ పొందడం ఆయన కృషికి నిదర్శనమని పలువురు అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బానోతు రవి నాయక్, సేవాలాల్ సేన భద్రాద్రి జిల్లా అధ్యక్షులు బద్రు నాయక్,యువసేన జిల్లా అధ్యక్షులు భరత్ నాయక్, ఎల్.హెచ్.పి.ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుశా నాయక్,పిసా మొబిలైజర్ లాలూ నాయక్, పాండురంగాపురం తండా ఉపసర్పంచ్ మార్గం అంకయ్య,మాజీ డైరెక్టర్ ఆడెపు వెంకట్రామయ్య,కోటి బసవయ్య,ఎస్టీ సెల్



భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి దేవీలాల్ నాయక్,జబ్రులాల్,రాజా, లక్ష్మణ్,నాగేంద్ర,సుందర్ నాయక్, మంగీలాల్ నాయక్,చంటి, కుమారస్వామి,చరణ్ నాయక్,సాయి విశాల్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బానోత్ బికులాల్ కి పూలమాలలు వేసి,శుభాకాంక్షలు తెలిపి,ఆయన రాబోయే బాధ్యతల్లో మరింత విజయం సాధించాలని నాయకులు ఆకాంక్షి ంచారు.

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

**పాల్వంచ టౌన్,జూన్ 22 ,ప్రభాతవార్త:**




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ (డిఆర్బిఆర్ఎయు) పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాల,పాల్వంచ లెర్నింగ్ సెంటర్లో మూడు సంవత్సరాల బి.ఏ, బీకాం, బీఎస్సీ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదలైంది.కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పోలారపు పద్మ మరియు కోఆర్డినేటర్ పారెల్లి శ్రీనివాస్ సంయుక్త ప్రకటనలో ఈ మేరకు తెలిపారు. జిల్లాలోని విద్యార్థిని,విద్యార్థులు, గృహిణులు,ఉద్యోగులు,అలాగే అనివార్య కారణాలతో మధ్యలోనే చదువు మానేసిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.అర్హతల వివరాలను పరిశీలిస్తే,రెగ్యులర్ ఇంటర్మీడియట్,ఓపెన్ ఇంటర్ పాసైన విద్యార్థులతో పాటు,పాలిటెక్నిక్, ఐటిఐ,రెండు సంవత్సరాల డిప్లొమో పాసైన విద్యార్థులు కూడా ఈ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి అర్హులని వారు పేర్కొన్నారు.ఆసక్తిగల అభ్యర్థులు తప్పనిసరిగా ఫీజులను ఆన్లైన్ ద్వారా చెల్లించాలని సూచించారు.ఆన్లైన్ దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతోందని, దరఖాస్తు చేసుకోవడానికి ఆగస్టు 7 చివరి తేదీగా నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు.మరిన్ని వివరాల కోసం అభ్యర్థులు 7382929727 సెల్ నెంబర్కు సంప్రదించాలని కోరారు.

## కమలాపురంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ విస్తృత పర్యటన..

**- ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే..**

**- బాధితులకు మెరుగైన వైద్య సహాయం అందిస్తామని హామీ**



**ములకలపల్లి, జూన్ 22 ప్రభాతవార్త :**



మండల పరిధిలోని కమలాపురం గ్రామంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సోమవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మొదటి విడత కింద నిర్మించుకున్న ఎనిమిది ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.పర్యటనలో భాగంగా గ్రామంలోని అనారోగ్య బాధితులను ఎమ్మెల్యే పరామర్శించారు. పక్షవాతంతో బాధపడుతున్న గడ్డం రాజు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం నడుము విరిగి మంచానికే పరిమితమైన మడివి రాజును పరామర్శించి ఆయనకు అవసరమైన మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.మడివి రాజుకు హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స అందించేలా ఏర్పాట్లు చేస్తామని, చికిత్సకు అయ్యే ఖర్చును కూడా భరిస్తామని ఎమ్మెల్యే ఆదినారాయణ కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే హామీతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాబోయే రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పథకంలో గుడిసెలు,గడ్డి ఇండ్లలో నివసిస్తున్న పేద కుటుంబాలకు తొలి ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు.రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేయడమేకాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వగ్గెల రాధ,కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల అంజి, మండల అధ్యక్షులు జహీరుద్దీన్, బాల అప్పారావు,కారం సుధీర్ పువ్వాల మంగపతి, పర్వతనేని అమర్నాథ్, కరుటూరి కృష్ణ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేఎల్ఆర్ ఫార్మసీ కళాశాలలో డ్రగ్ అవేర్‌నెస్ కార్యక్రమం

**పాల్వంచ టౌన్,జూన్ 22,ప్రభాతవార్త:**

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని అవగాహన కల్పిస్తూ పాల్వంచ డీఎస్పీ ఆధ్వర్యంలో కేఎల్ఆర్ ఫార్మసీ కళాశాలలో డ్రగ్ అవేర్‌నెస్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎస్పీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల వ్యక్తిగత జీవితం,కుటుంబం, సమాజంపై తీవ్ర ప్రతికూల ప్రభావాలు ఉంటాయని వివరించారు.విద్యార్థులు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు మాదకద్రవ్యాల దుష్పరిణామాలు,వాటి నివారణకు



తీసుకోవాల్సిన జాగ్రత్తలు,అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాల్సిన అవసరాన్ని వివరించారు.కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని మాదకద్రవ్యాల నిర్మూలనకు తమ వంతు సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## ఆడపిల్లల ఉజ్వల భవిష్యత్తుకు మార్షల్ ఆర్ట్స్ దిశానిర్దేశం



**పాల్వంచ టౌన్,జూన్ 22,ప్రభాతవార్త:**

ఆడపిల్లలు ధైర్యంగా,ఆత్మవిశ్వాసంతో ఎదగడానికి మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఎంతో ఉపయోగపడుతుందని, విద్యతో పాటు శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం కూడా సమానంగా అవసరమని ఎక్స్ట్రీమ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ కోనే సూరిబాబు అభిప్రాయపడ్డారు.పాల్వంచలోని డీఏవీ మోడల్ స్కూల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని హర్షిక ఐపీఎస్ అధికారి కావాలనే లక్ష్యంతో ముందుకు సాగుతుండగా, ఆమెకు మార్షల్ ఆర్ట్స్ ద్వారా ఆత్మరక్షణ,క్రమశిక్షణ,నాయకత్వ లక్షణాలు,దేశసేవ పట్ల అవగాహన కల్పిస్తూ ప్రత్యేక దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో కేటీపీఎస్ అసిస్టెంట్ కమాండెంట్ చంద్రశేఖర్ పాల్గొని,ఐపీఎస్ లక్ష్య సాధనలో కృషి,క్రమశిక్షణ,దేశభక్తి ఎంతో ముఖ్యమని హర్షికకు వివరించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కోసం నిరంతరం శ్రమించాలని ఆయన సూచించారు.హర్షిక భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆకాంక్షి ంచారు.

# రిలయన్స్ మాల్ పార్కింగ్ అజాగ్రత్త..

**- ప్రమాదాలకు కారణం**

**పాల్వంచ టౌన్,జూన్ 22,ప్రభాతవార్త:**




పట్టణంలోని రిలయన్స్ మాల్ సమీపంలో తరచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో, పాల్వంచ టౌన్ ఎస్ఐ నాగరాజు ఆ ప్రాంతాన్ని స్వయంగా పరిశీలించి, కీలక చర్యలు చేపట్టారు.ఈ ప్రమాదాలకు ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను పార్క్ చేయడమే ప్రధాన కారణమని పోలీసులు గుర్తించారు.ఎస్ఐ నాగరాజు ఘటనా స్థలాన్ని పరిశీలించి,రిలయన్స్ మాల్ యాజమాన్యానికి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం కలగకుండా వాహనాల పార్కింగ్‌ను సక్రమంగా నిర్వహించాలని,ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు ఆదేశించారు. అలాగే, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని మాల్ యాజమాన్యాన్ని ఆదేశించారు.ఈ పరిస్థితిలో,టౌన్ ఎస్ఐ జోక్యంతో సమస్యపై తక్షణ స్పందన రావడం సానుకూల పరిణామంగా నిలిచింది.ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించాలని పోలీస్ శాఖ విజ్ఞప్తి చేస్తున్నారు.పట్టణ ప్రజలు సహకరించాలని, ఎటువంటి అజాగ్రత్తకు పాల్పడొద్దని ఎస్ఐ నాగరాజు కోరారు.